Published from Ananthapuramu

RNI NO:APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

## కావలెను

లోకల్ RNI కలిగి అక్రిడేషన్ కు అన్ని అనుమతులతో ప్రతిరోజు ప్రింటింగ్ అవుతున్న ప్రజాభూమి దినపత్రికకు అనంతపురం జిల్లాకు బ్యూరో ఇంఛార్జి, శ్రీసత్య సాయి జిల్లాకు బ్యూరో ఇంఛార్జి, కదిరి,పుట్టపర్తి, మడకశిర, పెనుకొండ, రాప్తాడు,రాయదుర్గం, కళ్యాణ దుర్గం,ఉరవకొండ, తాడిపత్రి, సింగనమల నియోజకవర్గాలకు నియోజకవర్గ ప్రతినిధులు కావలెను. ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించండి.

చీఫ్ ఎడిటర్ 95021 16677

అనంతపురము ANANTHAPURAMU | సంపుటి:02 | సంచిక:315 | శనివారం | ఆగష్టు 16, 2025 | ఎడిటర్: కె.పురుషోత్తమకుమార్ | పేజీలు :8 | వెల: 3 రూ

Vol.No.02 | Issue No.315 | Saturday | 16 August 2025 | Editor: K.Purushothamakumar | Pages 8 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana



# బస్సుల్లో పైసా కూడా చెల్లించొద్దు ఇది అన్నగా మీకు నేనిచ్చే వరం

**❖ ఆ రోజు ఎవరూ నమ్మలేదు... ఈ రోజు అవే సూపర్ హిట్ ❖ విజయవాడలో 'స్త్రీ శక్తి' పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన సీఎం చంద్రబాబు ❖ ఏపీ వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం ❖ సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా కీలక పథకం అమలు ❖ రాష్ట్రంలోని 2.62 కోట్ల మంది మహిళలకు లబ్ధి చేకూరనుందని అంచనా ❖ పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ బస్సుల్లో వర్తించనున్న ఉచిత ప్రయాణం ❖ ఈ పథకంతో ప్రతి కుటుంబానికి నెలకు రూ.4 వేల వరకు ఆదా**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం తన ఎన్నికల హామీల అమలులో మరో కీలక ముందడుగు వేసింది. రాష్ట్రం లోని మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే ప్రతిష్టాత్మక 'స్త్రీ శక్తి' పథకానికి ముఖ్య మంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్టాండ్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌తో కలిసి ఆయన ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని కోట్లాది మహిళల దైనందిన జీవితంలో ఆర్థిక భారాన్ని తగ్గించి, వారి సాధికారతకు బాటలు వేయడమే లక్ష్యమని ప్రభుత్వం ప్రకటించింది.

మిగతా 2లో

**సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని సీఎం చంద్రబాబు అన్నారు. 'సూపర్ సిక్స్' హామీల్లో భాగంగా శుక్రవారం మరో పథకానికి శ్రీకారం చుట్టారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే 'స్త్రీ శక్తి' పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. విజయవాడ సిటీ టెర్మినల్ బస్టాండ్ వద్ద పథకం ప్రారంభోత్సవ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ మాట్లాడారు.ఉచిత బస్సు వల్ల 2.62 కోట్ల మంది మహిళలకు లబ్ధి కలుగుతుందని, ఆడబిడ్డలకు మహర్దశ వచ్చేవరకు అండగా ఉంటామని సీఎం చంద్రబాబు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజు స్త్రీ శక్తి పథకానికి శ్రీకారం చుట్టామన్న సీఎం, మహిళలకు మేలు చేస్తున్నామన్న తృప్తి కలుగుతోందని పేర్కొన్నారు. బస్సుల్లో పైసా కూడా చెల్లించవద్దని, ఇది అన్నగా తానిచ్చే వరమని సీఎం అన్నారు. రాష్ట్రంలో ఎక్కడినుంచి ఎక్కడికైనా ప్రయాణించే అవకాశం ఉందని, రాష్ట్ర పునర్నిర్మాణ దిశగా వేగంగా అడుగులు వేస్తున్నామని వెల్లడించారు.**



**మేనిఫెస్టో హామీలు, ఐదు సంతకాల అమలు తీరును సోదాహరణంగా వివరించిన ముఖ్యమంత్రి**

# సూపర్ సిక్స్... సూపర్ హిట్

## అంటూ స్వాతంత్ర్య దినోత్సవాన స్పష్టం చేసిన సీఎం

**❖ విధ్వంసం నుంచి వికాసం వైపు ప్రయాణిస్తున్నామంటూ గత ప్రభుత్వ చీకటి పాలనను గుర్తు చేసిన సీఎం**

**❖ బనకచర్లను ప్రస్తావిస్తూ...**

# పేదల సంక్షేమం వివరిస్తూ సాగిన పంద్రాగస్టు సీఎం ప్రసంగం

**ఎగువ రాష్ట్రానికి ప్రశ్నలు ❖ రాజకీయ ముసుగులో నేరాలంటూ వైసీపీకి చురకలు ❖ కేంద్ర సాయంతో కీలక ప్రాజెక్టులు వస్తున్నాయని వెల్లడించిన సీఎం ❖ అమెరికా విధించిన సుంకాలపై ప్రస్తావన... భారత్ ది డెడ్ ఎకానమీ కాదు.. గుడ్ ఎకానమీ అన్న చంద్రబాబు ❖ సెమీకండక్టర్ మంజూరు సహా రాష్ట్రానికి కేంద్ర సహకారంపై ప్రత్యేక ధన్యవాదాలు ❖ అభివృద్ధి - సంక్షేమాల ప్రగతిని ప్రతిబింబించేలా ఆయా శాఖల శకటాలు**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్రంలో పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రధానంగా ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వాంతంత్ర్య దినోత్సవ ప్రసంగం చేశారు. సూపర్ సిక్స్ హామీలు మొదలుకుని.. వివిధ సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి తన పంద్రాగస్టు ప్రసంగంలో ఏకరువు పెట్టారు. సూపర్ సిక్స్... సూపర్ హిట్ అంటూ స్వాతంత్ర్య దినోత్సవ వేదిక నుంచి చంద్రబాబు సగర్వంగా ప్రకటించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు అమలు చేసిన సామాజిక భద్రత ఫించన్లు మొదలుకుని శుక్రవారం ప్రారంభించిన స్త్రీ శక్తి పేరుతో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం వరకు ప్రతి అంశాన్ని ఆసాంతం వివరించారు. ఫించన్లు, తల్లికి వందనం, దీపం-2.0, అన్నదాత సుఖీభవ వంటి పథకాల గురించి చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారు. దీంతో పాటు.. తాను చేసిన తొలి సంతకాల అమలును ముఖ్యమంత్రి వివరించారు. అలాగే ఏపీ బ్రాండ్ గురించి.. పెట్టుబడుల సాధనకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను వివరించారు. దీంతో పాటు రాష్ట్రంలోని వివిధ వర్గాలకు అందించిన సేవలను.. ఆయా రంగాల కోసం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వివరించారు.



మిగతా 2లో



# ఏలూరులో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**❖ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి ❖ రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ❖ కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సుపరిపాలనను అందిస్తున్నది:మంత్రి పార్థసారధి**

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి

రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంతృప్తికరంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తున్నదని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో శుక్రవారం 79వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ భారతావనికి స్వేచ్ఛా, స్వాతంత్రాలు అందించిన మహానీయులను స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకోవలసిన బాధ్యతపై మనందరిపై ఉందన్నారు. వారి కలలను సాకారం చేసేందుకు మనమంతా కలిసికట్టుగా ముందుకు సాగాలన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలకు అంకురార్పణ చేసిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సుపరిపాలనను అందిస్తున్నదన్నారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేసేందుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైనప్పటినుండి తిరిగి పోలవరం పనులు పునర్జైవం పొందాయన్నారు. నదుల అనుసంధానంలో కీలకమైన పోలవరం ప్రాజెక్ట్ ను త్వరితగతిన



మిగతా 2లో

# ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం

**❖ ఏపీలో 'స్త్రీ శక్తి' పథకాన్ని ప్రారంభం ❖ రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం ❖ విజయవాడలో ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం ❖ 8,458 బస్సుల్లో ఈ పథకం అమలు చేస్తున్నట్లు వెల్లడి ❖ ఏటా రూ.2,000 కోట్లు ప్రభుత్వం భరించనుందని స్పష్టీకరణ ❖ ఎన్నికల హామీని నిలబెట్టుకున్నామని తెలిపిన పవన్ కల్యాణ్ ❖ ఈ పథకంతో మహిళలకు నెలకు రూ.2,000 వరకు ఆదా**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-



ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం తమ కీలక ఎన్నికల హామీని నెరవేర్చే దిశగా కీలక ముందడుగు వేసింది. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే 'స్త్రీ శక్తి' పథకాన్ని సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ నేడు విజయవాడలో లాంఛనంగా ప్రారంభించారు. పండిట్ నెహ్రూ బస్టాండ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని స్పష్టం చేశారు.ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చని తెలిపారు. పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ సర్వీసుల్లో ఈ సౌకర్యం అందుబాటులో ఉంటుందని పవన్ కల్యాణ్ తెలిపారు. గుర్తింపు కార్డు చూపించి ఈ సేవలను వినియోగించుకోవచ్చని ఆయన వివరించారు.

మిగతా 2లో

# చరిత్ర సృష్టించే సమయం వచ్చింది: ప్రధాని

**అమెరికాను పట్టించుకోనక్కర్లేదంటూ మోదీ పరోక్ష వ్యాఖ్యలు**



**ప్రపంచ మార్కెట్ ను మనమే ఏలాలని వ్యాఖ్య**

**రైతుల శ్రేయస్సుపై రాజీ పడేది లేదని స్పష్టం చేసిన మోదీ**


న్యూఢిల్లీ:ప్రపంచంలో కొన్ని దేశాలకు ఆర్థిక స్వార్థం పెరిగిపోయిందంటూ ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా మోదీ ప్రసంగించారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మన దేశంపై విధించిన టారిఫ్ లను పరోక్షంగా ప్రస్తావిస్తూ.. కొన్ని దేశాలకు ఆర్థిక స్వార్థం పెరిగిపోయిందని విమర్శించారు. అమెరికా టారిఫ్ ల గురించి ఆందోళన చెందాల్సిన అవసరంలేదని, మన లక్ష్యాలను అందుకోవడానికి ముందుకు సాగడమే ప్రస్తుతం మన విధి అని పేర్కొన్నారు. మన రైతుల శ్రేయస్సు విషయంలో రాజీపడేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఎలాంటి ఒత్తిళ్లకూ తలొగ్గబోమని తేల్చిచెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రపంచ మార్కెట్ ను మనమే ఏలాలని, ఆ దిశగా భారత్ ముందుకు వెళుతోందని చెప్పారు. ఈ విషయంలో భారత్ ను ఏదీ అడ్డుకోలేదని పేర్కొన్నారు. చరిత్ర సృష్టించే సమయం వచ్చిందని వ్యాఖ్యానిస్తూ.. తక్కువ ధరకు అత్యధిక నాణ్యతే మన లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రపంచ మార్కెట్ లో నాణ్యమైన వస్తుసేవలను అందుబాటులో ఉంచడం ద్వారా భారతదేశ శక్తిని ప్రదర్శించాలని పేర్కొన్నారు. ఇతరులు చిన్నచూపు చూస్తున్నారనే విషయంపై మన శక్తినంతా వృథా చేసుకోవడం కాకుండా మనల్ని మనం బలంగా తీర్చిదిద్దుకునేందుకు ప్రయత్నం చేయాలని ప్రధాని మోదీ సూచించారు.

**గతంలో కుప్పంలో వైసీపీ చేసిందే ఇప్పుడు పులివెందులలో టీడీపీ చేసింది: షర్మిల** 2

# ఇంట్లో మహిళలను గౌరవించని వారు కూడా మాపై విమర్శలు చేస్తున్నారు

**❖ విజయవాడలో ఘనంగా స్త్రీశక్తి పథకం ప్రారంభం ❖ మద్య నిషేధం పేరుతో గత ప్రభుత్వం మహిళల తాళిబొట్లు తెంచిందన్న లోకేశ్ ❖ మహిళల భద్రతకు చట్టాలతో పాటు ప్రవర్తనలో మార్పు రావాలని హితవు**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-



మహిళా సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుం దని, తాజాగా ప్రారంభించిన 'స్త్రీశక్తి' పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం వారి ఆర్థిక స్వావలంబనకు మరింత దోహదపడుతుందని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్ స్టేషన్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లతో కలిసి ఆయన స్త్రీశక్తి పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలు, విద్యార్థినులు, ఉద్యోగినులకు నెలకు సగటున రూ.1500 వరకు ఆదా అవుతుందని, ఇది వారి కుటుంబాలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందని లోకేశ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో లోకేశ్ మాట్లాడుతూ, గత ప్రభు త్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "2019లో అధికారంలోకి వచ్చిన ఒక రాక్షసుడు, సంపూర్ణ మద్య నిషేధం అమలు చేస్తానని హామీ ఇచ్చి, మహిళల మెడలోని తాళిబొట్లు తెంచాడు. విషం కంటే ప్రమాదకరమైన మద్యాన్ని అమ్మి ఎన్నో కుటుంబాలను నాశనం చేశాడు" అని ఆయన ఆరోపించారు. తాను యువగళం పాదయాత్రలో మహిళల కష్టాలను కళ్లారా చూశానని, వారి ఇబ్బందులను దూరం చేయాలనే ఉద్దేశంతోనే సూపర్-6 పథకాలను రూపొందించాలని చంద్రబాబు గారిని కోరినట్లు తెలిపారు.

మిగతా 2లో

ప్రజాభూమి

శనివారం ,ఆగష్టు 16, 2025



# సంపాదకీయం

## 2050లో 1కోటి విలువ ఎంత? ఇలా అయితే బ్రతకడం కష్టమేనా?




డబ్బుంటేనే ప్రేమ.. ఆప్యాయత.. అనురాగాలు.. అన్నీ ఉంటాయి. డబ్బు లేకపోతే అసలు మనిషిని మనిషిలా కూడా చూడరు. ఎక్కడికి వెళ్లినా సరే అవమానిస్తూ ఉంటారు. అందుకే చాలామంది డబ్బు సంపాదించే వేటలో పడ్డారు. అయితే డబ్బు ఉంటే మనం ఎంత అహంకారంతో ప్రవర్తిస్తున్నాం..? ఎవరిని ఎలా చూస్తున్నాం? వంటి వాటిని అస్సలు పట్టించుకోరు. వాళ్ళు కోటీశ్వరులు.. వాళ్ళు ఏం చేసినా నడుస్తుంది అనే విధంగానే చూస్తారు. అయితే కోట్లు కోట్లు కూడబెడుతున్న చాలామందికి ఇప్పుడు ఒక విషయం చెప్పాలి. అదేంటంటే ఉదాహరణకు ఇప్పుడు మనం ఒక కోటి రూపా యలు జమ చేసుకుంటే అది మరో 25 సంవత్సరాల తర్వాత అంటే 2050 నాటికి లక్షలతో సమానం అవుతుందట. అవి ఎన్ని లక్షలో తెలిస్తే మీరు నిజం గా ఆశ్చర్య పోవాల్సిందే.. అయి తే మనం చిన్నప్పటినుండి చూ స్తూ వస్తున్న కొన్ని వస్తువుల ధరలు గమనిస్తే మాత్రం షాక్ అవుతాం. ఎందుకంటే ఒకప్పుడు ఐదు, పది రూపాయలకు దొరికే వస్తువులు ఇప్పుడు వందల్లో ఉంటున్నాయి. వంద రూపా యల్లో దొరికే వస్తువులకు వేల రూపాయలు ఖర్చు చేయవలసి వస్తుంది.ఇలా సంవత్సరాలు పెరు గు తున్నా కొద్దీ ఆ వస్తువుల ధరలు క్రమంగా పెరుగుతూ ఉన్నాయి. అలాగే డబ్బులకు కూడా వ్యాల్యూ తగ్గిపోతుంది. ఒకప్పుడు ₹1000 డబ్బులు తీసుకువెళ్తే నెలకి సరిపడా సరుకు లు వచ్చేవి. కానీ ఇప్పుడు మా త్రం మిడిల్ క్లాస్ వాళ్లకు ఎంత తక్కువ తీసుకున్నా సరే ఖచ్చి తంగా 5,6 వేలు పెట్టంది నెలవా రి సరుకులు రావడం లేదు. అయితే దీనికి కారణం ద్రవ్యోల్బ ణం.. కాలం కదులుతున్న కొద్ది వస్తువులు, సేవల ధరలు పెరిగే రేటుని ద్రవ్యోల్బణం అంటారు. దీనివల్ల డబ్బు కొనుగోలు శక్తి క్రమంగా తగ్గుతుంది. అయితే చాలామంది పెట్టుబడి పెట్టేవాళ్ళు ఈ ద్రవయోల్బనాన్ని అర్థం చేసుకోక ఇబ్బందులు పడుతుం టారు. ఇక ఉదాహరణకు చూసు కుంటే.. ఒక వ్యక్తి కోటి రూపా యలను దగ్గర పెట్టుకొని నా రిటై ర్మెంట్ తర్వాత ఇవి సరిగ్గా సరిపోతా యని భావిస్తాడు. కానీ రిటై ర్మెంట్ ఏజ్ కి వచ్చేసరికి వాళ్లు కూడబెట్టిన డబ్బు విష యంలో ద్రవయోల్బణం షాక్ ఇస్తుంది. ఎందుకంటే ఇప్పుడు న్న ధరలు భవిష్యత్తులో ఉండవు. ఇప్పుడు ₹10 కి వచ్చేది భవిష్య త్తులో 100 రూపా యల అవుతుంది. అయితే ఇప్పు డు కోటి రూపా యల విలువ సరిగ్గా 25 సంవత్సరాల తర్వాత అంటే 2050లో కేవలం రూ.30 లక్షలతోనే సమానం. అయితే ఈ విషయాన్ని ఫైనాన్షియల్ ఎక్స్ప్రెస్ నివేదించింది.ఇప్పుడు కోటి రూపా యలకు వచ్చే వస్తువు విలువ 2050 నాటికి రూ.3.4 కోట్ల విలువ అవుతుందని ఫైనా యల్ ఎక్స్ప్రెస్ తెలిపింది. అలా ప్రస్తుత విలువ కోటి రూపా య లకు 5% ద్రవ్యోల్బణం యాడ్ చేస్తే 2050 నాటికి దాని విలువ రూ.30 లక్షలు మాత్రమే. అలా ఇప్పుడున్న మన కోటి రూపా యల డబ్బులు 2050లో రూ.30 లక్షలతో సమానం అని తేల్చే సింది.. ఇలా ద్రవ్యోల్బణం కార ణంగా డబ్బు విలువ క్రమక్ర మంగా తగ్గిపోతుంది. అలా మనం ఈ ఏడాది లక్ష రూపా యలతో నెలవారి ఖర్చులు ముగి స్తే.. 2050 సంవత్సరానికి కల్లా నెలకు రూ.3.38 లక్షల ఖర్చు వస్తుందట..

మొదటిపేజీ తరువాయి

## ఏలూరులో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

పూర్తిచేసేందుకు అన్ని అవకాశాలను అందిపుచ్చుకుంటూ ముందుకు వెళుతున్నామన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలనకు శ్రీకారం చుట్టామన్నారు. సూపర్ సిక్స్ హామీలను నెరవేరుస్తూ ప్రజా సంక్షేమ పాలనను అందిస్తున్నామన్నారు. జీరో పావర్టీ కోసం అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు. పేదరికం లేని సమాజం కూటమి ప్రభుత్వ విధానమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యం పీ4 కార్యక్రమం ద్వారా వెనుకబడిన కుటుంబాలను పేదరికం నుండి బయటకు తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. అందులో ఇంతవరకు 23 వేల 274 మంది కౌలు రైతులకు రూ. 143 కోట్లు రుణాలను బ్యాంకుల ద్వారా అందించామన్నారు.ఈ ఆర్థిక సంవత్సరంలో 49 వేల 168 మంది కౌలు రైతులకు సిసిఆర్సీ కార్డులు అందించామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఉద్యాన శాఖ ద్వారా వివిధ పదకాల కింద 15 వేల 583 హెక్టార్ల విస్తీర్ణంలో ఉద్యాన పంటలను అభివృద్ధి చేశామన్నారు. బిందు, తుంపర సేద్యం ద్వారా ఇప్పటివరకు 6223 మంది రైతులకు రూ. 29. 80 కోట్లు అందించామన్నారు. జలవనరుల శాఖ ద్వారా ఓ అండ్ ఎం యాక్షన్ ప్లాన్ లో రూ. 9. 11 కోట్లతో కాలువలు, డ్రైన్లలో తూడు తొలగించామన్నారు.జిల్లాలో 258 కోట్ల రూపాయలతో 158 రోడ్డు నిర్మాణ పనులను చేపట్టి, ఇంతవరకు 129 పనులు పూర్తిచేశామన్నారు. కొత్తగా 69 కోట్ల రూపాయలతో 40 రహదారి మరమ్మత్తులు పనులు చేపడుతున్నామన్నారు. ప్రధానమంత్రి ఆవాసయోజన. గృహ నిర్మాణ పనులు వేగవంతం చేసేందుకు ఎస్సీ, ఎస్టీ, బిసి., పివీటిజి లకు మంజూరైన యూనిట్ విలువ రూ. 1. 80 లక్షలకు అదనంగా బిసి., ఎస్సీ లకు 50 వేల రూపాయలు, ఎస్టీ లకు 75 వేల రూపాయలు, పివీటిజి లకు లక్ష రూపాయలు అదనంగా సబ్సిడీ అందిస్తున్నామన్నారు. ఇప్పటికే 4 వేల 766 మంది లబ్దిదారులకు రూ. 9. 68 కోట్లు అందజేశామన్నారు. లే అవుట్లలో స్థలాల మెరక , రహదారులు, విద్యుత్, కల్వర్టుల నిర్మాణం వంటి మౌలిక సదుపాయాలను రూ. 44. 74 కోట్ల రూపాయలతో పూర్తిచేశామన్నారు.జిల్లాలో ఇంతవరకు 2604 వినియోగదారులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకున్నారన్నారు. జిల్లాలో 5 మోడల్ సోలార్ గ్రామాలను గుర్తించడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి కుసుమ పథకంలో భాగంగా ద్వారకాతిరుమల మండలం జి. కొత్తపల్లి గ్రామంలో పైలట్ ప్రాజెక్ట్ కింద 115 ఎకరాలలో 750 కిలోవాట్ల సోలార్ ప్లాంట్ నిర్మిస్తున్నామన్నారు. . జిల్లాలో 2982 ఆక్వా రైతులకు రూ. 52 కోట్లు విద్యుత్ రాయితీ అందించామన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పేదల వైద్య అవసరాల కోసం 400 కోట్ల రూపాయలు అందించామన్నారు.ఆగష్టు నెలలో కొత్తగా 4వేల 358 పెన్షన్లు మంజూరు చేశామన్నారు. 2,253 డ్వాక్రా గ్రూపులకు 194 కోట్ల రూపాయలు బ్యాంకు లింకేజి రుణాలు అందించామన్నారు. స్త్రీ నిధి కింద 58 కోట్ల రూపాయలు, ఉన్నతి కింద 10 కోట్ల రూపాయలు అందించామన్నారు. అభివృద్ధ దీపం పథకం కింద మొదటి దశలో సుమారు 4 లక్షల మందికి, రెండవ దశలో 3. 83 లక్షల మంది మహిళలకు రూ. 62. 21 కోట్లతో ఉచిత గ్యాస్ సిలండర్లు పంపిణీ చేశామన్నారు. పారిశ్రామికాభివృద్ధిలో భాగంగా జిల్లాలో ప్రతీ నియోజకవర్గంలో ఎంఎస్ఎం ఈ పార్కులు ఏర్పాటుచేసే పనులు చురుకుగా సాగుతున్నాయన్నారు. దేశంలోనే తొలిసారిగా మన రాష్ట్రంలో వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పాలనను మరింత చేరువ చేస్తున్నామన్నారు.కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి0, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.పీఎస్.. కిషోర్, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖ జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.


## ఇంట్లో మహిళలను గౌరవించని వారు కూడా మాపై విమర్శలు చేస్తున్నారు

గతంలో ఒక తల్లికి ఇద్దరు పిల్లలుంటే ఒకరినే బడికి పంపే దుస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు చంద్రబాబు నాయకత్వంలో ఎంతమంది పిల్లలున్నా అందరికీ 'తల్లికి వందనం' పథకాన్ని వర్తింపజేస్తున్నామని, దీని ద్వారా 67 లక్షల మందికి పైగా తల్లులకు రూ.10 వేల కోట్లు అందజేశామని వివరించారు.కొందరు నేతలు మహిళా సంక్షేమం గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని లోకేశ్ ఎద్దేవా చేశారు. సొంత ఇంట్లో ఉన్న మహిళలను గౌరవించని వాళ్లు కూడా మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. "సొంత చెల్లెలు రాఖీ కట్టని అన్నలు, సొంత తల్లి, చెల్లి నమ్మని వ్యక్తులు మాపై విమర్శలు చేస్తున్నారు. వారికి నేను చెప్పేది ఒక్కటే, ముందు మీ ఇంట్లో ఉన్న మహిళలను గౌరవించడం నేర్చుకోండి" అని ఆయన హితవు పలికారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రభుత్వ కొనసాగింపు అత్యంత అవసరమని, 2019 నుంచి 2024 వరకు ప్రభుత్వం మారడం వల్ల రాష్ట్రం ఎంతగా నష్టపోయిందో ప్రజలందరూ చూశారని గుర్తుచేశారు. ఇప్పుడు కేంద్రంలో ప్రధాని మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో డబుల్ ఇంజిన్ సర్కార్ సుపరిపాలనకు తొలి అడుగు వేసిందని అన్నారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచే మహిళలకు పెద్దపీట వేసిందని లోకేశ్ గుర్తుచేశారు. స్వర్గీయ ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారని, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఇచ్చారని, పద్మావతి మహిళా యూనివర్సిటీని స్థాపించారని తెలిపారు.

చంద్రబాబు నాయుడు డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించారని, విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేశారని కొనియాడారు. మహిళలకు అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారనడానికి తన కుటుంబంలోని మహిళలే నిదర్శనమని లోకేశ్ అన్నారు. తన తల్లి భువనేశ్వరి హెరిటేజ్ సంస్థను, తన భార్య బ్రాహ్మణి ఎన్టీఆర్ ట్రస్ట్‌ను సమర్థవంతంగా నడిపిస్తున్నారని ఉదాహరించారు.మహిళల భద్రత కేవలం చట్టాలతోనే సాధ్యం కాదని, సమాజంలో నైతిక విలువలు, ప్రవర్తనలో మార్పు వచ్చినప్పుడే వారికి నిజమైన రక్షణ లభిస్తుందని లోకేశ్ అభిప్రాయపడ్డారు. "కొంతమంది 'చేతికి గాజులు వేసుకున్నావా?', 'అమ్మాయిలా ఏడవకు' వంటి మాటలతో మహిళలను కించపరుస్తుంటారు. ఇలాంటి వాటికి ఫుల్ స్టాప్ పెట్టాలి. ఈ మార్పు మన ఇంటి నుంచే మొదలవ్వాలి" అని పిలుపునిచ్చారు. పాఠశాల స్థాయి నుంచే పిల్లలలో నైతిక విలువలు పెంపొందించేందుకు చాగంటి కోటేశ్వరరావు గారు రూపొందించిన పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని మంత్రి వివరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ఎండీ ద్వారకా తిరుమలరావు, ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు గద్దే రామ్మోహన్, బోండా ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 79 వ జాతీయ స్వాతంత్ర దినోత్సవం

ప్రజాభూమి ముద్దనూరు



మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ కార్యాలయంలో పాఠశాలలో సంబంధిత అధికారుల ఆధ్వర్యంలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్స వంఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ వరద కిషోర్ రెడ్డి జెండా ఎగరవేయాగా పోలీసులు రెవిన్యూ సిబ్బంది జెండా వందనం చేశారు. అలాగే మండల కార్యాలయంలో ఇన్చార్జి ఎంపీడీవో పరిపూర్ణ అరుంధతి జెండా ఎగురవేయగా సిబ్బంది జండా వందనం చేశారు. వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారి కృష్ణారెడ్డి జండా ఎగరవేశారు. అలాగే మేజర్ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బోణం సరళ జెండా ఆవిష్కరించి పంచాయతీ సిబ్బంది జండా వందనం చేశారు. గ్రామ పంచాయతీ నందు పనిచేయుచున్న పారిశుద్ధ కార్మికులకు యూనిఫామ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో, ఎంపీటీసీ లక్ష్మీకాంతమ్మ , ఎంపీటీసీ ఇంద్రాణి, ఉప సర్పంచ్ వీరాంజనేయ రెడ్డి, వార్డు మెంబర్లు మస్తాన్, సత్తారు, గ్రామ పంచాయతీ సిబ్బంది సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు

మొదటిపేజీ తరువాయి

## బస్సుల్లో పైసా కూడా చెల్లించొద్దు

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, "ఎన్నికల సమయంలో మేము ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఎవరూ నమ్మలేదు, కానీ ఈ రోజు అవే సూపర్ హిట్‌గా నిలుస్తున్నాయి. రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా మా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. గత ఐదేళ్ల పాలనలో ప్రజలు సంతోషాన్ని, నవ్వును మరిచిపోయారు. ఆడబిడ్డలకు మహర్దశ కల్పించేంత వరకు వారికి అండగా ఉంటాం. ఈ రోజు స్వాతంత్ర్య దినోత్సవం నాడు స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించడం ఎంతో సంతృప్తిని ఇస్తోంది" అని అన్నారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయం

మహిళల అభివృద్ధికి తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని చంద్రబాబు స్పష్టం చేశారు. "గతంలో డ్వాక్రా, మెప్మా సంఘాలను ఏర్పాటు చేసి మహిళల ఆర్థిక స్వావలంబనకు పునాదులు వేశాం. ఆర్టీసీలో తొలిసారిగా మహిళలను కండక్టర్లుగా నియమించిన ఘనత కూడా మాదే. త్వరలోనే మన ఆడబిడ్డలు ఆర్టీసీ డ్రైవర్లుగా కూడా సేవలు అందించాలి. మనసుంటే మార్గం ఉంటుందని మేము నిరూపించాంప" అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో 64 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నామని, రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని చంద్రబాబు భరోసా ఇచ్చారు.

కోట్లాది మహిళలకు ఆర్థిక ఊరట

ఈ పథకం రాష్ట్రంలోని సుమారు 2.62 కోట్ల మంది మహిళలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చనుంది. శుక్రవారం సాయంత్రం నుంచే ఇది అమల్లోకి వచ్చింది. ఇకపై మహిళలు విద్య, వైద్యం, ఉద్యోగం, వ్యాపారం, ఆధ్యాత్మిక యాత్రలు వంటి ఏ అవసరం కోసమైనా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో ఈ సౌకర్యం అందుబాటులో ఉంటుంది. ప్రయాణ సమయంలో మహిళలకు కండక్టర్లు 'జీరో ఫేర్ టికెట్' జారీ చేస్తారు. ఈ పథకం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు నెలకు సగటున రూ.4 వేల వరకు ఆదా అవుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది.ముఖ్యంగా, రోజూ పనుల కోసం పట్టణాలకు వెళ్లే కూలీలు, చిన్న వ్యాపారులు, ఉద్యోగినులకు ఈ పథకం పెద్ద ఊరటనిస్తుంది. ఇంటర్మీడియట్ నుంచి ఉన్నత విద్య చదివే విద్యార్థినులు ఇకపై బస్ పాస్‌ల కోసం డబ్బు ఖర్చు చేయాల్సిన అవసరం ఉండదు. అలాగే, తిరుపతి, శ్రీశైలం, అన్నవరం, సింహాచలం, విజయవాడ కనకదుర్గమ్మ వంటి పుణ్యక్షేత్రాలకు వెళ్లే మహిళా భక్తులకు ప్రయాణ ఖర్చులు పూర్తిగా ఆదా అవుతాయి.

కార్యక్రమంలో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, ఎండీ ద్వారకా తిరుమలరావు, ఎంపీ కేశినేని చిన్ని, పలువురు ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్... సూపర్ హిట్ అంటూ స్వాతంత్ర్య దినోత్సవాన స్పష్టం చేసిన సీఎం

వైసీపీ తీరుపై చంద్రబాబు చురకలుశాంతి భద్రతలపై ప్రభుత్వ విధానాన్ని ప్రస్తావించిన సందర్భంగా పరోక్షంగా వైసీపీకి చంద్రబాబు చురకలంటించారు. కొందరు రాజకీయ ముసుగులో నేరాలు చేస్తూ.. ప్రోత్సహిస్తున్నారని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను వివిధ సందర్భాల్లో చంద్రబాబు ప్రస్తావించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు, తప్పులు ప్రతి శాఖలో వెలుగు చూస్తున్నాయని గత పాలకుల తీరును తప్పుపట్టారు. గత ప్రభుత్వం నిలిపేసిన పథకాలను తాము పునరుద్దరించామనే విషయాన్ని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో వైసీపీ ప్రభుత్వం ఆడిన డ్రామాలను గుర్తు చేశారు. గత ప్రభుత్వం గుంతలతో వదిలేసిన రోడ్ల తీరును ముఖ్యమంత్రి వివరించారు. కొత్త జిల్లాలను గత ప్రభుత్వం అస్తవ్యస్తంగా ఏర్పాటు చేసిందని.. ఇప్పుడు వాటిని సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని సీఎం చెప్పారు. మద్యం, ఇసుక వంటి వాటిల్లో గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను ప్రస్తావించిన చంద్రబాబు. ఇక ఎస్సీలకు, మైక్రో, డ్రిప్ సబ్సీడీలను గత ప్రభుత్వం నిలిపేసిందని గుర్తు చేయడంతోపాటు.. గతంలో జరిగిన రెవెన్యూ అక్రమాలను సరి చేసి.. పేదల భూములకు రక్షణ కల్పించామని ముఖ్యమంత్రి వెల్లడించారు.బనకచర్లకు కట్టుబడే ఉన్నాంఇక ఇరిగేషన్ రంగంలో జరిగిన పరిణామాలను వివరిస్తూ.. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు గురించి కీలక ప్రస్తావన చేశారు. వృధాగా సముద్రంలో కలుస్తున్న వరద జలాలను వినియోగించుకుంటే.. ఎగువ రాష్ట్రాలకు ఇబ్బంది ఉండదని చెప్పడం ద్వారా బనకచర్ల విషయంలో ప్రభుత్వ విధానాన్ని మరోసారి చంద్రబాబు స్పష్టం చేశారు. వరద వచ్చినప్పుడు కిందకు వదిలేస్తున్న వాళ్లు.. అదే వరద నీటిని వాడుకుంటే అభ్యంతరం చెప్పడం సమంజసమా అని చంద్రబాబు ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం, బీఆర్ఎస్ పార్టీ బనకచర్ల విషయంలో చేస్తున్న వాదనల నేపథ్యంలో ఏపీ వాదనను.. రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాన్ని స్వాతంత్ర్య దినోత్సవ వేదికగా మరోసారి స్పష్టం చేయడం ఆసక్తి పరిణామంగా నిలిచింది. హంద్రీ-నీవా కాల్వల వెడల్పు పనులను రికార్డు స్థాయిలో పని చేసిన అంశాన్ని ప్రస్తావిస్తూనే.. ఈ ఏడాది ఉత్తరాంధ్ర, గాలేరు-నగరి వంటి ప్రాజెక్టులపై దృష్టి సారిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు.ప్రధానికి అండగా ఉందాంరాష్ట్రాభివృద్ధికి కేంద్రం పూర్తిగా సహకరిస్తుందని చంద్రబాబు పంద్రాగస్టు ప్రసంగంలో వెల్లడించారు. తాజాగా కేంద్రం ప్రభుత్వం కేటాయించిన సెమీ కండక్టర్ల యూనిట్ గురించి, విశాఖ స్టీల్ ప్లాంట్ కు నిధుల కేటాయింపు వంటి అంశాలను చంద్రబాబు ప్రస్తావించారు. దీంతోపాటు ఇటీవల అమెరికా భారతదేశంపై విధించిన సుంకాల నేపథ్యంలో మన దేశ ఎకానమీ గురించి చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. మనది డెడ్ ఎకానమీ కాదు.. గుడ్ ఎకానమీ అంటూ చంద్రబాబు వ్యాఖ్యానించారు. తద్వారా రాష్ట్రం, రాష్ట్ర ప్రజలు ప్రధానికి అండగా ఉంటామని చంద్రబాబు సంకేతామిచ్చారు. అలాగే ఆపరేషన్ సిందూర్ చేపట్టిన త్రివిధ దళాలకు సీఎం స్వాతంత్ర్య దినోత్సవ వేదికపై నుంచి సెల్యూట్ చేశారు. వివిధ శాఖల ప్రగతిని వివరిస్తూ ప్రదర్శించిన శకటాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.

## ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం

రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 8,458 బస్సులను ఈ పథకం కోసం కేటాయించినట్లు పేర్కొన్నారు.'స్త్రీ శక్తి' పథకం అమలు కోసం ప్రభుత్వం ఏటా సుమారు రూ.2,000 కోట్లు ఖర్చు చేయనుందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ పథకం కేవలం ఉచిత ప్రయాణానికే పరిమితం కాదని, మహిళలకు ఆర్థిక భద్రత, సామాజిక గౌరవం, స్వేచ్ఛను అందిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. దీనివల్ల ప్రతీ మహిళకు నెలకు రూ.1,500 నుంచి రూ.2,000 వరకు ఆదా అవుతుందని అన్నారు. ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ ప్రతి బస్సులో సీసీ కెమెరాలు, సిబ్బందికి బాడీ వార్న్ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఎన్ని అవరోధాలనైనా అధిగమించి, 'సూపర్ సిక్స్' పథకాలను సమర్థంగా అమలు చేసి చూపిస్తుందని పవన్ కల్యాణ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళల తరపున సీఎం చంద్రబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, అమరావతి అభివృద్ధికి, వైజాగ్ స్టీల్ ప్లాంట్ సమస్య పరిష్కారానికి మార్గనిర్దేశం చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి కూడా ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

## గతంలో కుప్పంలో వైసీపీ చేసిందే ఇప్పుడు పులివెందులలో టీడీపీ చేసింది: షర్మిల

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

వైసీపీ అధినేత జగన్ కు, సీఎం చంద్రబాబుకు మధ్య పెద్ద తేడా ఏమీ లేదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. గతంలో కుప్పంలో జగన్ చేసిన దాన్నే, ఇప్పుడు పులివెందులలో చంద్రబాబు చేశారని ఆమె ఆరోపించారు. ఇద్దరు నేతలు కలిసి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆమె ధ్వజమెత్తారు.ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ, "గతంలో కుప్పంలో ప్రజాస్వామ్యాన్ని జగన్ కాలరాస్తే, ఇప్పుడు పులివెందులలో చంద్రబాబు అదే పని చేస్తున్నారు. ఎన్నికల విషయంలో ఇద్దరూ తాలిబన్ల వలే వ్యవహరిస్తున్నారు" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇద్దరు నేతలు కేవలం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మెప్పు పొందడం కోసమే పనిచేస్తున్నారని ఆమె విమర్శించారు.దేశంలో ఓట్ల చోరీతో మోదీ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుంటే, రాష్ట్రంలోని ఈ ఇద్దరు నేతలు కనీసం నోరు మెదపడం లేదని షర్మిల విమర్శించారు. "ఎందుకంటే బీజేపీతో ఒకరిది బహిరంగ పొత్తు అయితే, మరొకరిది అక్రమ పొత్తు. ఇందులో భాగంగానే రాష్ట్ర ఎంపీలు మొత్తం బీజేపీకి ఊడిగం చేస్తున్నారు" అని ఆమె ఆరోపించారు.రాష్ట్రంలో, దేశంలో ప్రజాస్వామ్య విలువలు నిలబడాలంటే కాంగ్రెస్ పార్టీ బలపడాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ప్రజాస్వామ్యం బతుకుతుందని షర్మిల స్పష్టం చేశారు.

ప్రజాభూమి

వైఎస్సార్ కడప,శ్రీ అన్నమయ్య 3

శనివారం ,ఆగష్టు 16, 2025

# రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

❖ ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

❖ ప్రతి ఒక్కరూ స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాలి

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేసి, స్వాతంత్ర్యం కోసం పోరాడిన త్యాగమూర్తులను స్మరించుకున్నారు.మున్సిపల్ కార్యాలయంలో..భారత స్వతం త్రం కోసం పోరాడిన వారి త్యాగాలను మరువలేం అని మున్సిపాలి ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఇంచార్జీ వై ఎస్ మనోహర్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ డా వి వర ప్రసాద్,మున్సిపల్ వైస్ ఛైర్మన్ హాఫీజ్,మున్సిపల్ కమిషనర్ డి రాముడు లతో కలిసి 79 వ స్వాతం త్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు అనంతరం.విధి నిర్వహణలో విశేష ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. తహసిల్దార్ కార్యాలయంలో...పట్టణంలోని తహశీల్దార్ కార్యాల యంలో తహశీల్దార్ నజీర్ అహ్మద్ అధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ కోసం తెల్లదొరలతో అవిశ్రాంతంగా పోరాడి స్వాతంత్ర్యం వచ్చేందుకు ఎంతో మంది అసువులు బాశారని, వారిని స్మరించుకుందామన్నారు.ఈ కార్యక్రమం లో , కార్యాలయ సిబ్బంది. తదితరలు పాల్గొన్నారు. డీఎస్పీ కార్యాలయంలో.. పులివెందుల పట్టణంలోని డి.ఎస్.పి కార్యాలయం లో డిఎస్పి మురళి నాయక్ ఆధ్వర్యంలోస్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసే జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ఎంతో నుండి తమ ప్రాణాలను పనంగా పెట్టి ఆనాడు పోరాటాలు చేశారని, తెల్లవారిని తరిమికొట్టేందుకు ఎందరో ప్రాణాలు కూడా





కోల్పోయారని, ఆనాడు వారు చేసిన ప్రాణ త్యాగం వలన ఈనాడు మనం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను బరువుకుంటు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు చాంద్ భాషా,రమణ,ఎస్ఐలు నారాయణ,విష్ణు నారాయ ణ లు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోరుమామిళ్లలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి పోరుమామిళ్ల :



79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు జాతీయ జెండా ఆవిష్కరించారు. జాతీయ గీతం ఆలపించి అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే మనకు స్వతంత్రం వచ్చింది అని పేర్కొన్నారు. అనంతరం పోరుమామిళ్ల పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జడ్పీ హైస్కూల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలని దేశ భక్తి చిన్నప్పుడు నుండి అలవర్చుకోవాలని సూచించారు. అధ్యాపకులు సర్పంచ్ సుధాకర్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తిరపతి కాలనీలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి పోరుమామిళ్ల :



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పోరుమామిళ్ల మండల సమితి ఆధ్వర్యంలో తిరుపతి రెడ్డి కాలనీలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకొని పిల్లలు పెద్దలు మిఠాయిలు తినడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ జాతీయ జెండాను ఎగురవేశారు . అనంతరం సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్ మాట్లాడుతూ పేదవారికి కూడు ,గూడు, దొరికినప్పుడే స్వాతంత్రం వచ్చిందని అన్నారు,. పాలకులు మారుతున్నప్పటికీ పేదవాడు పేదవాడుగా ధనవంతుడు ధనవంతుడుగా మారిపోతున్నారు తప్ప అందరం సమానం అనే ఇలాంటి స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మాట్లాడకురానికే పనికొస్తుంది తప్ప ఆచరణలు మాత్రం ఎలాంటి ఉపయోగం లేదని వారు అన్నారు తిరుపతిరెడ్డి కాలనీవాసులు 11 సంవత్సరాలు నివాసం ఏర్పరుచుకుని ఇంటి పట్టా కోసం ఆఫీసులో వెంబడి ప్రదక్షిణలు చేయడం తప్ప ఏ ఒక్క అధికారి కూడా పేదలను పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇప్పటికైనా ప్రభుత్వాలు పాలకులు ఆచరణలో పేదలను ఆదుకోవాలని వారు అన్నారు .ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కోడూరు కేశవ, జాకోబ్, సఫా, వీరయ్య, విష్ణు, వీరవల్లి, బెల్లం బాషా, శ్రీనివాసులు, రంగాచారి, చాంద్ భాషా, వెంకటసుబ్బయ్య, అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ వైష్ణవి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవం

ప్రజాభూమి పోరుమామిళ్ల :



శ్రీ వైష్ణవి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు 79వ స్వాతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ వైష్ణవి స్కూల్ ఫౌండర్ ఆర్. రామానుజులు అలాగే పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఆర్. వి. రామకృష్ణ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ వైష్ణవి పాఠశాల ఫౌండర్ ఆర్ రామానుజులు చేతుల మీదగా జాతీయ పతాకాని ఎగరవేయడమైనది. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ మనం పూర్వం స్వాతంత్ర్యం కోల్పోవడానికి ముఖ్య కారణం ఆనాటి అనైక్యతయే. కొందరి జీవితాల, ప్రాణాల త్యాగంతో మనకు స్వాతంత్రం లభించి 79 సంవత్సరాలు అవుతుంది. ఆనాటి త్యాగమూర్తులను మనం స్మరించుకుంటూ, స్ఫూర్తితో మనం బ్రతకాలి అన్నారు. అలాగే పాఠశాల కరస్పాండెంట్ ఆర్. వి. రామకృష్ణ మాట్లాడుతూ ఆ నాటి త్యాగమూర్తుల



త్యాగ ఫలితం స్వాతంత్రాన్ని మనం సద్వినియోగం చేసుకుంటూ స్వర్ణ భారత్ గా తీర్చిదిద్దాలి అంటే క్రమశిక్షణతో ఎవరి బాధ్యత వారు నిర్వర్తించాలి అని తెలిపారు. అలాగే శ్రీ వైష్ణవి పాఠశాల ప్రిన్సిపల్ఆర్. కళ్యాణి మాట్లాడుతూ ఈ స్వాతంత్ర్య భారతదేశం అభివృద్ధి చెందాలంటే విద్య ఒకటి మార్గం అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యాస రచన పోటీ, చిత్రలేఖన పోటీలలో ప్రతిభను కనపరిచిన విద్యార్థులకు బహుమతులు అందించడమైనది. అలాగే పాఠశాల ఇంచార్జ్ కేశవరాయుడు, శ్రీ వైష్ణవి వైస్ ప్రిన్సిపల్ నమిత అలాగే ఉపాధ్యాయులు, మరియు విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి ని సన్మానించిన జనసేన పార్టీ నాయకులు రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె



పులివెందుల ఉప ఎన్నికల్లో కూటమి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి జడ్పీటీసీ గా అఖండ మెజార్టీ తో గెలుపొందిన మారెడ్డి లతా రెడ్డి ని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత, ఛలో పీఠాపురం సమన్వయ కర్త డా. దాసరి రవిశంకర్ శుక్రవారం పులి వెందుల టిడిపి కార్యాలయంలో వారిని కలిసి శాలువా కప్పి శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మా ట్లాడుతూ కూటమి టిడిపి జడ్పీటీసీ అభ్యర్థిగా మహిళా నాయకు రాలు గెలవడం తమకు ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. లతా రెడ్డి గెలుపు అభివృద్ధికి మలుపు అని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

## లతా రెడ్డి గెలుపు పులివెందుల అభివృద్ధి కి మలుపు

❖ రాష్ట్ర గిరిజన కార్పోరేషన్ డైరెక్టర్ మేదర రవికుమార్, టిడిపి యువ నాయకులు సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి

ప్రజభూమి, వేముల



పులివెందుల కూటమి టిడిపి జడ్పీటీసీ అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డి గెలుపు పులివెందుల అభివృద్ధి కి మలుపు అని రాష్ట్ర గిరిజన కార్పోరేషన్ డైరెక్టర్ మేదర రవికుమార్, వేంపల్లి టిడిపి యువ నాయకులు సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి లు తెలిపారు. ఈ మేరకు వారు శుక్రవారం పులివెందుల లోని టిడిపి కార్యాలయంలో జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా టిడిపి జడ్పీటీసీ అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డి 6716 ఓట్లు సాధించడం పులివెందులకే గర్వకారణమని అన్నారు. జరిగిన జడ్పీటీసీ ఎన్నికల్లో వైకాపా అభ్యర్థి హేమంత్ రెడ్డి పై కూటమి టిడిపి అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డి 6,033 ఓట్లు మెజారిటీ సాధించి రికార్డు నెలకొల్పారని తెలిపారు. మారెడ్డి లతా రెడ్డి గెలుపు పులివెందుల అభివృద్ధి కి మలుపు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంతూరి వెంకటేష్, కమటం హరికుమార్ రెడ్డి, మల్లేల చంద్రశేఖర్, గొందిపల్లె గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్టలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అక్కి లక్ష్మీదేవి జాతీయ జెండా ఆవిష్కరణ

ప్రజాభూమి ఒంటిమిట్ట



మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో దేశభక్తి భావంతో వేడుకలు మండలంలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా, ఘనంగా నిర్వహించబడ్డాయి. ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఎంపీపీ అక్కి లక్ష్మీదేవి జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు అనంతరం ఉప మండల అధ్యక్షురాలు నల్లగొండ లక్ష్మీదేవి మాట్లాడుతూ "మన దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది అమరజీవులు పోరాడారు అని వారి త్యాగాలను మనం ఎప్పటికీ మరవకూడదు ఈ స్వతంత్ర దినోత్సవం వారికి అంకితమయిన రోజు అని అన్నారు ఈ వేడుకలలో టిడిపి నాయకులు నల్లగొండు వెంకటసుబ్బారెడ్డి,ఎంపీడీవో సుజాత, ఈవోపీఆర్డీ ప్రసాద్, హై స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు తద్వారా, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ దామోదర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించగా, సీఐ కార్యాలయంలో, స్థానిక పోలీస్ స్టేషన్లో సీఐ బాబు జెండా ఎగురవేశారు అధికారులు ప్రజలతో కలిసి జాతీయ గీతాలాపనలో పాల్గొన్నారు మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులు స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో చురుకుగా పాల్గొన్నారు. పతాకారోహణ, జాతీయ గీతాలాపన, సాంస్కృతిక ప్రదర్శనలు, కవితలు, నాటకాలు, పాటలతో దేశభక్తి మహిమను విద్యార్థులు ప్రతిబింబించారు వివిధ కార్యాలయాల్లో విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు.



## విద్యార్థులకు బహుమతులు అందజేసిన మున్సిపల్ చైర్మన్

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని పాత ఎమ్మెల్యే కార్యాల యం సమీపంలో ఉన్న భాష్యం పాఠశాలలో ఆగస్టు 15ను పురస్కరించుకొని నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ హాజరై గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతు లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటల పోటీలతోపాటు విద్యార్థిని విద్యార్థులు చదువులో రాణించాలన్నారు. బాగా చదువుకొని పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలన్నారు.

## పులివెందుల టిడిపి కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో

జెండా ఆవిష్కరించిన బీటెక్ రవి



ప్రజాభూమి, పులివెందుల పులివెందుల పట్టణంలోని టిడిపి కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పులివెందుల నియోజ క వర్గ టిడిపి ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) హాజరై జెండా ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఎందరో వీరుల త్యాగఫలం ఈనాడు మనం అనుభవిస్తున్న స్వాతంత్రం అన్నారు.దేశం కోసం పోరాడిన ఎందరో మహనీయులు తన ప్రాణాల సైతం లెక్కచేయకుండా స్వాతంత్ర్యం కోసం పోరాడి సాధించారని ఆయన కొనియాడారు.వారందరినీ ఈనాడు మనం మదిలో తలుచుకుంటూ మన దేశాన్ని ప్రత్యేక స్థాయిలో నిలబెట్టాలని ఆయన అన్నారు.ఇప్పటికే కూటమి ప్రభుత్వంలోని నరేంద్ర మోడీ దేశాన్ని సస్యశ్యామలం చేశారని ఆయన అన్నారు.దేశ భవిష్యత్తు రానున్న రోజుల్లో అగ్ర గా మిగా నిలుస్తుంది అన్నారు . రాష్ట్రాన్ని చంద్రబాబు దేశాన్ని నరేంద్ర మోడీ ప్రగతి పథంలో నడిపిస్తున్నా రన్నారు.పులివెందులకు కూడా ఒక్కరోజు ముందు గానే స్వాతంత్రం వచ్చిందని ఆయన కొనియాడా రు.ఎన్నడూ లేని విధంగా ఇక్కడ ఓటరు ఓట్లు వేసేందుకు పోటెత్తి ప్రజాస్వామ్యాన్ని గెలిపించారని ఆయన అన్నారు.పులివెందులకు ఒకరోజు ముందుగానే స్వాతంత్రం వచ్చిందని ఈ గెలుపు తెలుగుదేశం పార్టీ కి బాధ్యతను మరింత పెంచింద ని రెట్టించిన ఉత్సాహంతో ప్రజలకు మరింత దగ్గరగా ప్రజల అవసరాలు తీరుస్తూ బాధ్యతాయు తంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ పులివెందుల అభివృద్ధికి తోడ్పాటు అవుతామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళలు, కూటమి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఓం శాంతి భవన్లో ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని ప్రజాపిత బ్రహ్మ కుమారీ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం వారి ఓం శాంతి భవన్లో ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించామని నిర్వాహకులు విజయా, త్రివేణి, సౌమ్య లు తెలిపారు. ఇందులో భాగంగా ఓం శాంతి భవన్లో శ్రీకృష్ణుడిని సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే లక్ష్మీనారాయణలను అలంకరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో శ్రీకృష్ణ జయంతిని వ్రతంగా ఆచరిస్తే గోదానం చేసిన ఫలితం, కురుక్షేత్రంలో సువర్ణదానం చేసిన ఫలితం దక్కుతుందని బ్రహ్మాండ పురాణం చెప్పిందని తెలిపారు తెలిపారు. కలియుగంలో కల్మషాల్ని హరించి, పుణ్యాల్ని ప్రసాదించే పర్వదినం ఇదని కూడా వివరించిందన్నారు. దుష్టశిక్షణ...శిష్ట రక్షణ...అన్న గీతోపదేశంతో మానవాళికి దిశనిర్దేశం చేశారన్నారు. సహజ రాజయోగంతో సహజంగా రాజులయ్యేటువంటి యోగం లభిస్తుందన్నారు. అలాగే ఆరోగ్యము, ఐశ్వర్యము, సంతోషము, సుఖములతో శాంతిమయ్య జీవితం లభిస్తుందన్నారు.

## మండలం లో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

ఎంపిడిఓ కార్యాలయం వద్ద జెండా ఎగరవేసిన ఎంపీపీ చల్లా గంగాదేవి

ప్రజాభూమి ,వేముల



మండలం లోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం ఉదయం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఎంపీపీ చల్లా గంగాదేవి వైకాపా నాయకుడు వెంకట నారాయణ ఆద్వర్యం లో ఘనంగా నిర్వహించారు. మండలంలోని, కార్యాలయం వద్ద అధికారులు ఏర్పాటు చేసినటువంటి జెండాను ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ ప్రజా ప్రతినిధులు,అధికారులతో కలిసి జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన స్వాతంత్ర్యం కోసం పోరాడిన అసువులు బాసిన వీరులు గుర్తు చేసుకుంటూ, ఈ రోజు మనం స్వేచ్ఛగా ఉన్నాము అంటే అధి ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే అన్నారు.మన దేశ స్వాతంత్ర్యం కోసం అనేకమంది తమ జీవితాలను అంకితం చేశారు అని వారి ఆశయాలు అనుగుణంగా ప్రతి ఒక్కరు కూడా మన స్ఫూర్తితో ముందుకు నడవాలని వారు తెలియజేశారు,అలాగే అన్ని ప్రభుత్వ ప్రయివేటు కార్యాలయాల్లో జెండా ను ఆయా అధికారులు ఎగురవేశారు.అన్ని సచివాలయల్లో,ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జెండా ఎగురవేశారు.ఈ కార్యక్రమం లో మండల పంచాయతీ రాజ్ ఏ ఈ అబ్దుల్లా,చల్లా వెంకట నారాయణ ,వైస్ ఎంపీపీ నాగ మల్లారెడ్డి,రామ చంద్ర రెడ్డి,కో ఆప్షన్ మండి మా పీ రా,సర్పంచ్ నగప్ప, గండి నాగేష్,రామాంజనేయ రెడ్డి,సీనియర్ అసిస్టెంట్ ఉమాదేవి,ఉపాధి సిబ్బంది అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ చైతన్య హై స్కూల్ లో 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

- ముందస్తు శ్రీ కృష్ణష్టామి వేడుకలు



ప్రజాభూమి, వేంపల్లె

ఘనంగా శ్రీ చైత న్య హై స్కూల్ లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుక లను, ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించబడ్డాయన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో పతాకాలతో, పూలతో అందంగా అలంకరించబడింది. శుక్రవారం ఉదయం 8 గంటలకు జాతీయ పతాకాన్ని ఎమ్ఈఓ వెంకట రామిరెడ్డి మరియు, సీఐ టి. నరసింహులు లు ఆవిష్కరించి జయహో నినాదాలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ దేశభక్తి నృత్యాలు, సాంప్రదాయ శ్రీ కృష్ణజన్మాష్టమి నాటికలు, పాటలు మొదలైన విభిన్న సాంస్కృతిక కార్యక్రమాలను అద్భుతంగా ప్రదర్శించారు. వీటిని వీక్షించిన ముఖ్య అతిథులు విద్యార్థుల ప్రతిభను ప్రశంచించి బహుమతులు అందించారు . అనంతరం ఎంఈఓ వెంకట రామిరెడ్డి విద్యార్థులకు క్రమశిక్షణ, కష్టపడి చదివే అలవాటు, దేశభక్తి విలువలను గురించి తెలియజేశారు. అనంతరం సీఐ. నరసింహులు మాట్లాడుతూ మంచి పౌరులుగా ఎదగాలని, సమాజంలో మంచి మార్పులు తీసుకురావాలని ప్రేరణాత్మకంగా ఉపన్యాసం ఇచ్చారు. అనంతరం పాఠశాల కరెస్పాండంట్ బి.చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఉన్నత లక్ష్యాలను పెట్టుకోవాలని, వాటి సాధన కోసం కృషి చేయాలని సూచిం చారు. విద్య మరియు నీతి కలిసినపుడే నిజమైన విజయం సాధ్యమని ఉద్బోధించారు. ఈ కార్య క్రమం లో పాఠశాల కరస్పాండెంట్ ముఖ్య అతిథులను సన్మానించారు. ఈ కార్యాక్రమాన్ని పాఠ శాల డైరెక్టర్స్ బి. చేతన్ రెడ్డి, బి చైతన్య రెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశామన్నారు.

## ఘనంగా వికాస్ స్కూల్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- పాఠశాల వ్యవస్థాపకులు నజీర్ భాష



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక వికాస్ స్కూల్ నందు 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఉద్దేశించి పాఠశాల వ్యవస్థాపకులు నజీర్ భాష మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో వారికి ఇష్టమైన రంగాలను ఎంచుకొని కష్టపడి చదివి మంచి భావిభారత పౌరులుగా ఎదిగి పుట్టిన ఊరికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చే విధంగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను ఎంతో అలరించాయి. ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల వ్యవస్థాపకులు నజీర్ మరియు కరస్పాండెంట్ రఫియా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## రాష్ట్ర గిరిజన సహకార సంస్థ డైరెక్టర్ గా మడకం కనపరాజు

ప్రజాభూమి, బుట్టాయగూడెం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ డైరెక్టర్ గా మడకం కన్నప్ప రాజు పదవి బాధ్యతలు చేపట్టారు. మండలంలోని కోట రామచంద్రపురం గిరిజన సహకార సంస్థ కార్యాలయంలో రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఒక కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ డైరెక్టర్ గా కన్నపరాజు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ ఆదివాసీల జీవనాభివృద్ధికి, ఆర్థిక అభివృద్ధికి గిరిజన సహకార సంస్థ చేస్తున్న కృషిని అభినందించారు. జిసిసి డైరెక్టర్గా పదవి చేపట్టిన కన్నప్ప రాజు మాట్లాడుతూ గిరిజన సహకార సంస్థ ద్వారా అటవీ ఉత్పత్తుల కొనుగోలు, సంస్థ ఉత్పత్తుల అమ్మకాలు, తదితర అంశాల ద్వారా సంస్థ అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. గిరిజన రైతుల వ్యవసాయ అభివృద్ధికి అవసరమైన యంత్రాలు, ట్రాక్టర్లు,రుణాలను అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బుట్టాయిగూడెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మొగపర్తి సోంబాబు, మనెల్లి బాలు, కేరం వెంకటేశ్వరరావు, దెయ్యాల కృష్ణమోహన్, మడకం వీరాస్వామి, మడి సోమరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ వీఆర్ఏ గా షరీఫ్ కు ప్రశంసా పత్రం

ప్రజాభూమి, జీలుగుమిల్లి



జీలుగుమిల్లి రెవెన్యూ కార్యాలయంలో అందరి మన్నలు పొందిన వీఆర్ఏ షరీఫ్ కు ఉత్తమ ప్రశంసా పత్రం అందడంతో పలువురు అభినందనలు తెలిపారు. 79వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా జంగారెడ్డిగూడెం రెవిన్యూ డివిజన్లోని ఆర్డీవో ఎం.వి. రమణ ప్రశంసా పత్రం అందజేశారు. అభినందనలు తెలిపిన వారిలో వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది, ములగలంపల్లి గ్రామస్తులు తదితరులు ఉన్నారు.ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండల రెవెన్యూ కార్యాలయం లో గత కొన్నేళ్లు గా ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న విఆర్ఏ షరీఫ్ కి ప్రశంస పత్రం అందించిన జంగారెడ్డి గూడెం ఆర్డీఓ ఎం వి రమణ తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడల గణతంత్ర దినోత్సవం

### "కోట" మండలంలో ఎంపీ పర్యటన

ప్రజాభూమి, కామవరపుకోట



వాడవాడల గణతంత్ర దినోత్సవం నిర్వహించుకున్నారు. ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్ట మహేష్ యాదవ్ కామవరపు కోట మండలంలోని పలు ప్రధాన కు డలలో జండా వందన కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను వృధా కానివ్వం ఈరోజు 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా. మహేష్ కుమార్ యాదవ్ తో, కొత్తూరు సచివాలయంలో, కామవరపుకోట పంచాయతీ కార్యాలయం కామవరపుకోట హై స్కూల్ మండల రెవెన్యూ కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ జెండా వందన కార్యక్రమంలో పాల్గొన్నారు. జనసేన పార్టీ నాయకులు షేక్ వలి బొబ్బిలి వీరబాబు మున్నంగి శ్రీనివాస్ కుమార్ సిరినిటి వెంకన్న బాబు, ఎన్నంశెట్టి గాంధీ తదితర నాయకులు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. తడికలపూడి పోలీస్స్టేషన్లో ఎస్సై చెన్నారావు, తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో ఎలిజ, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో జడ్పిటిసి కడిమి రమేష్, ఆయా పంచాయతీలలో పంచాయతీ సర్పంచుల ఆధ్వర్యంలో జెండా పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులకు మిఠాయిలు అందజేశారు.

## స్కూలు పిల్లలకు ప్లే గ్రౌండ్ సమకూర్చే బాధ్యత నాది

పంచాయితీని స్వర్ణ పంచాయితీగా తీర్చిదిద్దుతాను :జనసేన అధికార ప్రతినిధి రవికుమార్

ప్రజాభూమి, జీలుగుమిల్లి



తాటి ఆకుల గూడెం ప్రాథమిక పాఠశాలకు ఆట స్థలము సమకూర్చే బాధ్యత నేను తీసుకుం టానని జిల్లా జనసేన అధికార ప్రతినిధి గడ్డమడుగుల రవికుమార్ అన్నారు.తాటాకుల గూడెం గ్రామంలో స్కూలు స్థలదాత గడ్డమనుగు రవికుమార్ ఎక్స్ జెడ్పిటిసి సభ్యులు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి పోలవరం నియోజకవర్గ జనసేన అధికార ప్రతినిధి వారి చేతుల మీద జెండా వందనం జరుపుకొనుట గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. స్కూలుకి ఏ రకమైన సదుపాయాలు కావాలన్నా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. పిల్లలకి ప్లే గ్రౌండ్ లేని కారణంగా గ్రామస్తులు పిల్లలు స్థలం కావాలని రవికుమార్ ని అడగడం జరిగింది స్థలం ఇస్తానని ఎమ్మెల్యే చేతుల మీదుగా డాక్యుమెంట్ రెడీ చేసి మరొకసారి గ్రామంలో సమావేశమై స్వర్ణ పంచాయతీగా తాటియాకులగూడెం జీలుగుమిల్లి రెండు పంచాయతీలని పూర్తి అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే సహకారంతో మరొకసారి గ్రామంలో అందరూ కలిసి అన్ని సమస్యలు పరిష్కార దిశగా ప్రయత్నం చేస్తానని రవికుమార్ గ్రామస్తులు ఉద్దేశించి హామీ ఇచ్చారు. అందరికీ ఆగస్టు 15 శుభాకాంక్షలు తెలియజేయడమైనది. స్కూల్ పిల్లలకి ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు అందరికీ బుక్స్ పెన్సు అందించడం జరిగింది . ఈ సందర్భంగా స్కూల్ హెచ్ఎం ఏ సమస్య వచ్చినా రవికుమార్ స్కూలు విషయంలో అన్ని అన్ని విషయాలు శ్రద్ధ తీసుకుంటున్నారని అడిగిన వెంటనే అన్నీ చేస్తున్నారని స్కూల్ స్టాఫ్ రవికుమార్ కి అభినందనలు తెలియ పరచడమైంది. ఈ కార్యక్రమంలో స్థానికులు ప్రజా ప్రతినిధులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# కలెక్టరేట్ లో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండాను ఎగురవేసిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

ప్రజాభూమి,భీమవరం:



శుక్రవారం భీమవరం కలెక్టరేట్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ముందుగా జిల్లా ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఉన్న జాతిపిత మహాత్మ గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీరించి, జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంతోమంది నాయకులు త్యాగ ఫలితంగా స్వాతంత్రం లభించిందని ఈరోజు ఆ మహా నాయకులను స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థినులు జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కలెక్టరేట్ వేడుకలలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులకు, కార్యాలయం సిబ్బందికి, జిల్లా ప్రజలకు, విద్యార్థిని విద్యార్థులకు 79వ స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగలి వెంకటేశ్వర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## ఏలూరు ఎంపి క్యాంపు కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏలూరు క్యాంపు కార్యాలయంలో జెండా వందనం కార్యక్రమంలో పాల్గొన్న ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎందరో త్యాగ ఫలం ఈ స్వాతంత్ర్యం. ఆనాడు స్వాతంత్ర్యం కోసం పోరాడిన జాతి నేతలను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులంతా మంచి ఆశయాలతో ముందుకు వెళ్ళాలని సూచించారు. ఈసందర్భంగా ఎంపీ మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం.ఏలూరు నియోజకవర్గంలో రోడ్లు నిర్మించుకున్నాం, ఆర్వోబీలకు అనుమతులు తెచ్చుకున్నాం. పామాయిల్, పొగాకు రైతుల సమస్యలపై కేంద్రంతో మాట్లాడి అనుమతులు తెచ్చుకున్నాం. జిల్లాల పునర్విభజన పై సీఎం నియమించిన కమిటీ పరిశీలన చేస్తోంది. పోలవరం నియోజకవర్గంలో కూటమి నాయకులంతా సమన్వయంతో పనిచేస్తున్నారు. విభేదాలున్నాయనేది అపోహ మాత్రమే.అనీ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అన్నారు.

## క్యాంప్ కార్యాలయంలో జెండా ఎగరవేసిన శాసనసభ్యులు బాలరాజు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



పోలవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, బర్రింకలపాడు ప్రాంగణంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆవిష్కరించి, స్వాతంత్ర్య సంగ్రామ వీరులను స్మరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన మహానుభావుల త్యాగాల వల్లే మనకు ఈ రోజు స్వేచ్ఛ లభించిందని, ఈ స్వేచ్ఛను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. అభివృద్ధి, ఐక్యత, సామాజిక సమానత్వం కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా జనసేన కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. వెంకటేశ్వరరావు, ఎస్సై క్రాంతి కుమార్ , ఎంపీడీవో నిఖిల్, ఎంఈఓ శ్రీనివాస్, బర్రింకలపాడు ఏపీఆర్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై దేశభక్తి గీతాలతో వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చారు.

## ఆకట్టుకున్న ప్రగతి శకటాల ప్రదర్శన

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో వివిధ ప్రభుత్వ శాఖలు సాధించిన ప్రగతిని తెలియజేస్తూ ప్రదర్శించిన 'ప్రగతి శకటాల' ప్రదర్శన ప్రజలను ఆకట్టుకుంది.ముందుగా వ్యవసాయ శాఖలో వ్యవసాయ యాంత్రీకరణ, సాంకేతికత జోడింపు, నూతన వరి వంగడాల పరిచయం, పల్లెసీమలు, పచ్చని పొలాలు వంటి వాటితో రూపొందించారు.అనంతరం పశుసంవర్ధక శాఖ చేస్తున్న కార్యక్రమాలతో పశుసంవర్ధక శాఖ రూపొందించిన శకటం, ప్రజలు మెరుగైన వైద్య సేవలందిస్తూ 108, 104 వాహనాల ద్వారా అందిస్తున్న సేవల వివరాలతో రూపొందించిన విద్య ఆరోగ్య శాఖ శకటం, పేదలకు గృహాల నిర్మాణం,అందిస్తున్న రాయితీలు,లేఅవుట్ పై రూపొందించిన శకటం, జిల్లాలో విద్యాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు డిజిటల్ విద్యా విధానం,తల్లికి వందనం కార్యక్రమం అమలు, తదితర కార్యక్రమాలతో విద్యా శాఖ రూపొందించిన శకటం ప్రజలను ఆకట్టుకున్నాయి. అన్న కేంటీన్ల నిర్వహణపై ఏలూరు నగరపాలక సంస్థ రూపొందించిన శకటం, అగ్నిమాపక శాఖ విపత్తు సమయంలో తీసుకున్న చర్యలపై రాష్ట్ర విపత్తు నివారణ శాఖ రూపొందించిన శకటం ప్రజలను ఆకట్టుకున్నాయి.విద్యా శకటానికి మొదటి బహుమతి, వ్యవసాయ శాఖ శకటానికి రెండవ బహుమతి,






గృహ నిర్మాణ శాఖ శకటానికి మూడవ బహుమతి లభించాయి.సంబంధిత శాఖల అధికారులను మంత్రి కొలుసు పార్థసారధి,జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అభినందించి బహుమతులు, సర్టిఫికెట్లు అందించారు

## వాడవాడల పంద్రాగస్టు వేడుకలు

ప్రజాభూమి, బుట్టాయగూడెం



భారత స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మండలంలోని వాడ వాడల ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, యూనియన్ల కార్యాలయాలు తదితర చోట్ల మువ్వన్నెల జెండా రెపరెపలతో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా జరిగాయి. కోట రామచంద్రపురం ఐటిడిఏ కార్యాలయంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కె. రాములు నాయక్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి, ప్రసంగించారు. బుట్టాయగూడెం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కారం శాంతి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మండల రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్



చలపతిరావు జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవ సందేశాన్ని అందించారు. విద్యారోహిణి హైస్కూల్లో ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, చిన్నారులకు స్వాతంత్ర దినోత్సవ సందేశాన్ని అందించారు. ఐసిడిఎస్ కార్యాలయంలో, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ప్రాథమిక పాఠశాలల్లో జాతీయ పతాకాలను ఎగరవేసి, చిన్నారులకు మిఠాయిలు అందించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పలు పాఠశాలల చిన్నారులు ర్యాలీలు నిర్వహించారు.

## లిటిల్ స్టార్ హైస్కూల్లో ఘనంగా79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి కుక్కునూరు



కుక్కునూరు మండలంలోని వాడవాడల ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఆయా ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయల ఎదుట మువ్వన్నెల జెండా ఎగరవేసి జాతీయ పండుగ జరుపుకున్నారు మండలంలో పంచాయతీ కార్యాలయంల ఎదుట మరియు ప్రభుత్వ కార్యాలయంల ఎదుట ఆయా ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలల ఎదుట స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మువ్వన్నెల జెండా ఎగురవేసి స్వతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత గురించి పిల్లలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు ఈ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా పిల్లలు ఆటపాటలతో స్వతంత్ర సమరయోధుల వేషధారణలో స్థానిక లిటిల్ స్టార్ హై స్కూల్ పాఠశాలలో విద్యార్థులు అలరించారు గాంధీజీ ఝాన్సీ రాణి సుభాష్ చంద్రబోస్ భరతమాత వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు మువ్వన్నెల జెండా ప్రాముఖ్యత గురించి స్వతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత గురించి విద్యార్థుల ద్వారా మాట్లాడించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించారు అనంతరం పిల్లలకు స్వీట్స్ పంచా

## చింతలమడుగు పల్లె సింగిల్ విండో అధ్యక్షుడుగా రామాంజనేయ రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

చింతలమడుగుపల్లె ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీకి చెందిన సింగిల్ విండో అధ్యక్షుడుగా ఎద్దుల రామాంజనేయురెడ్డి ని నియమిస్తూ కూటమి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు శుక్రవారం మండలంలోని టి. వెలమవారిపల్లె గ్రామానికి చెందిన రామాంజనేయురెడ్డి చింతలమడుగుపల్లె సహకార సొసైటీ సింగిల్ విండో అధ్యక్షుడుగా ఎద్దుల రామాంజనేయురెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు ప్రాథమిక వ్యవసాయ సహకార పరిమితి సంఘం కార్యదర్శి రామిరెడ్డి నూతన అధ్యక్షుడికి సాదరంగా ఆహ్వానించారు. అలాగే అలిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన వెంకటేష్, తాళ్ళపల్లె గ్రామానికి చెందిన గంగిరెడ్డి లను సింగిల్ విండో సహకార సొసైటీ డైరెక్టర్లుగా నియమించడంతో వారు కూడ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి మాట్లాడుతూ రైతుల శేయస్సు కొరకు పాటు పడాలని కోరారు. ప్రభుత్వం అందించే పథకాలను ప్రతి రైతుకు అందించాలని సూచించారు. అనంతరం సింగిల్ విండో అధ్యక్షుడు ఎద్దుల రామాంజనేయు రెడ్డి మాట్లాడుతూ అర్హులైన రైతులకు అందరికీ సహకార సొసైటీ ద్వారా రుణాలు అందించడం జరుగుతుందని చెప్పారు. చింతలమడుగుపల్లె సహకార సొసైటీకి రైతుల సహకారం కూడ చాలా అవసరమని చెప్పారు. రైతులు తీసుకొన్న రుణాలను సక్రమంగా చెల్లించి తిరిగి రుణాలను తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు బాలకృష్ణారెడ్డి, మహమ్మద్ ఇనాయతుల్లా, వేమకుమార్, రామచంద్ర, డక్కా రమేష్, డైరెక్టర్లు గంగిరెడ్డి, వెంకటేష్, దొంతి రెడ్డి రాజు, శివ తో పాటు రైతులు పాల్గొన్నారు.

## 108 సిబ్బందికి ఉత్తమ సేవా ప్రశంసా పత్రం

ప్రజాభూమి ముద్దనూరు




జమ్మలమడుగు డివిజన్ పరిధిలో పని చేసే 108 సిబ్బందికి జిల్లా వైద్య శాఖ అధికారి నాగరాజు ఉత్తమ సేవ ప్రశంసా పత్రాలు అందజేశారు. ముద్దనూరు 108 వాహనాలలో పనిచేసే పైలెట్ సుబ్రహ్మణ్యం కు, అలాగే జమ్మలమడుగు 108 లో ఈ ఎం టి గా దస్తగిరి రెడ్డికి వీరి ఇరువురికి శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవంలో భాగంగా జిల్లా వైద్య శాఖ అధికారి నాగరాజు తన కార్యాలయంలో వీరి సేవలను ప్రశంసిస్తూ వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు.

## ఎమ్మెల్సీ చొరవతో మరిన్ని ఉచిత బస్ సర్వీసులు

ప్రజాభూమి, పులివెందుల

ఆఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి చొరవతో మరికొన్ని ఉచిత బస్ సర్వీసులకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. శ్రీశైలం, ముదిగుబ్బ, కడప -రాయచోటి పులివెందుల -రాయచోటి -తిరుపతి ఘాట్ సెక్షన్ల తో పాటు ఇతర ఘాట్ సెక్షన్ల రూట్లో ఉచిత ప్రయాణం వర్తించదని ముందు ఇచ్చిన జీవోలో ప్రభుత్వం తెలియజేసింది. అయితే ప్రయాణికుల సౌకర్యార్థం ఎమ్మెల్సీ రామ గోపాల్ రెడ్డి చొరవ తీసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లా రు. దీంతో స్పందించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలో ఎక్కడికైనా మహిళలు ఉచితంగా ప్రయాణించవ చ్చని జీవో జారీ చేయడంతో ఎమ్మెల్సీ రామ గోపాల్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, లోకేష్ బాబు లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజాభూమి

## ప్రకాశం,తిరుపతి జిల్లా 5

శుక్రవారం,15,ఆగస్ట్ 2025


## శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి పట్టు వస్త్రాలు

### సమర్పించిన ఎమ్మెల్యే మురళి మోహన్,పులివర్తి వినీల్ దంపతులు..!

ప్రజాభూమి, చంద్రగిరి :



చంద్రగిరి నియోజకవర్గం ,పాకాల మండలం , ఊట్లవారిపల్లి సమీపంలో ఆనంద గిరి పై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి 77వ పాడి ప్రత్యేక బ్రహ్మోత్సవాలు సందర్భంగా మూడవ రోజు పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్,కాణిపాకం ఆలయం ఈ.ఓ పెంచల కిషోర్,పులివర్తి వినీల్ బాబు దంపతులు కలిసి శుక్రవారం పట్టు వస్త్రాలు సమర్పించారు.ఆలయానికి చేరుకున్న పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్ దంపతులకు,కాణిపాకం ఈ.ఓ కు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని,పులివర్తి సుధారెడ్డి'లు ఘన స్వాగతం పలికారు.ఆలయ ప్రాంగణంలో వినాయక స్వామి గుడి వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొని..కాణిపాకం ఆలయం నుండి వచ్చిన పట్టువస్త్రాలను మేళ తాళాల మధ్య ఊరేగింపుగా స్వామివారి సన్నిధికి పూతలపట్టు ఎమ్మెల్యే దంపతులకు,కాణిపాకం ఈ.ఓ,పులివర్తి వినీల్ బాబు,త్రిష్యా రెడ్డి'లు చేరుకొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.దర్శనం అనంతరం ఆలయ మండపంలో పూతలపట్టు ఎమ్మెల్యే దంపతులకు,కాణిపాకం ఈ.ఓ,పులివర్తి వినీల్ దంపతులకు శ్యాలువ కప్పి సత్కరించి,స్వామి వారి తీర్ధప్రసాదాలు ఉత్సవ కమిటీ సభ్యులు,ఆలయ ఈ.ఓ కలిసి అందజేశారు.ఆలయ వద్ద భక్తులకు పెద్ద గోరపాడు గ్రామ కమిటీ అధ్యక్షులచే ఉచితంగా మామిడి పళ్ళ రసం,త్రాగునీరు అందజేస్తున్నారు.ఆలయం వారు మధ్యాహ్నం ఉచితంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి మొక్కలను తీర్చుకున్నారు.

## హీరా మదర్సా లో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ..!

ప్రజా భూమి,చంద్రగిరి:



చంద్రగిరి మండలం,తొండవాడ గ్రామపంచాయతీలో ఉన్న హీరా మదర్సాలో శుక్రవారం ఉదయం 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మదర్సా ప్రిన్సిపాల్ షేక్ ముబారక్ జాతీయ జెండా ను ఆవిష్కరణ చేశారు. అనంతరం జనగణమన జాతీయ గీతాన్ని ఆలపించారు. తర్వాత స్వాతంత్ర సమరయోధుల జీవిత చరిత్ర గురించి విద్యార్థినిలు ప్రసంగించారు. చివరగా మదర్సా సెక్రటరీ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకలలో భాగంగా మదర్సాలో పనిచేస్తున్న టీచింగ్ స్టాఫ్ కు, నాన్ టీచింగ్ స్టాఫ్ కు, వర్కింగ్ స్టాఫ్ కు, అలాగే విద్యార్థినిలకు మిఠాయిలు పంచిపెట్టారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి..!

ప్రజాభూమి ,చంద్రగిరి:



చంద్రగిరి నియోజక వర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. శుక్ర వారం ఉదయం 9 గంటలకు చంద్రగిరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు. అనంతరం జెండాకు వందనం సమర్పించి స్వాతంత్రోద్యమంలో అశువులు బాసిన త్యాగధనుల పోరాటాన్ని గుర్తు చేసుకుని ఘన నివాళులు అర్పించారు. అంతకు ముందు మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలు వేసి నమస్కరించారు. చంద్రగిరి నియోజక వర్గం నుంచి హాజరైన పలువురు వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### త్యాగధనుల.త్యాగాన్ని..మరువరాదు మాజీ ఎమ్మెల్యే.అన్నా రాంబాబు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలోని వైస్సార్సీపీ కార్యాలయం నందు మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా.నిర్వహించారు.ముందుగా బాపూజీ చిత్రపటానికి పూలమాల.వేసి.నివాళులర్పించారు. అనంతరం మూవెన్నెల జండాను ఎగరేసి జండా వందనం చేసిన గిద్దలూరు మాజీ.శాసనసభ్యులు,మార్కాపురం వైఎస్ఆర్సిపి ఇంచార్జి అన్నా రాంబాబు మాట్లాడుతూ స్వాతంత్ర్య సాధన కోసం స్వాతంత్ర్య సమర యోధులు చేసిన త్యాగాలను మరువరాదని అన్నారు.స్వాతంత్ర్య ఫలాలను అందరికీ పంచకుండా ఇప్పటి పాలకులు పాక్షిక వైఖరిని అవలంభించడం సరికాదన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ చప్పళ్లపల్లి కనకదుర్గ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు మరియు మానవతా సేవా సంస్థ జిల్లా కన్వీనర్గుంటక చెన్నారెడ్డి వనజాక్షి వైస్ చైర్మన్ కుమ్మరి శీను వైఎస్ఆర్ పార్టీ మహిళా విభాగం నేత రోజ్ ఇలియానా పలువురు వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలు సూపర్ సక్సెస్...

### మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ఎంతో లబ్ధి..

### తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి..

ప్రజాభూమి, తిరుపతి



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహిళలకు అగ్రిపీఠం వేస్తున్నారని.. వారిని ఆర్థికంగా,సామాజికంగా ముందుకు తీసుకెళ్లడానికి అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని తుడా చైర్మన్ టిటిడి సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నుంచి నూతనంగా ప్రవేశపెట్టిన శ్రీ శక్తి మహిళలకు ఉచిత ప్రయాణ పథకాన్ని తిరుపతి ఆర్టిసి బస్టాండ్ నందు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ,జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ , ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు తో కలసి తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ పథకం వలన నెలకు ఒక్కొక్క మహిళకు దాదాపు 1000 రూపాయలకు పైగా అదా అవుతుందని పేర్కొన్నారు. తల్లికి వందనం, ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితం, బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంవీటికి తోడు త్వరలో మహిళలకు మరో పథకాన్ని ప్రభుత్వం తీసుకువస్తోందాన్ని వివరించారు. మహిళా అభ్యుదయమే చంద్రబాబు లక్ష్యమని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ సక్సెస్ అయ్యాయని కొనియాడారు. అనంతరం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి ఆర్టీసీ బస్సులు టికెట్ కొని ప్రయాణించారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

ప్రజాభూమి, తిరుపతి

తిరుపతి ఘనంగా నిర్వహించిన 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో గౌ. రాష్ట్ర దేవదయా శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక తారకరామ స్టేడియం నందు నిర్వహించిన 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరైన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఉదయం 9.00 గంటలకు మైదానానికి చేరుకొని జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎస్ వేంకటేశ్వర్, జిల్లా ఎస్పి హర్షవర్ధన్ రాజులతో కలిసి త్రివర్ణ పథాకావిష్కరణ చేసి జండా వందనం చేశారు.

అనంతరం ప్రత్యేక అలంకరణ శకటంలో మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలను పర్యవేక్షణ చేసి, శాంతి కపోతాలను ఎగురవేశారు. జిల్లా ప్రగతి వివరాలను జిల్లాలో చేపట్టనున్న కార్యక్రమాల కార్యక్రమాల సంక్షిప్త సమాచారాన్ని ప్రజల ముందు ఉంచారు. అనంతరం పరిశ్రమలు, ఏపీఐఐసీ,వ్యవసాయం, ఉద్యానవనం ఏపీఎంఐపి ,డీఆర్డీఏ మెప్మా, పురపాలక సంస్థ, పర్యాటకం, అగ్నిమాపక శాఖ విద్యాశాఖ (డీఈఓ), ద్వామా శాఖలచే నిర్వహించిన వివిధ శకటాలు కనువిందు చేశాయి. అందులో తిరుపతి నగరపాలక సంస్థ ఏర్పాటుచేసిన శకటానికి మొదటి బహుమతి, డిఆర్డిఏ మెప్మా సంయుక్తంగా ప్రదర్శించిన శకటానికి రెండవ బహుమతి,అగ్రికల్చర్ వారు ప్రదర్శించిన శకటానికి మూడవ బహుమతి లభించింది .జిల్లా పంచాయతీ, ఏపీ ఎస్పీడీసీఎల్ శాఖ లచే స్వర్ణ నారావారిపల్లెకి సంబందించి ప్రదర్శించిన శకటానికి గాను స్పెషల్ జ్యూరీ అవార్డును అందించారు. అనంతరం పోలీసు జాగిలాలు అతిథులకు పుష్పగుచ్ఛం అందించి వందనం చేశాయి.విద్యార్థినీ విద్యార్థులచే ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి.అందులో మొదటి బహుమతి జెండా విశిష్టత జై జవాన్ జై కిసాన్ గురించి నృత్య ప్రదర్శన చేసినందులకు గాను అక్షర్ దామ్ స్కూల్ చంద్రగిరి వారికి, రెండవ బహుమతి ఎస్ జి ఎస్ స్కూల్ తిరుపతి వారికి,మూడో బహుమతి ఎస్ఓఎస్ స్కూల్ ఏర్పేడు వారికి అందించడం జరిగినది. అనంతరం వివిధ శాఖల అధికారులకు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.డాగ్ షోకు ప్రత్యేక బహుమతి దక్కింది.పశుసంవర్ధక శాఖ స్టాల్ కు మొదటి బహుమతి,ద్వామా శాఖ స్టాల్ కు రెండవ బహుమతి, ఐసిడిఎస్ వారు ఏర్పాటుచేసిన



స్టాల్ కు మూడవ బహుమతి దక్కింది. ఈ సందర్భంగా డీఆర్డీఏ-సెర్ప్ మరియు డీఆర్డీఏ - మెప్మా శాఖల ద్వారా పలు పథకాల కింద లబ్ధిదారులకు మెగా చెక్కులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ అందజేశారు. లిడీఆర్డీఏ-సెర్ప్ ద్వారా బ్యాంక్ లింకేజ్ పథకం కింద 410 సంఘాలకు చెందిన 38,090 మందికి రూ.700.64 కోట్ల రుణాలు మంజూరు, స్త్రీనిధి పథకం కింద 2,990 సంఘాలకు చెందిన 14,934 మందికి రూ.103.10 కోట్ల రుణాలు మంజూరు, మహిళల ఆధ్వర్యంలోని వ్యాపారుల ప్రోత్సాహ పథకం కింద 2,006 మందికి రూ.31.00 కోట్లు, ఉన్నతి పథకం కింద 282 మందికి రూ.2.24 కోట్లు, గుడ్ల బండ్లు పంపిణీ పథకం కింద 10 మందికి రూ.5.00 కోట్లు మంజూరు. మొత్తం 3,400 సంఘాలకు చెందిన 55,322 మందికి రూ.841.98 కోట్లు మంజూరు,డీఆర్డీఏ-మెప్మా ద్వారా బ్యాంక్ లింకేజ్ పథకం కింద 1,146 సంఘాలకు చెందిన 11,460 మందికి రూ.181.34 కోట్ల రుణాలు చేయబడింది.మొత్తంగా, ఈ రెండు విభాగాల ద్వారా కలిపి 4,546 సంఘాలకు చెందిన 66,782 మందికి రూ.1,023.32 కోట్ల మెగా చెక్కులను అందజేశారు. అనంతరం పోలీస్, ద్వామానైపుణ్య అభివృద్ధి,పట్టు పరిశ్రమ, చేనేత ,అటవీ,పశుసంవర్ధక, ఏడి, పట్టుపరిశ్రమ, ఐసిడిఎస్ ,మత్స్య శాఖ వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వేంకటేశ్వర్, జిల్లా ఎస్ .పి హర్షవర్ధన్ రాజు, జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, మున్సిపల్ కమిషనర్ నారాపురెడ్డి మౌర్యలతో కలిసి సందర్శించారు.చివరగా జాతీయ గీతాలాపనతో 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకార్యక్రమాలు ముగిసాయి.

## ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవం వేడుకలు

ప్రజాభూమి, రామచంద్రపురం



రామచంద్రాపురం మండలంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ పాఠశాలలో సర్పంచులు, ప్రభుత్వ కార్యాలయాలు మండల ప్రజా ప్రతినిధులు జెండాను ఎగరవేశారు. తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల రెవెన్యూ కార్యాలయంలో ఎమ్మార్వో మధుసూదన్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి జెండా ఎగరవేశాలు. ప్రభుత్వ పాఠశాలలో సర్పంచులు జండా ఆవిష్కరణ చేశారు. తరువాత విద్యార్థులకు స్వాతంత్ర సమరయోధుల గురించి ఉపాధ్యాయులు వివరించారు. అనంతరం విద్యార్థులకు మితాయిలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఢిల్లీ భాను కుమార్ రెడ్డి, ఎంపీడీవో ఇందిరమ్మ , సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, పంచాయితీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది, పోలీసులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## వేడుకగా 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు...

### తుడా ఆధ్వర్యంలో 10 లక్షల మొక్కలు ఉచితంగా పంపిణీ..

### తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి..


ప్రజాభూమి, తిరుపతి



తిరుపతి పట్టణ అభివృద్ధి సంస్థ కార్యాలయంలో శుక్రవారం 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.. ఈ వేడుకలకు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై తుడ వైస్ చైర్మన్ శుభం బాన్సల్ తో కలసి మహాత్మా గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి జాతీయ జెండాను ఎగరవేసి వందనం చేశారు.. ఈ సందర్భంగా తుడా చైర్మన్ మాట్లాడుతూ అందరికీ 79 వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ స్వాతంత్రం కోసం పోరాటం సాగించి అసువులు బాసిన ఎందరో త్యాగమూర్తులు వారి ప్రాణాలను అంకితం చేసి భారత జాతిని బ్రిటిష్ వారి బానిస సంకెళ్లు నుంచి విముక్తి కల్పించిన రోజును మనం గుర్తుంచుకోవాలని కోరారు. దేశ స్వతంత్ర పోరాటంలో మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, జవహర్లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, భగత్ సింగ్, బాలగంగాధర్ తిలక్, లాల్ బహుదూర్ శాస్త్రి, ఝాన్సీ లక్ష్మీబాయి, లాలా లజపతిరాయ్, చంద్రశేఖర్ ఆజాద్,సరోజినీ నాయుడు, అల్లూరి సీతారామరాజు వంటి ఎందరో మహనీయులు ప్రాణ త్యాగం నేటి మన స్వేచ్ఛ స్వతంత్రమని గుర్తు చేశారు. సమ సమాజ స్థాపనలో భాగంగా మన ప్రధాని నరేంద్ర మోడీ విజన్ భారత్ 2047 కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని భారతదేశం 100 వ స్వతంత్ర దినోత్సవం నాటికి పూర్తిగా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించడం దీని ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రధానంగా దారిద్రరేఖ కు దిగువున వున్నా కుటుంబాలు, యువత, మహిళలు, రైతులు ఈ నాలుగు రంగాల వారు అనే రంగాలలో అభివృద్ధి సాధించి పేదరికన్ని పారదోలడమే లక్ష్యంతో ముందుకు వెళుతున్నామని మీకు మనవి చేసుకుంటున్నాము. అందులో భాగంగానే మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు, మరియు యువ నాయకులు రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ బాబు పేదరిక నిర్మూలనక, విద్య, వైద్య, పారిశ్రామిక మరియు వ్యవసాయ రంగాలకు పెద్దపీట వేసి రాష్ట్రాన్ని పేదరికం లేని స్వర్ణాంధ్రప్రదేశ్ గా చేయడానికి అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. వారికి మనమందరం సహాయ సహకారాలు అందించవలసినదిగా మనవి చేసుకుంటున్నాను. గత పాలకుల అస్తవ్యస్త పాలన మూలంగా తుడా సంస్థ ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేయబడిందని ఇలాంటి తరుణంలో నన్ను సంస్థ అధ్యక్షులుగా నియమించి సుమారు మూడు నెలలు కావస్తోందన్నారు. ఈ సంస్థను ఆర్థిక సంక్షోభం నుంచి అభివృద్ధి దిశగా తీసుకెళ్లడానికి తుడా పరిధిలో అందరూ ప్రజాప్రతినిధుల సహాయ సహకారాలు తీసుకుంటూ ఇప్పటివరకు కొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చేయడం జరిగిందని వివరించారు. మురుగునీటి పారుదల వ్యవస్థను మెరుగుపరచడం, రహదారుల మరమ్మత్తులు మరియు నిర్మాణం చేపట్టడం, తాగునీటి సరఫరాను మెరుగుపరచడం చేస్తున్నామన్నారు. తుడా చరిత్రలో మొదటిసారిగా తుడా పరిధిలోని పంచాయతీ సెక్రటరీలకు లేఅవుట్లు మరియు భవన నిర్మాణాలకు సంబంధించిన రూల్స్ గురించి శిక్షణ ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఏ డే విత్ తుడా చైర్మన్ కార్యక్రమాన్ని ప్రతి నియోజకవర్గంలో సంబంధిత శాసనసభ్యులతో కలిసి తొలిసారి శ్రీకాళహస్తి నియోజకవర్గం లో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. విజన్ 2047 ద్వారా తుడా పరిధిలోని చెరువులు సుందరీకరణ చేస్తున్నామన్నారు. తుడా పరిధిలోని అన్ని గ్రామాలలో మొక్కలు పెంపకాన్ని ప్రోత్సహించడానికి తుడా 10 లక్షల మొక్కలను ఉచితంగా పంపిణీ చేస్తుందని తెలియజేశారు. ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి తుడా సంస్థకు పూర్వైభావాన్ని తీసుకొచ్చే దిశగా సంస్థలోని అధికారులు అందరూ కష్టపడి పనిచేసే సంస్థను మరియు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాల్సిందిగా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో తుడా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.ం

## ప్రస్తుత రోజుల్లో ప్రజలకు చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం న్యాయమూర్తుల చేతుల మీదుగా న్యాయవాది షేక్. మీరావలి రచించినలి చట్టం కిరణం పుస్తక ఆవిష్కరణ.ప్రస్తుత రోజుల్లో ప్రతి ఒక్క పౌరుడు భారత చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మార్కాపురం ఆరో అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం. శుభవాణి అన్నారు .ఈ మేరకు శుక్రవారం స్థానిక కోర్టు ప్రాంగణం లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో విశ్రాంత ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు న్యాయవాది షేక్. మీరావలి రచించిన.చట్టం -కరణం అనే పుస్తకాన్ని ఆమె ఆవిష్కరణ చేశారు.రచయిత మీరావలి మాట్లాడుతూ చట్టాల పట్ల కనీస అవగాహనే లక్ష్యంగా అందరికి సులభంగా అర్థమయ్యే విధంగా ఈ పుస్తకాన్ని రచించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ న్యాయమూర్తి దేవేందర్ రెడ్డి, బార్ అధ్యక్షులు సయ్యద్ అలీ జహీర్, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్' పథకాలలో ఒకటైన 'స్త్రీ శక్తి' పథకం

### స్త్రీ శక్తి పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజాభూమి, తిరుపతి రూరల్



రాష్ట్ర ప్రభుత్వం 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహిళలకు, ట్రాన్స్‌జెండర్లకు గొప్ప బహుమతిని అందించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'సూపర్ సిక్స్' పథకాలలో ముఖ్యమైన ' స్త్రీ శక్తి' పథకాన్ని ఈరోజు సాయంత్రం 5 గంటలకు ప్రారంభించారు. ఈ పథకం ద్వారా మహిళలు మరియు ట్రాన్స్‌జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించబడింది. ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా అమలులోకి వచ్చింది. చంద్రగిరి నియోజకవర్గంలో జరిగిన 'స్త్రీ శక్తి' పథకం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పులివర్తి నాని ఘనంగా ప్రారంభించారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు ముఖ్యంగా మహిళలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా, తిరుపతి రూరల్ మండలంలోని ఆర్టీఏ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే పులివర్తి నాని స్వయంగా పల్లె వెలుగు బస్సు స్టీరింగ్ పట్టి పథకానికి శ్రీకారం చుట్టారు. ఈ బస్సులను నారావారిపల్లె, అప్పలాయగుంట, బకరాపేట మీదుగా యర్రావారిపాలెం వద్ద గల ఓ.ఎస్. గొల్లపల్లి, పాకాలకు మొత్తం 6 బస్సులుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి, మహిళా నాయకురాలు పులివర్తి సుధారెడ్డి కూడా పాల్గొన్నారు. ఆమె మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించి, వారికి ఉచిత జీరో ఫేర్ టికెట్లు అందజేస్తూ ఉత్సాహాన్ని నింపారు. ఈ ప్రయాణంలో వారు మహిళలతో మాట్లాడి వారి సమస్యలు, సూచనలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళల పక్షపాతి అని, మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పథకాన్ని అమలు చేయడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ పథకం రోజువారీ కూలీ పనులు, వ్యాపారాలకు వెళ్లే మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందని, వారికి ఒక గొప్ప ఆర్థిక భరోసా కల్పిస్తుందని ఎమ్మెల్యే నాని పేర్కొన్నారు. ఈ పథకం అమలుతో ప్రభుత్వానికి సుమారు 1942 కోట్ల రూపాయల అదనపు భారం పడనుందని ఆయన తెలిపారు. గత పాలనలో ప్రజల సంక్షేమాన్ని విస్మరించి, స్వార్థ రాజకీయాలకు ప్రాధాన్యత ఇచ్చారని ఆయన విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అభివృద్ధి మరియు సంక్షేమం రెండింటినీ సమానంగా దృష్టిలో ఉంచుకుని రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తుందని స్పష్టం చేశారు. నియోజకవర్గ మహిళల తరపున కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి అభివృద్ధికి వెన్నంటి నిలబడి సహాయం చేస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ పథకం ద్వారా 5 రకాల పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, అల్ట్రా ఎక్స్‌ప్రెస్ ఆర్టీసీ బస్సులలో వారు ఉచితంగా ప్రయాణించవచ్చు, ఈ పథకం మహిళలు, ట్రాన్స్‌జెండర్ల ఆర్థిక భారాన్ని తగ్గించి, వారికి సామాజికంగా, ఆర్థికంగా ప్రోత్సాహం అందించాలనే లక్ష్యంతో ప్రారంభించబడింది. ప్రయాణ సమయంలో చూపించవలసిన గుర్తింపు కార్డులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ కార్డు, పాన్ కార్డు ఏదైనా ఒకటి చూపించి మీరు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణం చేయవచ్చు అని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు.

## కమల హైస్కూల్ నందు ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు


ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం.కమలా.. హైస్కూల్,.నందు 79వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కమలా విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ పి.పవన్ కుమార్ అకడమిక్ డైరెక్టర్ పి. సింధుజ హజరయ్యారు. కార్యక్రమం లోభాగంగా ముందుగా జండా వందనం గావించారు. పవవన్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర.సమరయోదులు స్వాతంత్ర్యం కోసం పోరాడిన విధంగా విద్యార్థులు అందరూ కూడా జీవితంలో ఉన్నతస్థితిని అందుకోవడం కోసం అలాంటి పోరాటమే చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగ సింధుజా మాట్లాడుతూ ప్రతి ఒక్క ఫ్రీడమ్ ఫైటర్ను మనం ఈ రోజు ఎలా.అయితే.గుర్తుచేసుకుంటున్నామో..మన నిత్యజీవింతంలోను, మన యొక్క అభివృద్దిలో నూ వారిని గుర్తుచేసుకుని వారియొక్క ఆశ యాలు, సాధనలకు అనుకూలంగా మనజీవితాన్ని కొన సాగించాలని విద్యార్థినీ, విద్యార్థులకు సూచించారు. తదనంతరం ప్రిన్సిపాల్ డా.స్వరూప్ రంజన్ మాట్లాడుతూ పిల్లలు బాద్యతా యుతంగా ప్రవర్తించాలని, జీవితాంతం వారి బాధ్యతను గుర్తుచేసుకుంటూ బాధ్యతగల పౌరులుగా జీవించాలని తెలియజెప్పారు. అనంతరం ఎన్సిసి విద్యార్థినీ, విద్యార్థులచే మొక్కలు నాటించడం జరి గింది. విద్యార్థినీ, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నాను. ఈ సందర్భంగా నిర్వహించి న ఆటల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచారు.

## స్ఫూర్తి వెల్ఫేర్ మానసిక వికలాంగుల పాఠశాల నందు స్వతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం 79వ గణతంత్ర దినోత్సవమును పురస్కరించుకొని వాసవి విజన్ క్లబ్, వారు జండా వందన కార్యక్రమము నిర్వహించి, తదుపరి పిల్లలకు మిఠాయిలు పంచి మరల స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీ(అంగ వికలుర స్కూలు) నందు పోలేపల్లి సాయి శ్రీనివాస్ సహకారముతో పండ్లు పంచడం జరిగినది, ఈ కార్యక్రమములకు ప్రెసిడెంట్: లింగం పూర్ణచంద్రరావు, సెక్రటరి: మోటపోతుల కిషోర్, ట్రెజరర్: దారా సుబ్బారావు, గవర్నర్: గంగిశెట్టి కిరణ్ కుమార్,రీజియన్ చైర్ పర్సన్: నారాయణం వెంకటేశ్వర్లు, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్: పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు: వెలుగూరి వెంకటేశ్వర్లు, మాజీ సెక్రటరి: పెసల సుబ్రమణ్యం, వాసవియన్ బైసాని నాగేశ్వరరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొనడము జరిగినది.

# ప్రజాభూమి

## తూర్పుగోదావరి 6

శనివారం,16,ఆగస్ట్ 2025


## సూపర్ సిక్స్ సూపర్ హిట్

### నేటి నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం



పట్టణంలో శుక్రవారం ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది. నేటి నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం మాజీ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ పిఠాపురం ఆర్టీసీడిపో వద్ద రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ లక్షలు కోట్లు అప్పులు ఉన్న కానీ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని తెలిపారు. ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని అన్నారు. పోలవరం, అమరావతి నిర్మాణం శరవేగంగా వెళ్తుంది అని, భారతదేశంలోనే మన రాష్ట్రం ముందంజలో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొండేపూడి సూరి ప్రకాష్ కౌన్సిలర్ అల్లవరపు నగేష్ రాయుడు శ్రీనుబాబు వాళ్ళ బంగారుబాబు పంపన బోయిన అన్నపూర్ణ కొనుగోలు శ్రీను సూరవరం సుబ్బారావు రెడ్డిగారు సుబ్బారావు బసవ సత్తిబాబు యాసిన్ నాలం స్వామి వరద సత్తిబాబు శ్రీను శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

ప్రజాభూమి గండేపల్లి



గండేపల్లి మండలం మల్లేపల్లిగ్రామం లోని జడ్పీ హై స్కూల్ నందు 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల టీడీపీ అధ్యక్షులు పోతుల మోహన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతా ఎందరో వక్తలు స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన ఎందరో మహానుభావులు కృషి ఫలితమే నేటి ఈ స్వాతంత్ర్యము అని వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా రామకుర్తి నరసింహం మాట్లాడుతూ మల్లేపల్లి జడ్పీ హైస్కూల్ నందు ఇంటర్ కాలేజీ ప్రారంభం లోనే విద్యార్థుల్లో ఉత్సాహం పెంచేందుకు అత్యున్నత మార్కులు సాధించిన వారికి నగదు బహుకరిస్తామని నరసింహ వాగ్దానం చేశారు. ఆగస్టు 15 సందర్బంగా 2024-25 ఇంటర్ ఫలితాలు లో జిల్లా లోనే 2ర్యాంక్ సాధించిన నీలి మౌనిక కు 10 వేల రూపాయలు నగదు, అదేవిదంగా పదవ తరగతి ఫస్ట్ ర్యాంకు సాధించిన పోతుల మధు శ్రీ లక్ష్మి కి 10 వేల రూపాయలును పోతుల మోహన్ రావు చేతులు మీదుగా అందిచడం జరిగిందని నరసింహం తెలిపారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ బలిరెడ్డి వరలక్ష్మీ గంగరాజు,సొసైటీ చైర్మన్ దిడ్డి వెంకట్రాజు(చిన్న శ్రీను),కాటేపల్లి భద్రం,తెలగరెడ్డి భద్ర రావు ,చింత పల్లి భద్ర,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## హసన్ బాధలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు.

ప్రజాభూమి,రామచంద్రపురం.



హసన్ బాద గ్రామ సచివాలయంలో ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ వార్డ్ సభ్యులు కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. స్వాతంత్ర్య ఫలాలు అందరికీ సమానంగా అందాలనే సదుద్దేశ్యంతో మన పాలకులు పరిపాలిస్తున్నారని,దేశ సమైక్యత కోసం అందరూ కృషి చేయాలని సర్పంచ్ కోరారు,అనంతరం జరిగిన గ్రామసభలో ప్లాస్టిక్ ను నివారించి,పర్యావరణాన్ని కాపాడుకోవాలని ప్రతీ ఒక్కరూ విధిగా మొక్కలను నాటాలని,డైలీ యూస్ ప్లాస్టిక్ కవర్లు వాడకుండా గుడ్డ సంచులు వాడడం అలవర్చుకోలాని,తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ సూచించారు. గ్రామ సచివాలయంలో మొక్కలను నాటారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ చింతపల్లి వీరభద్రరావు, ఉప సర్పంచ్ నీల గంగా భవానీ, వార్డు సభ్యులు చింతపల్లి రాంబాబు, వీరబాబు,పాండు రంగారావు,పీఏసిఎస్ సభ్యులు చోడిశెట్టి వీరభద్రరావు,నీటి సంఘం సభ్యులు బొల్లం సత్తిరాజు, యేరుబండి చిన సత్యనారాయణ,రావుల రాజు,పంచాయితీ కార్యదర్శి సబ్బిళ్ళ ప్రసాద్ రెడ్డి,వి.ఆర్.ఓ నరహరశెట్టి సత్తిబాబు సచివాలయం ఇతర సిబ్బంది గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా79వ భారత స్వతంత్ర దినోత్సవపండుగ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో ఆర్ఆర్బి హెచ్ఆర్ ప్రభుత్వ హైస్కూల్ మరియు జూనియర్ కాలేజ్ . కించివరపు ఎర్రవనాయుడు మున్సిపల్ ప్రైమరీ స్కూల్. బిఆర్ ఎం రాజీవ్ గాంధీ మున్సిపల్ హై స్కూల్ గర్ల్స్ స్కూల్ ప్రతి స్కూల్లోని గవర్నమెంట్ ఆఫీసులోని మరియు పిఠాపురం తెలుగుదేశం పార్టీ ఆఫీస్ లో మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ కార్యకర్తలు పార్టీ ఆఫీసులో 79 భారత స్వతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా పథకాన్ని ఎగరేయడం జరిగింది. ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ గవర్నమెంట్ పాఠశాల ఎస్ఎంసి కమిటీ చైర్మన్ శ్రీమతి డి.సూర్య భవాని జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు .ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ వర్మ పీఠాధిపతులు డాక్టర్ ఉమర్ అలీషా మరియు పాఠశాలవైస్ చైర్మన్ శ్రీమతి.సూర్యకుమారి పాల్గొన్నారు కౌన్సిలర్ రాయుడు శ్రీనుబాబు అల్లవరపు నగేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెచ్ ఎమ్ వి ఏ వి రామకృష్ణ ఈ కార్యక్రమంలో మెరిట్ స్టూడెంట్స్ కి డాక్టర్ ఉమర్ అలీషా మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ చేతులపై బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక టిడిపి నాయకులు స్కూల్ టీచర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జీవితాలను త్యాగంచేసిన త్యాగధనులకు శిరస్సు వంచి నమస్కరించాలి

### కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన మహనీయులందరికీ శిర స్సు వంచి నమస్క రించా లని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి డిఆర్ఓ కే మాధవి లు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడు కలను పురస్కరించుకొని జాతీయ పతాకాన్ని ఎగు రవేసి గౌరవ వందనాన్ని స్వీకరించారు తొలుత కలెక్టరేట్ ప్రాంగణంలోని మహాత్మా గాంధీ అంబేద్కర్ కాంక్ష విగ్రహాలకు పూలమాలల లంకరించి శ్రద్ధాంజలి ఘటిం చారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వేడుక మనకు కేవలం ఒక జాతీ య సెలవు దినం కాదనీ, మన గతాన్ని గుర్తు చేసు కుంటూ, వర్తమానాన్ని అంచనా వేసు కుంటూ, భవిష్యత్తు కోసం ప్రణా ళిక లు రూపొందించుకునే ఒక గొప్ప అవకాశం అని అన్నారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొని మనం ఎన్నో విజయాలు సాధిం చామన్నారుఅయితే, ఇంకా ఎన్నో సవాళ్లు మన ముందు ఉన్నాయనీ. పేదరికం, నిరుద్యోగం, లింగ వివక్ష, పర్యావరణ సమస్య లు వంటి వాటిని మనం సమష్టిగా ఎదుర్కొనాల్సి ఉందన్నారు. కేవలం ప్రభుత్వం మాత్రమే కాకుండా, ప్రతి ఒక్క పౌరుడు ఈ సవాళ్లను అధిగమించడానికి తన వంతు కృషి చేయాలని సూచించారు. మన చుట్టూ ఉన్న ప్రజలకు సహాయం చేయ డం ద్వారా మానవత్వాన్ని చాటు కోవాలన్నారు భారత దేశం వివిధ సంస్కృతులు, భాషలు, మతాల కలయి కని ఈ వైవిధ్యమే మన బలమని. ఐక్యతతో మనం ఏదైనా సాధించగలమని. ఈ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, దేశ సమగ్ర తను, అభివృద్ధిని కాపాడ టానికి పునరంకెదమవు దామన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాలను త్యాగాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

### కార్మిక మంత్రి సుభాష్

ప్రజాభూమి అమలాపురం



స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాలను త్యాగాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ పేర్కొ న్నారు. 79 వ స్వాతం త్ర్య దినోత్సవం వేడుకలను అంబేద్కర్ కోనసీమ జిల్లాస్థాయిలో జి ఎం సి బాలయోగి స్టేడియం నందు శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రివ ర్యులు జాతీయ జెండాను ఎగురవేసి పోలీస్ పేరేడ్ కవాతు గౌరవ వందనం స్వీ కరించారు. తదుపరి పోలీస్ బలగాలు ఎన్. సి సీ, స్కౌట్ విద్యార్థుల, త్రివిధ దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. తదుపరి భారత దేశం సాధించిన స్వేచ్ఛాయుతానికి చిహ్నం గా శాంతి కపోతాలను ఎగుర వేశారు. అనంతరం జిల్లా వివిధ రంగాల్లో సాధిం చిన ప్రగతిని మంత్రి వివరించారు. ఈ వేడుకల్లో భాగంగా ఆపరేషన్ సిందూర్ విజ యోత్సవాన్ని ప్రతి బింబిం చేలా సాంస్కృతిక గేయ నృత్య ప్రదర్శ నలు ఆహు తులను విశేషంగా అలరిం చాయి. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన పి4, అన్నార్తుల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు నిర్వహణ, వాట్సాప్ గవర్నెన్స్, అన్న దాత సుఖీభవ పీఎం కిసాన్, తల్లికి వందనం కార్య క్రమాలపై నిర్వహిం చిన సాంస్కృతిక గేయ నృత్య ప్రదర్శనలు ప్రజా ప్రతిని ధులను అధికారుల ను విశేషంగా ఆకట్టుకున్నాయి ఈ సందర్భంగా స్వాతం త్ర్యం కోసం ప్రాణా లర్పిం చిన స్వాతంత్ర్య సమర యోధులను సభాముఖం గా స్మరించుకోవడం జరిగింది ఈ సాంస్కృతిక ప్రదర్శ నలలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ మొదటి స్థానంలో నిలవగా, ద్వితీయ స్థానంలో సైంట్ జోసెఫ్ స్కూల్ ఇరుసు మండ నిలిచిందని, తృతీ య స్థానంలో బాలుర జిల్లా పరిషత్ హై స్కూల్ సూర్య నగర్ నిలిచింది. 14 విభాగా ల శకటాల ప్రదర్శనలో జిల్లా ఆర్థిక గణాంక శాఖ రూపొం దించిన పి4 శకటానికి మొ దటి బహుమతి, స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ రూపొందించిన అన్న క్యాంటీన్ శకటానికి రెండవ స్థానం లభించింది. కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ విభాగానికి మూడవ స్థానం జి ఎస్ డబ్ల్యూ ఎస్ శాఖ రూపొం దించిన వాట్సాప్ గవర్న మెంట్ మనమిత్ర యాప్ షాకటానికి నాలుగో స్థానం లభించాయి. అనంతరం 74 ప్రభుత్వ, ప్రైవేట్ విభాగాలలో విధి నిర్వ హణలో ఉత్తమ సేవలు అందించిన సుమారు 340 మందికి ప్రశంసా పత్రాలను మంత్రివర్యులు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ జిల్లా జాయింట్ కలెక్టర్ నిషా,డిఆర్వో కొత్త మాధవి, ఆర్డీవోలు పి శ్రీకర్ డి అఖిల, బహుకరించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా స్థాయి అధికా రులు కలెక్టరేట్ ఏవో కడలి కాశీ విశ్వేశ్వరరావు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు

ప్రజాభూమి,అనకాపల్లి,



జిల్లా కేంద్రంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక ఎన్.టి.ఆర్. స్టేడియంలో ఏర్పాట్లు చేసిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. రాష్ట్ర హెూం వ్యవహారాలు మరియు విపత్తుల నిర్వహణ శాఖామాత్యులు వంగలపూడి అనిత జాతీయ పతాక ఆవిష్కరణ చేసి గౌరవ వందనం స్వీకరించారు. పోలీసు పరేడ్ సమీక్షచేసారు. స్వాతంత్ర్యదినోత్సవ ప్రసంగం అనంతరం ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వ శాఖలు రూపొందించిన శకటాలను ప్రదర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులు, వివిధ స్వచ్ఛంధ సంస్థ లకు ప్రతిభాపురస్కారాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల శకటాలను,స్టాల్స్ ను రాష్ట్ర మంత్రి, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, ఎస్.పి. తుహిన్ సిన్హా లతో కలిసి తిలకించారు. జిల్లా పోలీస్ శాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, రవాణా శాఖ, వెలుగు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, పౌర సరఫరాలు, తూనికలు కొలతలు శాఖ లు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, ప్రోహిబిషన్ ఎక్సైజ్ శాఖ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ మరియు రహదారులు భవనాలు శాఖలు, వ్యవసాయ పశు సంవర్ధక మత్స్య శాఖ, పరిశ్రమలు శాఖ, సాంఘిక, గిరిజన మరియు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్ని ప్రమాద శాఖలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ శకటాలను ప్రదర్శించారు. శకటాలలో మొదటి బహుమతి జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ సొంతం చేసుకోగా, రెండవ బహుమతి జిల్లా నీటి యాజమాన్య సంస్థ ,మూడవ బహుమతి రవాణా శాఖ,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,పరిశ్రమలు శాఖ ఎ పి ఐ ఐ సి సంయుక్తం గా సొంతం చేసుకున్నాయి. మాతా శిశు సంక్షేమ శాఖ చిల్డ్రన్స్ హెూమ్ చిన్నారులు వందేమాతరం గీతం, - కే. జి. బి. వి. సబ్బవరం విద్యార్థినులు,- ఎ. బి. ఎస్. ఇంగ్లీష్ మీడియం స్కూల్, లేమర్తి, - జెడ్. పి. హెచ్. స్కూల్ జి. కోడూరు, - ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల తాటిపర్తి, - గుడ్ సెపర్డ్ స్కూల్, అనకాపల్లి - ఏం. జె. పి. ఎ. పి. బి. సి. డబ్ల్యూ. ఆర్. స్కూల్ మరియు జూనియర్ కాలేజీ, తానాం - కె. జి. బి. వి., అచ్చుతాపురం - ఐ.డబ్ల్యూ.హెచ్. సి. బాలికల పాఠశాల, కశింకోట - జిల్లా స్పోర్ట్స్ అథారిటీ వారి యోగా ప్రదర్శన ప్రజలను విశేషం గా ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక నృత్య ప్రదర్శనలో ప్రతిభ కనబరచిన పాఠశాల విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. మొదటి బహుమతి మాతా శిశు సంక్షేమ శాఖ చిల్డ్రన్స్ హెూమ్ చిన్నారులు సొంతం చేసుకోగా, రెండవ బహుమతి కె. జి. బి. వి., అచ్చుతాపురం ,మూడవ బహుమతిఐ.డబ్ల్యూ.హెచ్. సి. బాలికల పాఠశాల, కశింకోట విద్యార్థులకు అందజేశారు. ఉత్తమ సేవలు అందించిన 422 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. పోలీస్ పెరేడ్ కమాండర్ గా పి. నాగేశ్వరరావు నాయకత్వం వహించారు. విద్యుత్ శాఖ, పట్టు పరిశ్రమ శాఖ, జిల్లా విద్యాశాఖ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం, భూగర్భ గనులు శాఖ, జిల్లా క్రీడా సాధికార సంస్థ, నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ సంస్థ, లీడ్ బ్యాంకు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, వ్యవసాయ శాఖ, జిల్లా సూక్ష్మ నీటి సాగు పథకం శాఖలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జాయింట్ కలెక్టర్ ఎమ్. జాహ్నవి, పోలీస్ సూపరింటెండెంట్ తుహిన్ సిన్హా, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, జిల్లా రెవిన్యూ అధికారి వై.సత్యనారాయణరావు, అనకాపల్లి, నర్సీపట్నం రెవిన్యూ డివిజినల్ అధికారులు షేక్ ఆయిషా, వి వి రమణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, డీసీ ఎం ఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ చైర్మన్ బత్తుల టతాతయ్య బాబు, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యన్నారాయణ, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే నేటి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### డాక్టర్ కందుల నాగరాజు

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



ఎందరో మహనీయుల త్యాగం వల్లే మనకు స్వాతంత్ర్యం వచ్చిందని విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు అన్నారు. విశాఖ రైల్వే స్కూలులో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్సిసి క్యాండిడేట్స్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం అల్లిపురం నేరెళ్ల కోనేరు ప్రాంతంలో నిర్వహించిన కార్యక్రమంలోను, అల్లిపురం జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలోనూ, 32వ వార్డు తారకరామ కాలనీ,అల్లిపురం అంగన్వాడి కేంద్రం, 31 వ వార్డు భీంనగర్ నైట్ షెల్టర్, 33 అలాగే 34 అదే విధంగా 36వ వార్డులో నిర్వహించిన స్వతంత్ర దినోత్సవ వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అయిన సువిశాల భారతావనిలో 79వ వసంతంలోకి అడుగు పెడుతున్న వేళ ఈ స్వాతంత్ర్యం సిద్ధించేందుకు త్యాగం, కృషి చేసిన ప్రతి ఒక్కరికీ నివాళులు అర్పిస్తున్నానన్నారు. దేశ స్వాతంత్రం కోసం అహర్నిశలు కృషి చేసి ధన,మాన, ప్రాణాలును అర్పించిన అమరవీరులు అల్లూరి సీతారామరాజు, సుభాష్ చంద్రబోస్, మహాత్మా గాంధీ లాంటి ఎందరో ఆదర్శమూర్తులైన ఆత్మస్థైర్యాన్ని ప్రతి ఒక్కరూ పుణికి పుచ్చుకోవాలన్నారు. మన పెద్దలు అనేక పోరాటాలు చేసి వాళ్ల ప్రాణాలను సైతం పణంగా పెట్టి మనకు స్వాతంత్ర్యాన్ని తీసుకురావడంతో ప్రతి ఏడాది ఆగస్టు 15న మనము స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. విద్యార్థులు మంచి విద్యనభ్యసించి చెడు అలవాట్లకు బానిస కాకుండా మంచి మార్గంలో నడుస్తూ ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని మంచి మార్గంలో నడుచుకోవాలన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్య విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చుతుందని అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా , వారి పేరు ప్రతిష్టలు నిలబెట్టేలా ఉన్నత చదువులను అభ్యసించి భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు.

## 100 అడుగుల జాతీయ జెండాతో భాజే జంక్షన్ నుంచి ఎన్ఏడి జంక్షన్ వరకు విద్యార్థులతో ర్యాలీ



ప్రజా భూమి విశాఖ ప్రతినిధి

91 వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు సంఘం నరేంద్ర ఆధ్వర్యంలో 100 అడుగుల జాతీయ జెండా తో బాజీ జంక్షన్ కూడలి నుంచి ఎన్.ఏ.డి జంక్షన్ వరకు విద్యార్థులు మరియు నాయకులతో ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ గణబాబు పాల్గొని వారితో పాటు ర్యాలీలో నడిచారు .ఎం.ల్.ఏ గణబాబు తో పాటు 90 కార్పొరేటర్ బొమ్మిడి రమణ, 91వ వార్డు ప్రెసిడెంట్ నారి పిన్ని సత్తిరాజు, ఎలమంచిలి ప్రసాద్, నరవ.అనుష, 91వ వార్డు సెక్రెటరీ పట్నాల అరుణ్ కుమార్, 90వార్డ్ అధ్యక్షులు అరుణ్, మల్లప్పరావు, మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ నగర కార్యాలయంలో స్వాతంత్ర వేడుకలు

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



స్వాతంత్రదినోత్సవం సందర్భంగా సీతంపేటలో గల విశాఖ నగర జనసేన పార్టీ కార్యాలయంలో విశాఖ జనసేన పార్టీ నగర అధ్యక్షులు" మరియు "విశాఖ సౌత్ ఎమ్మెల్యే"వంశీ కృష్ణ శ్రీనివాస్ ఆదేశాలు మేరకు 27 వ వార్డ్ జనసేన పార్టీ అధ్యక్షులు గుండు సురేషబాబు (చంటి ) ఆధ్వర్యంలో "స్వాతంత్ర దినోత్సవ వేడుకలు" ఘనంగా నిర్వహించారు, విశాఖ జనసేన పార్టీ నగర అధ్యక్షులు మరియు విశాఖ సౌత్ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ జాతీయజెండాను ఎగురా వేసి జాతీయజేండకు వందనం చేశారు, అనంతరం స్థానిక స్కూల్ విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, మిఠాయిలు పంచిపెట్టారు, ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ మనకు స్వతంత్రం తీసుకోని రావడానికి ఎంతో మంది మహనీయులు కృషి చేసారు అని అన్నారు, వారి త్యాగాన్ని గుర్తుచేసుకుంటూ ఆ మహనీయుల అడుగు జాడలలో మనమందరం నడవాలని అన్నారు, జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు బోలిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ మనకు స్వతంత్రం రావడానికి ఎన్నో సంవత్సరాలు పట్టిందని అన్నారు, అలాగే పవన్ కళ్యాణ్ 10 సంవత్సరాలు కృషి మనము ఈ స్థాయిలో ఉన్నామ్మని అన్నారు,

## జాతీయ జెండాను ఎగురవేసిన సర్పంచ్ ఇంజనీర్ వెన్నెల అప్పారావు

ప్రజాభూమి,అనకాపల్లి



పరవాడ మండలం వెన్నెలపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక సర్పంచ్ వెన్నెల అప్పారావు(ఇంజనీర్) ముఖ్య అతిథిగా వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసి సెల్యూట్ చేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ అప్పారావు మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల పోరాట ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్రమని,ఉధ్యమంలో అసువులు బాసిన ఉధ్యమకారులను స్మరించుకుంటూ వారి స్ఫూర్తితో మనమంతా ముందుకు వెళ్లాలని,భారతీయులుగా జన్మించినందుకు మనమంతా గర్వపడాలని పేర్కొంటూ వెన్నెలపాలెం పంచాయతీ ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భారతి,వార్డు మెంబర్లు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు



ప్రజాభూమి,అనకాపల్లి

79వ స్వాంతంత్ర్య దినోత్సవ వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు,కళాశాలలు, కర్మాగారాలు, ప్రైవేటు సంస్థలతో పాటు ప్రజలు వాడవాడలా జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడులను జరుపుకున్నారు. దేశభక్తిని, సమైక్యతను చాటుకున్నారు.

జిల్లా కలెక్టరు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ జాతీయ పతాక ఆవిష్కరణ చేసారు. జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీస్ సూపరింటెండెంట్ తుహిన్ సిన్హా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, జిల్లా, డివిజను, మండల, గ్రామ స్థాయి ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ పతాక ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు.

ప్రజాభూమి, అనకాపల్లి జిల్లా,79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జెండా వందనం కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ బత్తుల తాతయ్యబాబు మాజీ శాసనమండలి సభ్యులు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ బుద్ధ నాగ జగదీశ్వరరావు పాల్గొని జాతీయ జెండాను ఎగరవేసి సెల్యూట్ చేశారు. ఈ సందర్భంగా తాతయ్య బాబు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం రావడానికి ఎంతోమంది నాయకులు కృషి చేసి జననష్టం జరిగి బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నుండి దేశానికి స్వాతంత్రం వచ్చిందని నేటి యువతీ యువకులు సమాజానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదరిక నిర్మూలనకు పి ఫోర్ విధానాన్ని తీసుకువచ్చారని పేదలను దత్తత తీసుకొని వారి అభివృద్ధికి కృషి చేయాలని తాతయ్య బాబు అన్నారు. నాగ జగదీష్ మాట్లాడుతూ 1995లో నారా చంద్రబాబు నాయుడు మొదటిసారిగా ముఖ్యమంత్రి అయిన తర్వాత దేశంలో సంస్కరణ రావడంతో గ్లోబలేషన్, మోడ్రనేషన్ దానికి అనుగుణంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఇంజనీరింగ్



కాలేజీలు ఐటీ రంగాన్ని తీసుకువచ్చి యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు తో పాటు ప్రపంచవ్యాప్తంగా తెలుగువారిని ఐటీ రంగంలో ఆయా దేశాల్లో ప్రముఖ పాత్ర వహించడానికి కారణమైన వ్యక్తి చంద్రబాబు నాయుడని, నాల్గవసారి ముఖ్యమంత్రి అయిన తర్వాత కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని జిల్లాల్లో అభివృద్ధి కార్యక్రమాలు పరిశ్రమలు సాగునీరు ప్రాజెక్టులు ఐటీ సంబంధించి పది లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారని, అలాగే రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా ముందుకు వెళు తుందని, తెలుగుదేశం జనసేన బిజెపి ఐక్యమత్యంతో అన్ని సామాజిక వర్గాలను కలుపుకొని ముందుకు వెళ్తున్నారని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కోట్ని రామకృష్ణ బోడి వెంకటరావు శంకర్ల పద్మలత గుడాల సత్యనారాయణ దాడి అప్పారావు పొలిమేర నాయుడుమల్ల గణేష్ మల్ల శివన్నారాయణపిళ్ళా తారకేసు దూలం ప్రసాదు బర్నికాన శ్రీనివాసరావు కొమ్మోజు రామకృష్ణ పోతున గంగాధర్ విల్లూరి అప్పలనాయుడు పెంటకోట వాసు కైచర్ల లోకేష్ బీశెట్టి అప్పారావు కోరుబిల్లి మహాలక్ష్మి నాయుడ పిన్నింటి కనకారావు బుద్ధ కాశీ గుర్రాల వాసు సూరిశెట్టి శ్రీనివాసరావు కొణతాల సత్యనారాయణ సూరిశెట్టి బల్లమ్మ కాండ్రేగుల వెంకట సూరి రేబాక లోవరాజు కాండ్రేగుల జగదీష్ బుద్ధ విశ్వనాథం బొడ్డేడ మణికంఠ బొడ్డేడ అయ్యప్ప దాడి వేణు చదరం శివ అప్పారావు పెంటకోట వరప్రసాద్ విల్లూరి రమణబాబు కొణతాల గణేష్ పెంటకోట శివరామ పైలా గోపి వేదుల సూర్యప్రభ బొడ్డేడ నూకరాజు కోటేశ్వరరావు పెంటకోట ఆనంద్ కాండ్రేగుల ముకుంద కోరుకొండ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పంద్రాగస్టు వేడుకలు.....

**-ఎంజీఎం మైదానంలో జాతీయ ఎగరవేసిన బాలయ్య**

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం హిందూపురం పట్టణంతో పాటు రూరల్ మండల వ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో మువ్వెన్నల జెండా రెపరెపలాడింది. పట్టణంలోని ఎంజీఎం మైదానంలో జరిగిన వేడుకల్లో స్థానిక శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. దీనికన్నా ముందు శాంతికి చిహ్నమైన కపోతాలను ఎగరవేశారు. అదేవిధంగా ఎన్ సి సి విద్యార్థులచే గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ స్వాతంత్ర్య పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఆయన మాట్లాడుతూ, దేశ స్వతంత్ర పోరాటంలో ఎంతో మంది ప్రాణ త్యాగాలు చేశారన్నారు. తన తండ్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు స్వాతంత్ర్య నేతల త్యాగాలను ప్రతిబింబిస్తూ ఎన్నో సినిమాలను తీశారన్నారు. రాష్ట్రంలో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి సంక్షేమ పథకాలు ప్రారంభమయ్యాయన్నారు.ఆ సమయంలో రెండు రూపాయలకే కిలో బియ్యం ఇచ్చి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ హిందూపురం నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపడానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధుల వేషధారణలతో వచ్చిన వివిధ పాఠశాల విద్యార్థులను బాలకృష్ణ అభినందించి, వారితో కలిసి ఫోటోలకు ఫోజులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, కమిషనర్ మల్లికార్జున, టిడిపి జిల్లా అధ్యక్షులు అంజినప్ప, పాంచజన్య పాఠశాల వ్యవస్థాపక అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు, మున్సిపల్ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు, మున్సిపల్ ఉద్యోగులు, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**పట్టణంలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు**

79 వ స్వాతంత్ర వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల తో పాటు కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఎగరవేసి పంద్రాగస్టు విశిష్టతను వివరించారు. కోర్టు సముదాయంలో జరిగిన వేడుకల్లో జిల్లా అదనపు న్యాయమూర్తి కంపల్లె శైలజ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక న్యాయమూర్తి రమణయ్య, చిత్తూరు డి ఎల్ ఎస్ ఏ కార్యదర్శి భారతి, ఆయా న్యాయస్థానాల సిబ్బంది, న్యాయవాదులు పాల్గొన్నారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ వెంకటేష్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో మెడికల్ సూపరింటెండెంట్ అన్నపూర్ణ, పాంచజన్య బ్రిలియంట్ హైస్కూల్లో శ్రీనివాసులు, డి.ఎస్.పి కార్యాలయ ఆవరణంలో డి.ఎస్.పి మహేష్, ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో ఎంపీపీ రత్నమ్మ, ఎస్ డి జి ఎస్ కళాశాల ఆవరణంలో బైసాని రాంప్రసాద్, బాల యేసు కళాశాలలో బలరామిరెడ్డి, బాలాజీ కళాశాలలో ప్రిన్సిపల్ వీరభద్రప్ప, అల్ అమిన్ పాఠశాలలో రియాజ్, వేణు విద్యావిహార్ లో వేణుగోపాల్, దీప్తి పాఠశాలలో అబ్రహం కుట్టి అంకుల్, అదేవిధంగా పట్టణంలో వివిధ మసీదుల్లో, చర్చిల్లో మువ్వన్నెల జెండాను ఎగరవేసి స్వతంత్ర సమరయోధులకు నివాళులు అర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఉద్యోగులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



## నూతన న్యాయస్థాన భవన నిర్మాణానికి సహకరించండి

**-ఎమ్మెల్యేను కోరిన న్యాయవాదులు**

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



హిందూపురంలో నూతన న్యాయస్థాన భవన సముదాయ నిర్మాణానికి సహకరించాలని స్థానిక న్యాయవాదులు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కోరారు. తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ ప్రతినిధులు శివశంకర్, సుదర్శన్ ల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే బాలకృష్ణ స్థానిక బార్ అసోసియేషన్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వెన్నేరువప్ప, రామచంద్రప్ప ఘనంగా స్వాగతించారు. ఇందులో భాగంగా న్యాయవాది సుదర్శన్ స్థానికంగా న్యాయస్థానానికి అవసరమైన భవన సముదాయాలు, న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా ఇప్పటికే హిందూపురంలో అదనపు జిల్లా కోర్టును గత దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ఇక్కడ ఏర్పాటు చేయించడం జరిగిందని ప్రస్తుతం మీ హయాంలో జిల్లా కోర్టు ఏర్పాటు చేయించాలని కోరారు. అదేవిధంగా ప్రస్తుతం న్యాయస్థాన భవన సముదాయాలు శిథిలావస్థకు చేరుకున్నాయని, నూతన భవన నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. దీనిపై ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య ఇప్పటికే రూ. 30 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలుపగా ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా న్యాయవాదులకు ఇంటి పట్టాలు మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకోవాలని త్వరగా సానుకూలంగా స్పందించారు. ముఖ్యంగా శిథిలావస్థకు చేరుకున్న న్యాయస్థాన భవన సముదాయాలకు ప్రత్యామ్నాయంగా పశుసంవర్ధక భవన సముదాయంలో న్యాయస్థానాల నిర్వహణకు చర్యలు తీసుకోవడం పట్లబార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్) నగర అధ్యక్షులుగా... చెరుకూరి రామాంజనేయులు

**ఏకగ్రీవ ఎంపికపై పలువురు సీనియర్ జర్నలిస్టుల హర్షం**

**ఎంపిక పట్ల రాష్ట్ర, జిల్లా కమిటీకి కృతజ్ఞతలు**

**ప్రజాభూమి, అనంతపురము**




జర్నలిజం వృత్తిలో గత 19 సంవత్సరాలుగా ఎనలేని సేవలు అందించిన చెరుకూరి రామాంజనేయులు ను జాప్ రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులు శుక్రవారం గుర్తించి జాప్ అసోసియేషన్ నిర్ణయం మేరకు నగర అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రెస్ క్లబ్ లో జాప్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపల్లి అనిల్ కుమార్ రెడ్డి, జాప్ జిల్లా అధ్యక్షుడు బండి భాస్కర్ రెడ్డి లు నూతనంగా ఎంపికైన రామాంజనేయులుకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు మాట్లాడుతూ అనంతనగరంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై శక్తివంచన లేకుండా పోరాటాలు చేస్తానని, నగర జర్నలిస్టు అభివృద్ధి కోసం, వారి సంక్షేమం కోసం రేయి పగలు పాటుపడతానని, జాప్ లో సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి జాప్ అసోసియేషన్ నుండి పూర్తి అండదండగా నిలిచి అన్ని విధాల అందుబాటులో ఉంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎక్కడైనా అన్యాయంగా జర్నలిస్టులపై దాడులు జరిగిన వారికి జాప్ ఎప్పుడూ అండదండగా ఉంటుందని తెలియజేస్తున్నాము. ప్రభుత్వం నుండి అందే ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అందెందుకు జాప్ తరఫున కృషి చేస్తామని తెలియజేస్తున్నాము. నగర అధ్యక్షునితో పాటు నగర ఉపాధ్యక్షుడిగా మల్లికార్జున, కార్యదర్శిగా కుంచపు భాస్కర్, సహాయ కార్యదర్శిగా ఎనుముల కుల్లాయప్ప, కోశాధికారిగా సీ. హరికృష్ణ లను ఎంపిక చేశారు

## కలుషిత అల్పాహారం తిని విద్యార్థులకు అస్వస్థత

**-పరామర్శించిన వైకాపా నేతలు**

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



హిందూపురం రూరల్ మండల పరిధిలోని మలుగూరు అంబేద్కర్ గురుకుల పాఠశాలలో శుక్రవారం అల్పాహారం తిన్న పదిమంది అస్వస్థతకు గురయ్యారు. ఉదయం ఇడ్లీ, కిచిడి, చట్నీ తిన్న విద్యార్థులకు గంటలోపే వాంతులు విరోచనాల తో అస్వస్థతకు గురయ్యారు. వెంటనే అస్వస్థతకు గురైన విద్యార్థులను చికిత్స నిమిత్తం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న హిందూపురం నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి విద్యార్థులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని సూచించారు. ఈ సందర్భంగా దీపికా మాట్లాడుతూ, పాఠశాలలో విద్యార్థులకు సరైన భోజనం, తాగడానికి శుద్ధమైన నీటిని అందించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని కోరారు. అదేవిధంగా వైకాపా మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి సైతం అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించారు. విద్యార్థులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించేలా చర్యలు తీసుకోవాలని వైద్యులను కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ తహసిల్దార్ అవార్డు అందుకున్న సౌజన్య లక్ష్మి.

**ప్రజా భూమి, లేపాక్షి :**



లేపాక్షి మండల తహసిల్దార్ సౌజన్య లక్ష్మి పుట్టపర్తి లో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత చేతులమీదుగా ఉత్తమ తహసిల్దార్ అవార్డును అందుకున్నారు. లేపాక్షి మండలంలో రెవెన్యూ సమస్యల పరిష్కారంలో సౌజన్య లక్ష్మి చూపిన చొరవ, పనితీరు ఆమెను ఉత్తమ తహసిల్దార్ ఎంపిక చేసేందుకు సహకరించింది. దీంతో ఆమె శుక్రవారం మంత్రి చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకుంది. ఉత్తమ తహసిల్దారుగా అవార్డును అందుకున్న సౌజన్య లక్ష్మి కి టిడిపి నేతలు జయప్ప, ఆనంద్ కుమార్, సిరి వరం క్రిష్టప్ప, తదితరులు అభినందనలు తెలిపారు.

## భాష్యం పాఠశాలలో రక్తదాన శిబిరం

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



హిందూపురం పట్టణంలోని భాష్యం ఆంగ్ల మాధ్యమ పాఠశాల ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రభుత్వ వైద్యశాల రక్త సేకరణ వాహనం ద్వారా రక్తాన్ని సేకరించారు. 20 మంది పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు రక్తదానం చేశారు. రక్తదానం చేయడం వల్ల ఎంతోమంది ప్రాణాలను తక్షణం కాపాడవచ్చని, లక్షలాది తలసీమియా వ్యాధితో చిన్నారులు చనిపోతున్నారని, వారిని కాపాడటం ప్రతి ఆరోగ్యవంతుల బాధ్యతని ఉపాధ్యాయులు తెలిపారు. అపోహలను విడనాడి 18 సంవత్సరాల నుండి 65 సంవత్సరాల వరకు ఆరోగ్యవంతులు రక్తదానం చేయవచ్చని, రక్తదానం చేద్దాం ప్రాణదాతలుగా మారుదాం, కుల మతాల అడ్డుగోడల్ని కూలుద్దామని సామాజిక సేవకుడు కల్లూరు ఉమర్ ఫరూఖ్ ఖాన్ పిలుపునిచ్చారు. అనంతరం రక్తదాతలకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని సీఈఓ అనిల్ కుమార్, జెడ్ ఈ ఓ రవివర్మ, ప్రిన్సిపాల్ అశోక్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## .సమాచార శాఖ ఉత్తమ పి.ఆర్.ఓగా సూర్యనారాయణరెడ్డి

**- ఉత్తమ టైపిస్ట్ గా కె.దామోదర్ రెడ్డి**

**- ఉత్తమ ఫోటోగ్రాఫర్ లుగా కె.కోటప్ప, కె.కిరణ్ బాబు**

**ప్రజాభూమి, అనంతపురము**



అనంతపురం సమాచా ర , పౌర సంబంధాల శాఖ(డీ.ఐ.పీ.ఆర్.ఓ)కార్యాలయంలో పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గా పనిచేస్తున్న వి.సూర్యనారాయణరెడ్డికి జిల్లాస్థాయి ఉత్తమ అవార్డు లభించింది. అలాగే డీ.ఐ.పీ.ఆర్.ఓ కార్యాలయంలో పనిచేస్తున్న టైపిస్ట్ కె.దామోదర్ రెడ్డి, ఫోటోగ్రాఫర్లు కె.కోటప్ప, కె.కిరణ్ బాబులకు కూడా ఉత్తమ అవార్డులు లభించాయి. అనంతపురం నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో శుక్రవారం నిర్వహించిన 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ చేతుల మీదుగా అవార్డులను వారు అందుకున్నారు. ఉత్తమ అవార్డులు అందుకోవడం పట్ల ఐ.అండ్.పీఆర్ డీ.ఐ.పీ.ఆర్.ఓ ఏ.బాలకొండయ్య, డిపిఆర్ఓ వెంకటరమణ, ఏపీఆర్ఓ ఫక్రుద్దీన్, తదితరులు పీఆర్ఓ, టైపిస్టు, ఫోటోగ్రాఫర్లను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలపగా, అందుకు డీ.ఐ.పీ.ఆర్.ఓ, డిపిఆర్ఓ, ఏపీఆర్వోలకు పీఆర్ఓ, టైపిస్టు, ఫోటోగ్రాఫర్లు కృతజ్ఞతలు తెలియజేశారు.

## గుడ్డం కోనేరు అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం

**రూ.1.50 కోట్ల అహుడా నిధులతో ఎమ్మెల్యే భూమిపూజ**

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



వినాయక చవితి సందర్భంగా హిందూపురం పట్టణంలో ఏర్పాటు చేసే భారీ వినాయక విగ్రహాల నిమజ్జనం చేసే గుడ్డం కోనేరు అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. ఇప్పటికే గుడ్డం కోనేరు అభివృద్ధి కోసం అహుడా సంస్థ రూ.1.50 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. సంబంధిత నిధులతో గుడ్డం కోనేరు అభివృద్ధి కోసం శుక్రవారం ఎమ్మెల్యే అహుడా చైర్మన్ వరుణ్ తో కలిసి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హిందూపురంలో ప్రతియేటా పెద్ద ఎత్తున నిర్వహించే వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం గుడ్డం కోనేరు ను అత్యాధునికంగా తీర్చిదిద్దునున్నట్లు తెలిపారు. కోనేరు చుట్టు ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతో పాటు విగ్రహాల నిమజ్జనానికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రహరీ తదితర నిర్మాణాలను చేపట్టడం జరుగుతుందన్నారు. అదేవిధంగా వినాయక విగ్రహాల ఊరేగింపు జరిగే గుడ్డం ప్రధాన రహదారిలో పెద్ద ఎత్తున లైటింగ్ సదుపాయాన్ని కూడా ఈ నిధులతో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వినాయకుడి ఆశీర్వాదాలతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు ఎమ్మెల్యే బాలకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



**పోలీస్ కమాండ్ కంట్రోల్ రూంను ప్రారంభించిన బాలయ్య**

హిందూపురంలో ఏర్పాటుచేసిన పోలీస్ కమాండ్ కంట్రోల్ గదిని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ శుక్రవారం ప్రారంభించారు. స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన భవన సముదాయంలో కమాండ్ కంట్రోల్ గదిని ప్రారంభించి అందులోని విషయాలను డిఎస్పి మహేష్ తో అడిగి తెలుసుకున్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు తదితర వివరాలను స్క్రీన్ ద్వారా డిఎస్పి ఎమ్మెల్యేకు వివరించారు. కమాండ్ కంట్రోల్ గది ఏర్పాటు చేయడం వల్ల నేరాలను అదుపు చేసేందుకు ఎంతో వీలుగా ఉంటుందని డి.ఎస్.పి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ స్టేషన్ల సిఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు నడిపిన ఎమ్మెల్యే బాలయ్య


**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



కూటమి ప్రభుత్వ ప్రతిష్టాత్మక హామీల్లో భాగంగా శుక్రవారం ఉచిత బస్సు ప్రయాణం శ్రీ శక్తి పథకాన్ని ప్రారంభించింది. హిందూపురంలో స్థానిక శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ జెండా ఊపి శ్రీ శక్తి పథకాన్ని ప్రారంభించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో ఎమ్మెల్యేకు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఆర్టీసీ డిఎం శ్రీకాంత్ తదితరులు స్వాగతం పలికారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే స్వయంగా డ్రైవర్ సీట్లు కూర్చుని స్టీరింగ్ పట్టుకుని బస్సు నడిపి మహిళల్లో ఉత్సాహం నింపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కింద ప్రభుత్వం నిర్దేశించిన జీరో టికెట్లను మహిళలకు అందించారు. ఆర్టీసీ బస్టాండ్ నుండి చౌడేశ్వరి కాలనీలో ఉన్న తన నివాసం వరకు ఎమ్మెల్యే స్వయంగా బస్సు నడుపుకుంటూ వెళ్లారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు, మహిళల్లో ఉత్సాహం గెలుపొంది జై బాలయ్య, జై జై బాలయ్య అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మహిళలు ప్రభుత్వం నిర్దేశించిన గుర్తింపు కార్డులను చూపించి జీరో టికెట్ ద్వారా రాష్ట్రంలోని ఏ ప్రాంతానికైనా ఉచిత ప్రయాణం చేయవచ్చున్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా శ్రీ శక్తి పథకాన్ని అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఆర్థిక అధికారులు, టిడిపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యూరియా అధిక ధరలను నియంత్రించండి - సిపిఐ

**ప్రజాభూమి, ముదిగుబ్బ**



ముదిగుబ్బలో ఎరువుల దుకాణదారులు సిండికేటై యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తూ అధిక ధరలకు అమ్ముతున్నారని మండల సిపిఐ కన్వీనర్ చల్లా శ్రీనివాసులు ఆరోపించారు. శుక్రవారం ఆయన పాత్రికేయలతో మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని అన్ని ఎరువుల దుకాణాల్లో యూరియా స్టాక్ ఉన్నా మూటపై రూ. 150 వరకు అదనంగా రైతులతో గుంజుతున్నారన్నారు. లేనిచో పురుగు మందులు కొనుగోలు చేయాలని శరత్ విధిస్తున్నట్లు రైతులు తెలుపుతున్నారని పేర్కొన్నారు. ఈ తంతు వ్యవసాయాధికారులకు తెలిసే జరుగుతోందని ఆరోపించారు. మండల వ్యాప్తంగా వ్యవసాయ బావులు, బోర్ల కింద వేరుశెనగ, మొక్కజొన్న, వివిధ రకాల కూరగాయలు సాగయాయని, ప్రస్తుతం వరి నాట్లు పడ్డాయని వీటికి యూరియా అవసరం ఏర్పడిందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని దుకాణదారులు రైతులతో దోచుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా గడ్డి రకాల మందులు గ్లైసిల్ తదితర ఇతరత్రా నిషేధిత మందులు యదేచ్ఛగా అమ్మడం జరుగుతుందన్నారు. అనుమతులు లేని చోట సైతం పలువురు దుకాణదారులు ఎరువులు నిషేధిత మందులు నిలువ ఉంచి సొమ్ము చేసుకుంటున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో గంగిరెడ్డిపల్లి నాయుడు, కిష్టప్ప, చిన్నప్ప, డాబా రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## లేపాక్షిలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా.

**ప్రజా భూమి, లేపాక్షి:**



మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో 79వ స్వాతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక రెవిన్యూ కార్యాలయం పై తహసిల్దార్ సౌజన్య లక్ష్మి, మండల పరిషత్ కార్యాలయం పై ఎంపీడీవో నరసింహమూర్తి, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ నరేంద్ర, ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ నాగరాజు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ మహమ్మద్ భాష, ఏపీ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ సుందరరాజు, జవహర్ నవోదయ విద్యాలయలో ప్రిన్సిపల్ నాగరాజు. కేజీబీవీ లో ప్రత్యేక అధికారి నీలిమ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో సంబంధిత హెడ్మాస్టర్లు మువ్వన్నెల జెండాలను ఎగురవేశారు.

## మండల వ్యాప్తంగా రెపరెపలాడిన మువెన్నెల జెండా


**ప్రజాభూమి, ముదిగుబ్బ**



ముదిగుబ్బ మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు పాఠశాలల్లో శుక్రవారం మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. 79వ స్వాతంత్ర వేడుకలు పురస్కరించుకొని తహశిల్దార్ కార్యాలయంలో నారాయణస్వామి, ముదిగుబ్బ యుపిఎస్, రూరల్ స్టేషన్లో సీఐలు, ప్రభుత్వ ఆసుపత్రిలో డా.రాజేంద్ర లు జాతీయ పథకాలు ఎగురవేశారు. అదేవిధంగా ప్రభుత్వ బాలుర పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాఘవ, కమిటీ చైర్మన్ జాతీయ జెండా ఎగురవేసి మాట్లాడారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ స్వాతంత్రం రావడానికి ఎందరో మహనీయులు ప్రాణత్యాగాలు సైతం లెక్కచేయకుండా పోరాడారని తెలుపుతూ వారి జీవిత చరిత్రను విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా లీగల్ క్లబ్ లోగోను పాఠశాల కమిటీ చైర్మన్ తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం తుమ్మల మనోహర్ విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి పాఠశాల మైదానం ప్రహరీ చుట్టూ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో కొలసాని చంద్ర, మల్లెల నారాయణస్వామి, నంద, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## 10 విద్యార్థినిలకు ప్రోత్సాహకాలు అందించిన ఎంపీపీ

**ప్రజాభూమి, ముదిగుబ్బ**



ప్రభుత్వ బాలికల పాఠశాలలో 10వ తరగతి నందు ప్రతిభ కనబరిచిన ముగ్గురికి ముదిగుబ్బ ఎంపీపీ గొడ్డుమర్రి ఆదినారాయణ నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. స్వతంత్ర వేడుకల్లో భాగంగా స్థానిక బాలికల ఉన్నత పాఠశాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హెచ్ఎం రమాదేవి తో కలిసి ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం విద్యార్థినీలకు పది అంశాలపై సందేశమిస్తూ మనకు స్వతంత్రం సిద్ధించడానికి కారకులైన జాతీయ నాయకులను పేరుపేరునా కొనియాడుతూ వారు మనకు అందించిన స్వేచ్ఛను వృధా చేయకుండా ప్రతి ఒక్కరు దేశభక్తితో ఏదో ఒక లక్ష్యం నిర్దేశించుకుని పోరాడాలని సూచించారు. అంతకుమునుపు ముదిగుబ్బ మండల పరిషత్ కార్యాలయం పై ఎంపీపీ ఆదినారాయణ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా పదిలో రాణించిన ఎస్.శివానికి మొదటి బహుమతిగా రూ.10 వేలు, రెండవ బహుమతిగా పి.నవిత కి రూ.8 వేలు, మూడో బహుమతిగా వి.మమతాకు రూ.5 వేలు నగదును అందజేశారు. పాఠశాలలో నెలకొన్న తాగునీటి ఎద్దడి గూర్చి గతంలో అధ్యాపక బృందం ఎంపీపీ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే నీటి సౌకర్యం కల్పించి ప్రారంభించారు.

## వి.ఆర్ పురంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మండలంలోని గ్రామ గ్రామాన, వాడవాడల, ప్రభుత్వ కార్యాలయాల్లోను, ప్రైవేటు కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలోను, 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను మండల ప్రజలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ సరస్వతి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ కారం లక్ష్మీ, అటవీ శాఖ కార్యాలయం వద్ద ఎఫ్ఆర్ఓ ఎస్ రామకృష్ణ, వెలుగు కార్యాలయం వద్ద ఎంఎంఎస్ సభ్యురాలు పాయం లక్ష్మీ, ఏ ఎస్ డి ఎస్ సంస్థ వద్ద వి గాంధీబాబు, రేఖపల్లి సచివాలయం వద్ద సర్పంచ్ పూనెం సరోజిని జాతీయ జెండాలను ఎగురవేసి స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరిపారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం ఆయా కార్యాలయాలు పాఠశాలలు వద్ద విద్యార్థులకు స్థానిక ప్రజలకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, ఎంపీటీసీ పూణెం ప్రదీప్ కుమార్, పాయం రామారావు, గొంది చంద్రయ్య, పులి సంతోష్ కుమార్, తదితర ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలో గాంధీబాబుకు ఉత్తమ సేవ అవార్డు

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఏజెన్సీ డివిజన్ తరఫున ఏ ఎస్ డి ఎస్ సంస్థ డైరెక్టర్, ఉండవల్లి గాంధిబాబుని ఐ.టి.డి.ఏ. చింతురు ప్రాజెక్ట్ ఆఫీసర్ అపూర్వ భరత్ ప్రశంసపత్రంతో ఆయనను శుక్రవారం సత్కరించారు. గత 40 సంవత్సరాలుగా ఏజెన్సీ డివిజన్ పరిధిలో ప్రకృతి వైపరీత్యాల నివారణ, ప్రభావిత ప్రాంతాలలో ఉపశమన చర్యల సమర్థవంతమైన అమలు, ప్రాంతీయ సాంప్రదాయ వ్యవసాయం అభివృద్ధి, పరిరక్షణలో నిరంతర కృషి చేసి, ప్రజల జీవనోపాధి మెరుగుదలకు అహర్నిశలు శ్రమించిన ఏ ఎస్ డి ఎస్ సంస్థ అధినేత ఉండవల్లి గాందిబాబు, తన నిబద్ధత, క్రమశిక్షణ, ప్రణాళికా దూరదృష్టి, సమాజ శ్రేయస్సు పట్ల చూపిన అంకితభావంతో ఈ విశేష గౌరవాన్ని సంపాదించుకున్నారు.

## త్రివర్ణ పతకం అలంకరణతో శ్రీ వేణుగోపాలస్వామి

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని దైవభక్తి దేశభక్తి పెంపొందించే సదుద్దేశంతో పిఠాపురం రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయాన్ని అర్చకులు విజయ జనార్ధనాచార్యులు వినూత్నంగా త్రివర్ణ పతకం అలంకరణతో ఆకర్షణీయంగా అలంకరించారు. దైవభక్తిని దేశభక్తిని చాటుకుంటూ ప్రజలకు భక్తులకు 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ స్వామికి త్రివర్ణ రంగులతో భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. ఈ సందర్భంగా అర్చకులు విజయ జనార్ధనాచార్యులు మాట్లాడుతూ భారత దేశ సంరక్షణ కోసం సైనికులు అహర్నిశలు శ్రమిస్తూ ఉంటారని వాళ్లకు కూడా దేవుడు ఆశీస్సులు అందేలా త్రివర్ణ పతాకాలతో అలంకరించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి నున్న శ్రీరాములు,శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ భక్త ప్రహ్లాద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జండా ఎగురవేసిన చైర్మన్ బురక కన్నా రావు

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మండలంలోని రేఖపల్లి పంచాయితీ అన్నవరం గ్రామంలో 79వ స్వతంత్ర దినోత్సవ నాడు అన్నవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చైర్మన్ బురక కన్నా రావు చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరణ చేయటం జరిగింది. అలాగే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చైర్మన్ బురక కన్నా రావు మాట్లాడుతు దేశ స్వతంత్రం కోసం, మాతృభూమి కోసం, ప్రాణాలను త్యాగం చేసిన మహానుభావుల త్యాగాలను స్మరించుకుంటూ మన పాఠశాల విద్యార్థులందరూ కూడా మంచిగా చదివి మంచి మార్కులు తెచ్చిన రోజున స్కూల్ కి మంచి పేరుతో పాటు మీ అమ్మ నాన్నకు మంచి గుర్తింపు ఉంటుందనీ అన్నారు. అలాగే స్కూల్ స్టూడెంట్స్, టీచర్ గ్రామస్తుల అందరి తరుపు నుండి దేశ ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో టీచర్ నాగమణి మేడం, వైస్ చైర్మన్ గాలి వెంకటలక్ష్మి, పీసా కమిటీ చైర్మన్ సోడే దినేష, అంగన్వాడి టీచర్స్ శైలజ, పుష్పవతి, కృష్ణవేణి, హెల్త్ వర్కర్స్ నూతన, బురక రమేష్, పద్మం, మడకం సుబ్బరావు, కబ్బడి భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అబ్దుల్ కలాం స్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



79వ భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం అబ్దుల్ కలాం స్కూల్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జాతీయ పతాకాన్ని స్కూల్ కరస్పాండెంట్ యం. డి. సాదత్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహాత్మాగాంధీ, నెహ్రూ, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు, చంద్రశేఖర్ ఆజాద్, సుభాష్ చంద్రబోస్ వంటి వారి త్యాగాలను గుర్తుచేశారు. మరొక వసంతంలోకి అడుగుపెట్టినట్లయితే 8 దశాబ్దాలు అవుతుందని. 8 దశాబ్దాల కాలంలో మన దేశం ప్రపంచ చిత్రపటంలో సమున్నత స్థానానికి చేరుకుందని, నేడు అగ్రరాజ్యాలతో పోటీపడుతూ మన దేశం ఒక ఆర్థిక శక్తిగా ఎదిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ యం. రామలక్ష్మి, రమ్య, లహరి, మీనా, అశ్విని, దుర్గా భవాని, సుధా రాణి, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆఫీస్ నందు జాతీయ పతాకం ఎగరేసిన మర్రెడ్డి శ్రీనివాస్

ప్రజాభూమి ప్రతినిధి,పిఠాపురం




కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో మంగవరపేటలో జనసేన పార్టీ ఆఫీసులో 79 వచనం వేడుకల్లో జాతీయ పథకం ఎగరేసిన మర్రెడ్డి శ్రీనివాస్ అనంతరం మాట్లాడుతూ సమరయోధుల పోరాట బలం అమర వీరుల త్యాగఫలం బ్రిటీష్ పాలకులపై తిరుగులేని విజయం మన స్వాతంత్ర్య దినోత్సవం. సామ్రాజ్యవాదుల సంకెళ్లు తెంచుకుని భరతజాతి విముక్తి పొందిన చరిత్రాత్మకమైన రోజు. అందరికీ 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జనసైనికులు వీర మహిళలు పాల్గొని జయప్రదం చేశారు.

## మహిళా సంక్షేమం,భద్రతకు ప్రాధాన్యత

స్త్రీ శక్తి- ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించిన మంత్రి సుభాష్,

ప్రజాభూమి,రామచంద్రపురం.

రాష్ట్రంలో మహిళల భద్రత, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీలను తూ చా తప్పకుండా అమలు చేస్తు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురంలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రవేశం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ ఆర్టీసీ బస్సులో ఎక్కి మహిళా మణులతో ముచ్చటించారు. వారితో ప్రయాణం చేస్తూ కూటమి ప్రభుత్వ పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మంత్రి సుభాష్ తో మాట్లాడుతూ మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం పట్ల కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మాట ఇచ్చాం నిలబెట్టుకున్నాం ఇది సీఎం చంద్రబాబుకే సాధ్యం అని మంత్రి వెల్లడించారు. ఇప్పటికే పింఛన్ల పెంపు, దీపం పథకం కింద ఉచిత సిలిండర్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను విజయవంతంగా అమలు చేసామని గుర్తు చేశారు. మహిళా భద్రతకు, వారి సంక్షేమానికి బడ్జెట్లో రూ.4,332 కోట్లు కేటాయించి మహిళా లోకం పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్త శుద్ధిని వెల్లడి చేశామన్నారు. అలాగే 16,437 డీఎస్సీ నియామకాలు ఈ నెలాఖరుకు పూర్తి చేస్తామని, రాష్ట్రంలో 1.50 లక్షల మంది మహిళలకు కుట్టుమిషన్ల శిక్షణ మరియు పంపిణీ చేపట్టామన్నారు. మరో 1.43 లక్షల మంది మహిళలకు రూ.1876 కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు ఇచ్చి వారి ఆర్థిక పరి పుష్టికి చేయూత అందించామన్నారు. ప్రత్యేకంగా మహిళలకు ఉపాధి కల్పించేందుకు 24 సంస్థలతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. గత వైసీపీ వల్ల ప్రజలకు కునుకు లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసామని గుర్తు చేశారు. అలాగే రాష్ట్రంలో 204 అన్నా క్యాంటీన్ల ద్వారా 5.16 కోట్ల మందికి రూ.5 రూపాయలకే కడుపునిండా అన్నం పెడుతున్నామన్నారు. స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకానికి ఏడాదికి రూ.1,942 ఓట్లు వెచ్చించామన్నారు. ఆధార్,ఓటర్ ఐడి, రేషన్ కార్డ్ ఇలా.. గుర్తింపు కార్డు చూపించి



ఉచితంగా ప్రయాణించ వచ్చని తెలిపారు. మహిళలతో పాటు ట్రాన్స్ జెండర్స్ కూడా ఈ పథకం ఉపయోగించుకోవచ్చు నన్నారు. పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్ ప్రెస్, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రవేశం కల్పిస్తున్నామన్నారు . 11,442 బస్సులుంటే వాటిలో 8458 బస్సులు మహిళలకు ఉచితంగా అవకాశం కల్పించామన్నారు. సుమారు 74 శాతం బస్సులు ఈ పథకం కింద ఉపయోగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల, రామచంద్రపురం డిపో మేనేజర్ భాస్కరరావు, సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రవికుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, మహిళా నాయకులు జాస్తి విజయలక్ష్మి, వయిట్ల గజలక్ష్మి, బళ్లా లక్ష్మి, విజయలక్ష్మి, అధిక సంఖ్యలో మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళల ప్రయానికి వరం స్త్రీ శక్తి పథకం

ఎమ్మెల్యే ఆనందరావు

ప్రజాభూమి అమలాపురం



స్త్రీ శక్తి పథకం మహిళల ప్రయాణానికి ఒక వరంగా మారిందని స్థానిక శాస నసభ్యులు అయితా బత్తుల ఆనందరావు అన్నారు. శుక్ర వారం రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు కల్పించిన స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత ప్రయాణం సౌకర్యం బస్ కు శాసనస భ్యులు జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ డిఆర్ఓ కె మాధవితో కలసి శుక్రవారం అమలాపురం ఆర్టీసీ డిపో నందు ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనస భ్యులుమాట్లా డుతూ జిల్లావ్యాప్తంగా మహిళలకు స్త్రీ శక్తి వర్తి స్తుందన్నారు, మహిళా అభ్యుదయానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు ప్రతి నెలా మహిళలకు ప్రయాణ సొమ్ము ఆదా అవుతుంద న్నారు ఈ పథక భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందన్నా రు.ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్, ఎక్స్ ప్రెస్ వంటి ఐదు కేటగిరీలకు చెందిన బస్సుల్లో. ఆధార్, రేషన్ కార్డు, ఓటర్ ఐడీల లో ఏదో ఒకటి చూపించి కండక్టర్ జారీ చేసే జీరో ఫేర్ టికెట్ తో ప్రయాణించవచ్చు నన్నారు స్త్రీ శక్తి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు ఏపీ ఎస్ఆర్టీసీ యాజమాన్యం చర్యలు చేపట్టిందన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న బస్సులతో మొదలు పెట్టి, అవసరం మేరకు భవిష్య త్తులో కొత్త బస్సులు సమకూర్చుకోనున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలి పారన్నారు. జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా మెలకువలు పాటించాలనీ ఆర్టీసీ అధికారులకు సూచిం చారు. నాన్ స్టాప్ సూపర్ లగ్జరీ, ఏసీ బస్సులు, ఘాట్ రోడ్లలో తిరిగే బస్ సర్వీసు ల్లో ఉచిత ప్రయాణం వర్తించదన్నారు.ప్రయాణి కులకు ఏ విధమైన ఇబ్బం దులు కలగకుండా చర్యలు తీసుకోవాలని,అధికారులు సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని సూచిం చారు. తల్లికి వందనం దీపం 2 తరువాత మహి ళలకు మూడవ పథకం స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం అన్నారు మహిళా ప్రయాణి కుల పట్ల సంస్థ ఉద్యోగులు మర్యాదపూర్వకంగా నడు చుకోవాలన్నారు. డిపో మేనేజర్ సత్యనారాయణ మూర్తి గుర్తింపు కార్డు చూపిన వెంటనే జీరో ఫేయిర్ టిక్కెట్టును అడ గాలని చార్జీ లేదని, ఉచి తంగా ప్రయాణించవచ్చు నన్నారు ఎక్కడా ఏవిధమై న ఫిర్యాదులు రాకూడదని స్పష్టం చేశారు. ట్రాఫిక్ సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ఏ ఆటంకం లేకుండా చూడా లన్నారు. ఈ పథకం వలన ప్రభుత్వానికి, ఆర్టీసీకి మం చి పేరు వచ్చేలా అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కొత్త మాధవి, నాయకులు మెట్ల రమణబాబు కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## మోడరన్ విద్యాసంస్థలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి,రామచంద్రపురం.




రామచంద్రపురం మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మోడరన్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విభిన్న సంస్కృతి,సంప్రదాయాల సమ్మేళనం మన భారతదేశమని, భిన్నత్వంలో ఏకత్వం కలిగిన ఏకైక దేశం అని కొనియాడారు. జాతీయ సమైక్యతే మన దేశ బలమని పేర్కొన్నారు. యువత దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో భారతదేశం సూపర్ పవర్ గా అవతరించడం తథ్యమన్నారు. అకాడమిక్ డైరెక్టర్ ఆర్.ఉమాదేవి, ఇంటర్మీడియట్ ప్రిన్సిపాల్ సి.హెచ్.రాజేష్, వైస్ ప్రిన్సిపాల్ పి.ఎస్. ప్రకాష్, అకడమిక్ అడ్వైజర్ సి. హెచ్. శ్రీనివాస్, మోడరన్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు
.

## సెయింట్ మేరీస్ చైతన్య విద్యాసంస్థలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు


ప్రజాభూమి,రామచంద్రపురం.




రామచంద్రపురం మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సెయింట్ మేరీస్ చైతన్య విద్యాసంస్థ అధినేత లంకా కేరి చిట్టిబాబు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం కరస్పాండెంట్ లంక విజయ్ మాట్లాడుతూ విభిన్న సంస్కృతి,సంప్రదాయాల సమ్మేళనం మన భారతదేశమని, భిన్నత్వంలో ఏకత్వం కలిగిన ఏకైక దేశం అని కొనియాడారు. జాతీయ సమైక్యతే మన దేశ బలమని పేర్కొన్నారు. యువత దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. అనంతరం వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో సెయింట్ మేరీ చైతన్య హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సుజాత కుమారి, ప్రైమరీ ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ భారతి, బేబీ రాణి,రత్న మాధురి, సురేందర్, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.ద

## జిల్లా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న హౌసింగ్ ఏఈ శ్రీ నివాస్.

ప్రజాభూమి,కాజులూరు.



79 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా కాజులూరు మండలంలో హౌసింగ్ ఏఈ గా పని చేస్తున్న పి. శ్రీనివాస్ కి జిల్లా ఉత్తమ సేవా పురస్కారం దక్కింది. దీంతో కాకినాడ నందు శుక్రవారం జరిగిన స్వతంత్ర వేడుకల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, చేతులు మీదుగా ఉత్తమ సేవా పురస్కార, ప్రశంసా పత్రాన్ని శ్రీ నివాస్ అందుకున్నారు. విధి నిర్వహణలో శ్రీనివాస హౌసింగ్ లబ్ధిదారులకు చేసిన సేవలకు గాను గుర్తింపుగా ఈ పురస్కారం లభించింది. తన కృషికి ,మండలంలో ప్రజలు సహకారం కారణంగానే ఈ పురస్కారం పొందానని తెలుపుతూ, శ్రీ నివాస్ అందరికీ ఈసందర్భంగా కృతజ్ఞతలుతెలియజేసారు.

## భాష్యం పాఠశాలలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి, పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం వైయస్సార్ గార్డెన్స్ భాష్యం పాఠశాల నందు 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ సైనిక అధికారి సుబేదార్ జవ్వాది ఈశ్వరుడు విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయన పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి చక్కని ప్రసంగాని ఇచ్చారు. దేశభక్తి గురించి అలాగే దేశం పట్ల మనం బాధ్యతగా నిర్వహించాల్సిన కర్తవ్యాల గురించి చక్కగా వివరించారు. ప్రిన్సిపల్ పోలుపర్తి వేణు మాట్లాడుతూ భారతదేశము యొక్క గొప్పతనాన్ని స్వాతంత్ర సమరయోధులు యొక్క త్యాగ ఫలాలను విద్యార్థులకు వివరించారు ప్రైమరీ హెచ్ఎం అరుణ,భాష్యం విద్యాసంస్థల జడ్సిఓ బి.సునీత విచ్చేసి స్వతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి పుష్పాలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు వివిధ స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో వచ్చి అందరిని అలరించారు. దేశభక్తి గీతాలు ఆలపించి నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ ఆట పోటీలలో విజేతలైన చిన్నారులకు ముఖ్య అతిథి జవ్వాది ఈశ్వరుడు చేతుల మీదుగా అలాగే జెడ్సిఓ బి.సునీత చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి విద్యార్థిని విద్యార్థులు,తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, అందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## హాసన్ బాధ చేనేత సహకార సంఘంలో ఘనంగా స్వతంత్ర వేడుకలు.



### సహకార సంఘంలో ఘనంగా స్వతంత్ర వేడుకలు

### చేనేత మిత్ర వరదరాజులకు సత్కారం.

ప్రజాభూమి ,రామచంద్రపురం.

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు హసన్ బాధా చేనేత సహకార సంఘం లో ఘనంగా జరిగాయి. వేడుకలకు ముఖ్య అతిథిగా కో–ఆపరేటివ్ సీనియర్ ఆడిటర్ జల్దాని అప్పారావు పాల్గొన్నారు. చేనేత కార్మికులు విద్యార్థులు పాల్గొన్నారు. తొలుత దివంగత చేనేత నాయకులు "చేనేత బంధు" విరూపాక్షం కాంస్య విగ్రహానికి పూలమాలతో ప్రారంభమై నది. ముఖ్యఅతిథిగా వచ్చిన కో–ఆపరేటివ్ ఆడిటర్ అప్పారావు పతాకావిష్కరణ చేయగా సంఘ సభ్యులు విద్యార్థుల హర్షధ్వానాల మధ్య భారత్ మాతాకీ జై, వందేమాతరం నినాదాలతో ఒరెత్తించారు. విద్యార్థులు జాతీయ గీతాలు పాడారు, పిల్లలకు మిఠాయి పంచారు. తదుపరి సభలో హసన్ బాధ చేనేత సహకార సంఘం గురించి ఆడిటర్ అప్పారావు వివరించడం జరిగింది. ఇలాంటి సంఘాలు జిల్లాలో అరుదుగా ఉంటాయని అప్పారావు కొనియాడారు. తదుపరి బండారు లంక వాస్తవ్యులు పుత్సల వరదరాజులు కు సంఘ సభ్యులచే ఘనంగా సన్మానించబడి "చేనేత మిత్ర" బిరుదుతో సత్కరించారు. మాజీ చైర్మన్ సత్య ప్రకాష్ మాట్లాడుతూ చేనేతలలో నాయకత్వాన్ని పెంపొందించడానికి మాజీ అధ్యక్షులు విరూపాక్షం పేరుతో ప్రతి ఏటా ఆయన జయంతి ని పురస్కరించుకొని ఒకరికి చేనేత మిత్రతో సత్కరించడం జరుగుతుందని చేనేతలలో నాయకత్వం చాలా పెరగవలసి ఉందని సత్య ప్రకాష్ అభిప్రాయపడ్డారు .సన్మాని గ్రహిత వరదరాజులు మాట్లాడుతూ విరూపాక్షం గారు లేని లోటు ఇప్పుడు చేనేతలో చాలా స్పష్టంగా కనబడుతుందని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం మన బాధ్యతగా పెట్టుకున్నందుకు కమిటీని వరదరాజులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘ మేనేజర్ ధనరాజు ,బట్ట శ్రీను, గంగాధరం, శ్రీనివాసరావు ,సూరన్న, వెంకటేశ్వరరావు నమశ్శివాయ, వివిఎస్ త్రీమూర్తులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కాజులూరు మండలంలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

ప్రజాభూమి కాజులూరు.



79వ స్వాతంత్ర దినోత్సవం పరిష్కరించుకుని కాజులూరు మండల పరిధిలో ప్రభుత్వ ,ప్రభుత్వేతర కార్యాలయాల్లో ఆయాచోట్ల త్రివర్ణ పథకాన్ని ఎగరవేసే స్వాతంత్ర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో పేరెంట్స్ కమిటీ చైర్మన్లు, పిఎసిఎస్ కార్యాలయాల్లో వద్ద



ఇటివల నూతనంగా నియమించిన చైర్ పర్సన్లు, గ్రామ సచివాలయాల వద్ద ఆయా గ్రామాల సర్పంచులు, జాతీయ జెండాను ఎగరవేశారు. అలాగే ఎంపీడీవో ,తాసిల్దార్ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎగరవేసి ఘనంగా స్వాతంత్ర వేడుకలు జరుపుకున్నారు. అదేవిదంగి గొల్లపాలెం పోలీస్ స్టేషన్ వద్ద జాతీయ పథకం ఎగరేసి ఘనంగా నిర్వహించారు. మండలపరిధిలో మొత్తం మీద స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకుని ఆయా చోట్ల స్వాతంత్ర వేడుకలను అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నేతలు తదితరులు ఘనంగా జరుపుకున్నారు . ఈ సందర్భంగా కోలంకలో వింగ్స్ స్కూల్ వద్ద జనసేన మండల పార్టీ అధ్యక్షులు బొండా వెంకన్న, పిఎసిఎస్ కార్యాలయం వద్ద చైర్ పర్సన్ బొండా వెంకట నరసింహా నాయుడు, జగన్నాధగిరి పిఎసిఎస్ వద్ద కొండమూరు సత్యనారాయణ, కాజులూరు పిఎసిఎస్ వద్ద యాళ్ళ వెంకటరమణ, ఆయా చోట్ల జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసి స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

## స్వతంత్ర దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు కేస్ వరకు కృష్ణ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంల 79వ స్వతంత్ర దినోత్సవం వేడుకల్లోఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మండల అర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ రామారావు మరియు వాసవి క్లబ్ కపుల్స్ ప్రెసిడెంట్ కె గుప్తాగారు 79 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రామకృష్ణ కళ్యాణ మండపం నందు జెండా వందనం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ,అర్యవైశ్యనాయకులు, మండలం సంఘం సభ్యులు, వాసవి క్లబ్ సబ్యులు పాల్గొన్నారు..

# సమష్టి కృషితో జిల్లాను నెం.1గా నిలుపుదాం

- స్వర్ణాంధ్ర ఆశయాలకు అనుగుణంగా అడుగులేద్దాం
- జిల్లా ప్రజలందరికీ 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యాలని.. స్వర్ణాంధ్ర దార్శనికతకు అనుగుణంగా అడుగులేస్తూ జిల్లాను అభివృద్ధి, సంక్షేమంలో నెం.1గా నిలిపేందుకు సమష్టిగా అడుగులేద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పేర్కొన్నారు.79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కలెక్టర్ లక్ష్మీశ జిల్లా ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల ధైర్యం, త్యాగాలను స్మరించుకుంటూ ముందడుగు వేస్తూ జిల్లా, రాష్ట్రం, దేశ ప్రగతికి కృషిచేద్దామని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర కలను సాకారం చేయాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం పీ4 అనే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారంచుట్టిందని.. ఈ కార్యక్రమం అమలుతో పాటు జిల్లాలో 18.5 శాతం వార్షిక వృద్ధి లక్ష్యాల సాధనకు విస్తృత ప్రజా భాగస్వామ్యంతో పనిచేయాల్సిన అవసరముందన్నారు. ఆరోగ్య ఆంధ్ర సాకారానికి నిర్వహించిన యోగాంధ్రలో జిల్లాను ముందు వరుసలో నిలిపామని.. ఇదే స్ఫూర్తితో అన్ని విధాలా ప్రగతికి చేయిచేయి కలపాల్సిన అవసరముందన్నారు. జిల్లా, నియోజకవర్గాల దార్శనిక ప్రణాళికల అమల్లో మెరుగైన ఫలితాలు సాధించడం ద్వారా జిల్లా జీడీడీపీ, తలసరి ఆదాయ లక్ష్యాలను చేరుకోవచ్చని.. ఈ విషయాన్ని గుర్తెరిగి అధికారులు నిబద్ధతతో పనిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.వేడుకల్లో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రి పై స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ



ఎందరో త్యాగధనుల పోరాటం వలన భారతదేశ ప్రజలంతా స్వాతంత్రఫలాలు అనుభవిస్తున్నామని, వారి త్యాగ నిరతి, పోరాటపటిమ భావి తరాలకు తెలియజెప్పాలని దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వి. కె. శీనా నాయక్ అన్నారు.ఇంద్రకీలాద్రి పై శుక్రవారం ఉదయం భారత స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన ప్రసంగించారు.మొదటగా వేద పండితులు, అర్చకులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమములు జరుగగా, అనంతరం జెండా పతాక ఆవిష్కరణ, భద్రతా బలగాల వందన స్వీకరణ జరిగింది.అనంతరం భక్తులకు ఉచిత ప్రసాదం వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం స్థానాచార్య శివ ప్రసాద్ శర్మ, అసిస్టెంట్ కమిషనర్ సి హెచ్. రంగారావు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ బి. వెంకటరెడ్డి, పి. చంద్రశేఖర్, ఎన్. రమేష్ బాబు, డాక్టర్ కె. గంగాధర్, ఎం. ఎస్. ఎల్ శ్రీనివాస్,

# జగన్మాతకు బంగారు హారం సమర్పణ

ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ



ఇంద్రకీలాద్రి పై కొలువైన జగన్మాత శ్రీ కనకదుర్గమ్మ వారికి భక్తులు బంగారు హారం సమర్పించారు.వడ్లమూడి కు చెందిన వి. శ్రవణ్ కుమార్ కుటుంబంతో విచ్చేసి 82 గ్రాముల బరువు గల బంగారు లక్ష్మి హారం ˇమర్పించారు.భక్తుని కుటుంబంనకు అమ్మవారి దర్శనం,వేద ఆశీర్వచనం అయిన అనంతరం ప్రసాదం అందజేసారు.

# ఎందరో భరతమాత ముద్దు బిడ్డలకు వందనం అభివందనం

ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ



79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా.పశ్చిమ నియోజకవర్గం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరించి అనంతరం మిఠాయిలు పంచిపెట్టడం జరిగింది .ఈ కార్యక్రమంలో 52 వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వర చంటి, బుద్దా వెంకన్న మనవడు కాంగ్రేగుల జయదేవ్, గణపా రాము 52 వ డివిజన్ ప్రెసిడెంట్ ఈగల సాంబ, గుండు సుధాకర్, గా దుర్గారావు, దుర్గారావు, శ్రీనివాసరావు, రమేష్, అక్బర్, రాజగిరి అశోక్, నాగేశ్వరావు బోకం సత్తిబాబు, జూటూరీ హరికృష్ణ, వీరేంద్ర, తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా మాజీ మంత్రి వెలంపల్లి జన్మదిన వేడుకలు

**చిరు వ్యాపారస్తులకు తోపుడు బండ్లు, ఇస్త్రీ బండిని, మహిళలకు చీరలు, పండ్లు పంపిణీ చేసిన మాజీ మంత్రి వెలంపల్లి**

ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ



విజయవాడ పశ్చిమ వైసిపి కార్యాలయం నందు శుక్రవారం నాడు వైసిపి శ్రేణులు, వెలంపల్లి శ్రీనివాసరావు అభిమానుల ఆధ్వర్యంలో మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో మాజీ మంత్రి జోగి రమేష్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, వైసిపి శ్రేణులతో కలిసి మాజీ మంత్రి వెలంపల్లి కేక్ కట్ చేసారు అనంతరం మాజీ మంత్రి వెలంపల్లి జన్మదినం సందర్భంగా చిచ్చా బ్రధర్స్, బాషి ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తోపుడు బండ్లను, ఇస్త్రీ బండిని చిరు వ్యాపారస్తులకు పంపిణి చేసారు, 50వ డివిజన్ ఇంచార్జ్ బంక విజయ ఆధ్వర్యంలో పేద మహిళలకు చీరలు, పండ్లు పంపిని చేశారు. వైసిపి నాయకుల, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని మాజి మంత్రి వెలంపల్లికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి మాట్లాడుతూ నా జన్మదినం సందర్భంగా సన్నిహితులు, స్నేహితులు, సోదరులు పార్టీ, నాయకులందరు కలిసి జన్మదిన వేడుకలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. 2009లో అయన రాజకీయాలలోకి వచ్చారని, ప్రజా జీవితం ప్రారంభించినప్పటి నుంచి అధికారం ఉన్న లేకపోయిన ప్రజల మధ్యన ఉంటున్నట్లు తెలిపారు. ప్రజలందరికి మంచి జరగాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో పశ్చిమ వైసిపి కార్పొరేటర్లు బండి పుణ్యశీల రాజ్ కుమార్ లు, బలసాని మణెమ్మ, మండేపూడి చటర్జీ, యరడ్ల ఆంజనేయ రెడ్డి, షేక్ ఇర్ఫాన్, బాపతి కోటి రెడ్డి, గోదావరి గంగ బాబు, శిరంశెట్టి పూర్ణచంద్రరావు, యలకల చలపతిరావు, వైసిపి నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**ప్రజాభూమి ప్రతినిధి, హిందూపురం**



స్వాతంత్ర దినోత్సవ%శీ% ను పురస్కరించుకొని అమరావపురం మండలం బుల్లెన పల్లి ప్రాథమిక పాఠశాల లో ఘనంగా వేడుకలు జరిగాయి. ఉపాధ్యాయులు సుధాకర్ ఆధ్వర్య%శీ%లో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. బుల్లెనపల్లి గ్రామస్థులు ఎంతో ఉత్సహంగా పాల్గొన్నారు.

# షేక్ హిమావలి ఆధ్వర్యంలో పంద్రాగస్టు వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ




వైయస్సార్ కాలనీ మజీద్ ఏ ఇయాలో ముత్తవల్లి షేకీమావళి.ఆధ్వర్యంలోఈరోజు ఆగస్టు 15 వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ముతవల్లి షేక్ హిమావళి మాట్లాడుతూ మస్జిద్లో హిందూ ,ముస్లిం ,క్రైస్తవులు ,సిక్కులు పార్సిస్, అందరూ అన్నదమ్ముల వలె కలిసిమెలిసి ఉండాలని ప్రత్యేక దువా చేయడం జరిగింది అంతేకాకుండా కులమతాలకు చిచ్చులు పెట్టే ఈ రాజకీయ నాయకుల కుట్రల్లో కుతంత్రాలలో భాగస్వాములు అవ్వకండి అని ఈ సృష్టి ఉన్నంతవరకు మనమందరం అన్నదమ్ముల వలె కలిసి బతుకుదామని నిజంగా మళ్లీ పోరాటాలు చేయాల్సి వస్తే స్వాతంత్రం కోసం ఏ రకంగా అయితే కులమతాలకు అతీతంగా అందరం కలిసి పోరాడేమో అదే తరహాలో పోరాటం చేయడానికి ఏమాత్రం వెనకాడ బోమని అన్నారు ప్రపంచం నలుమూలలా ఉన్నటువంటి హిందూ, ముస్లిం , క్రైస్తవులు సిక్కులు పార్సిస్ సోదరులందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు అందరికీ మిఠాయిలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పిల్లలు పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ప్రతి ఒక్క భారతీయుడు దేశ భక్తి కలిగి ఉండాలి

**- సీఐ టి. నరసింహులు**

**ప్రజాభూమి, వేంపల్లె**



ప్రతి ఒక్క భారతీయుడు దేశ భక్తి కలిగి ఉండాలని సీఐ టి. నరసింహులు తెలిపారు. మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి మహనీయుల త్యాగాల పోరాట ఫలితమే స్వాతంత్ర్య దినోత్సవం అని సీఐ నరసింహులు తెలిపారు. శుక్రవారం 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆయన పట్టణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ లో తన సిబ్బందితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1947 ఆగష్టు 15 న బ్రిటిష్ పాలన నుండి భారత దేశానికి విముక్తి లభించిందని అన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్యం అంటే కేవలం స్వేచ్ఛ మాత్రమే కాదని, దానికి తోడు బాధ్యత కూడా ఉండాలని అన్నారు. మన హక్కులతో పాటు ఇతరుల హక్కులను కూడా గౌరవించాలని అన్నారు. అనంతరం ఎస్సై. తిరుపాల్ నాయక్ మాట్లాడుతూ 1947 ఆగస్టు 15వ తేదీన బ్రిటిషుల బానిస సంకెళ్ల నుంచి భారతీయులు విముక్తి పొందిన రోజు అని తెలిపారు. ప్రతి ఒక్క భారతీయుడు దేశ భక్తి కలిగి ఉండి స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాలని అన్నారు. ఎంతోమంది భారతీయుల త్యాగాల ఫలితమే నేడు భారత స్వాతంత్ర్య దినోత్సవం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఆంజనేయులు, రామాంజనేయులు రెడ్డి, నజీర్ అహమ్మద్, నాయబ్ రసూల్, నిత్య, సుదర్శన్, కిరణ్ కుమార్, చంద్ర శేఖర్, రమణమ్మ, శైలజ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుందాం

**ఎమ్మెల్సీ భూమి రెడ్డి రామగోపాల్ రెడ్డి**

**ప్రజాభూమి, పులివెందుల**



స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించు కుందామని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక అహోబిలాపురం పాఠశాలలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగరవేసి జాతీయ వందనం ఆలపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఎంతోమంది ప్రాణాల త్యాగ ఫలితమే మనకు భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు. సమర యోధుల జీవిత గాథలను భారతీయులంతా ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలి అని, ముఖ్యంగా విద్యార్థుల చేతిలోనే దేశ భవిష్యత్తు ఉందన్నారు. అనంతరం సంఘ సేవకుడు జనార్దన్ రెడ్డి తల్లి గాని తండ్రి గాని లేని విద్యార్థినిలకు అందించిన రెండు వేల రూపాయలను ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించిన జనార్దన్ రెడ్డిని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల స్థలదాత దొరస్వామి నాయుడు కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

**బాధ్యత లేని పోలీసులపై కన్నెర చేసిన ఎమ్మెల్సీ**

స్వతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో జాతీయ గీతం ఆలపిస్తుండగా ఎన్నికల బందోబస్తుకు వచ్చిన పోలీసులు సెల్ ఫోన్ లో చిత్రాలను చూస్తూ, బాధ్యతారహితంగా ప్రవర్తిస్తుం డడంతో ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి వారిపై కన్నెర చేశారు. జాతీయ గీతం ఆలపించేటప్పుడు లేచి నిలబడాలి అని జ్ఞానం లేకుండా పోయిందా అని హెచ్చరించారు. దేశభక్తి పాటించకుండా అవమానంగా ప్రవర్తిస్తున్నారని, మీలాంటి వ్యక్తులు పోలీస్ వ్యవస్థలో ఉండకుండా ఎస్పీకి ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు.

# జాతీయ పతాకాన్ని ఎగురవేసిన తులసి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



79వ భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి వేంపల్లి లో కాంగ్రెస్ కార్యాలయంలో మరియు శ్లోకా హైస్కూలులో, లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో, నారాయణ విద్యా సంస్థలో జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ ప్రాచీన భారతదేశం ప్రపంచ దేశాలలో సమున్నత స్థానంలో ఉండేదన్నారు. అనైక్యత అనే ఒక్క కారణం చేత స్వాతంత్ర్యాన్ని కోల్పోయి కొన్ని శతాబ్దాల పాటు పరాయి పాలనలో దాస్య జీవితాన్ని గడిపి మన అస్థిత్వాన్ని పోగొట్టుకున్నామన్నారు. మహాత్మా గాంధీ లాంటి ఎందరో మహనీయుల పోరాటాలు, త్యాగాల ఫలితంగా 1947 ఆగష్టు 15వ తేదీన స్వాతంత్ర్యం పొందామని, స్వాతంత్ర్యం వచ్చే నాటికి దుర్భర జీవితాన్ని గడిపేవారం అని మన నాయకుల దార్శనికత కారణంగా ఈ 78 సంవత్సరాలలో అద్భుత ప్రగతి సాధించాం, ఇంకా సాధించవలసింది ఎంతో ఉంది, అది జరగాలంటే మనలో ఐక్యత, దేశ భక్తి, జాతీయతా భావం ఉండాలని తులసి రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుబ్రమణ్యం, వేంపల్లి మండల శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ, వేముల మండల శాఖ అధ్యక్షుడు వెంకటేష్, ఉత్తన్న, బద్రి, హన్సిక రెడ్డి, రవి, వినయ్, రమణ, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- ప్రిన్సిపాల్ ఎస్. నాగేంద్ర**

**ప్రజాభూమి, వేంపల్లె**




స్థానిక వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. నాగేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నాగేంద్ర మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగాల ఫలితమే ఈ స్వేచ్ఛ, ఈ స్వేచ్ఛను మనము అనుభవిస్తూ సౌఖ్యంగా - సంతోషంగా భారతదేశంలో జీవించగలుగుతున్నామని అలాంటి మహనీయుల బాటలో మనమందరము నడిచి దేశ ఔన్నత్యం కోసం పాటుపడాలని తెలిపారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ మన దేశ స్వాతంత్రం కోసం అసువులు బాసిన మహానుభావులు ఎందరో పంచిన ప్రేమను మనము కూడా మన తోటి వారికి పంచి వారి అభ్యున్నతిలో మనము కూడా పాలు భాగస్తులం అవుతూ దేశ సౌభ్రాతృత్వం కోసం సాగాలని తెలియజేశారు. అలాగే కంప్యూటర్ అధ్యాపకులు షఫీవుద్దీన్ మాట్లాడుతూ స్వాతంత్రాన్ని టెక్నాలజీ తో అనర్థాలకు తావు ఇవ్వకుండా మన బాధ్యతలు గుర్తెరిగి అభివృద్ధి కొరకు టెక్నాలజీని ఉపయోగించాలని తెలియజేశారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా విభిన్న రకాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వినోద్, నాన్ టీచింగ్ స్టాఫ్ మహేష్, రమేష్, ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్ర మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశ సమగ్ర అభివృద్ధికి పాటుపడదాం

**- కరస్పాండెంట్ బిఎస్. రమణారెడ్డి**

**ప్రజాభూమి, వేంపల్లె**



ఎందరో వీరుల త్యాగ ఫలితంగా మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని దాన్ని కాపాడుకుంటూ వారి ఆశయాలకు అనుగుణంగా దేశ సమగ్ర అభివృద్ధికి మనమందరం సమిష్టిగా పాటుపడదామని ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బిఎస్. రమణారెడ్డి అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని అందుకనుగుణంగా శ్రమించి దేశానికి ఉపయోగపడే గొప్ప పౌరులుగా తయారు కావాలని ఆయన ఉద్బోధించారు. స్వాతంత్ర సమరయోధులు కలలుగన్న భారతాన్ని నిర్మించేందుకు సత్యం, క్రమశిక్షణ, శ్రమ అనే మూడు ఆయుధాలతో ముందుకు సాగాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. దేశ నాయకుల వేషధారణలో చిన్నారులు తమ దేశ భక్తిని చాటారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# స్త్రీ శక్తి పథకంతో మహిళలకు పండుగ దినోత్సవం

**ఏదైనా గుర్తింపు కార్డు తెచ్చుకోండి.. ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణించండి**

**స్త్రీ శక్తి ఉచిత బస్సులు ప్రారంభించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి**

**ప్రజాభూమి, పులివెందుల అర్బన్**




కూటమి ప్రభుత్వం మహిళా సాధికారత లక్ష్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిచింది అని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అన్నారు.శుక్రవారంపులివెందుల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో స్త్రీ శక్తి పథకం కింద మహిళల కు ఉచిత బస్సు ప్రయాణాన్ని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభు త్వం మహిళా సంక్షేమం కోసం మరో కీలకమైన అడుగు వేసిందన్నారు.తమది మహిళా పక్షపాత ప్రభుత్వమని,అందుకే ఉచిత ప్రయాణంతో పాటు, ఏడాదికి 3 వంట గ్యాస్ లను ఉచితంగా కల్పిస్తు న్నట్లు తెలిపారు. ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అందిస్తామని ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు చెప్పడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం జరిగిందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం తో మహిళలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ వస్తున్నారన్నారు. బస్సులలో ప్రయాణించేటప్పుడు ఏదైనా సరే గుర్తింపు కార్డు తెచ్చుకొని ఉచితంగా ఆర్టీసీ బస్సు లలో ప్రయాణించాలన్నారు. పులివెందుల డిపోకు సంబంధించి 97 బస్సులు సర్వీసులు ఉండగా, 77 బస్సులలో ఉచితంగా ప్రయాణించవచ్చన్నారు. రు సూపర్ లగ్జరీ, అల్ట్రా డీలక్స్, సర్వీసులు మినహా మిగతా ఎక్స్ప్రెస్ బస్సు లతోపాటు అన్ని బస్సుల్లో ప్రయాణించవచ్చన్నారు. ఈ సందర్భంగా ఉచిత బస్సు బస్సు ప్రయాణాన్ని అమలు చేసిన సీఎం, డిప్యూటీ సీఎం కు మహిళా ప్రయాణికుల తరుపు న ఎమ్మెల్సీ కృతజ్ఞతలుతెలియజేశారు.ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల రాఘవ రెడ్డి , డిపో మేనేజర్ రామకృష్ణ , డిపో సూపర్డెంట్ కుల్లాయప్ప , గోపాల్ రెడ్డి , రమణా రెడ్డి, బొజ్జా మైసూరా రెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, తాళ్లపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ నాయుడు, ముచ్చుమర్రి మహేష్, వెన్నపూస విష్ణువర్ధన్ రెడ్డి, గంగయ్య, తదితర నాయకులు, కార్యకర్తలు, ఆర్టీసీ యూనియన్ నాయకులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నుంచి ప్రశంసా పత్రం అందుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి కుమార్తె అశ్రిత

**ప్రజాభూమి, అనంతపురము**



అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కుమార్తె దగ్గుపాటి అశ్రిత ప్రభుత్వం నుంచి ప్రశంసా పత్రం అందుకున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ4 కార్యక్రమంలో భాగంగా దగ్గుపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25కుటుంబాలను దత్తతు తీసుకునేందుకు ముందుకొచ్చారు. ఇప్పటికే 25కుటుంబాలను కూడా ఎంపిక చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో అందరికంటే ముందుగా ఈ కార్యక్రమంపై స్పందించడమే కాకుండా 25కుటుంబాలను దత్తతు తీసుకునేందుకు ముందుకురావడాన్ని ప్రభుత్వం గుర్తించింది. శుక్రవారం పోలీస్ పరేడ్ మైదానంలో జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆమెను ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ వేడుకల్లో మంత్రి పయ్యావుల కేశవ్, జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ చేతులో మీదుగా దగ్గుపాటి అశ్రితకు ప్రశంసా పత్రం అందజేశారు. మంత్రి పయ్యావుల కేశవ్ అశ్రితను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం జిల్లా ఎస్పీ జగదీష్ ఐపీఎస్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణ శ్రీ, టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్ పూల నాగరాజు, నియోజకవర్గ టిడిపి నాయకులు ఆమెను అభినందించారు. అంతకముందు మున్సిపల్ కార్యాలయంలో జరిగిన స్వాతంత్రదినోత్సవ వేడుకల సందర్భంగా దగ్గుపాటి అశ్రితకు సన్మానం చేశారు. నగరంలో పీ4 కార్యక్రమంపై మొట్టమొదటగా స్పందించినందుకు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కమిషనర్ బాలా స్వామి ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు ఆమెను ఘనంగా సన్మానించారు. దగ్గుపాటి అశ్రిత ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. చిన్న వయసులోనే గొప్ప నిర్ణయం తీసుకున్నారని ప్రసంశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్ఫూర్తిగానే తాను 25కుటుంబాలను దత్తతు తీసుకునేందుకు ముందుకు వచ్చానని దగ్గుపాటి ఆశ్రిత అన్నారు. పీ4 కార్యక్రమం మంచి ఫలితాలు ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తన తండ్రి దగ్గుపాటి ప్రోత్సాహం వలనే ముందుకెళ్తున్నానని.. ఆయన సహకారం వలనే ఇదంతా సాధ్యమవుతోందని దగ్గుపాటి అశ్రిత తెలిపారు.

# దేశ అభివృద్ధికి పునరంకితం కావాలి

**మున్సిపల్ ఛైర్పర్సన్ కాచెర్ల లక్ష్మి,మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్**

**ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి**



దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని మున్సిపల్ ఛైర్పర్సన్ కాచర్ల లక్ష్మి,మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.తొలుత గాంధీజీ చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఛైర్పర్సన్ లక్ష్మి జాతీయ జెండాను ఎగురవేశారు. తదుపరి వారు మాట్లాడుతూ,ప్రజా సమస్యలను పరిష్కరించుటలో ఉద్యోగులు విశేష కృషి చేసినప్పుడే మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. అదేవిధంగా పట్టణ అభివృద్ధి బాటలో గానీ,ఆరోగ్య పరిశుభ్రతలో గాని, వివిధ సమస్యల పరిష్కారానికి ప్రజలు కూడా భాగస్వామి అయినప్పుడే పట్టణ పరిశుభ్రత జరుగుతుందని తెలిపారు. అనంతరం మున్సిపాలిటీలో, సచివాలయాలలో ప్రతిభ ఘనపరిచిన 50 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను పంపిణీ చేసి వారిని ప్రత్యేకంగా అభినందించారు.

## శ్రీ శక్తి పథకం ను ప్రారంభించిన ఎంపీ పార్థసారథి, పరిటాల శ్రీరామ్

ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి



తెలుగుదేశం పార్టీ అంటేనే మహిళా పక్షపాతి అని, ఆస్తిలో సమాన హక్కు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణమును,శ్రీ శక్తి పథకమును ఎంపీ పార్థసారథి, ధర్మారం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ప్రారంభించారు. మహిళలతో బస్సులో ప్రయాణించారు. అనంతరం ఇరువురు మాట్లాడుతూ, మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం కల్పించే శ్రీ శక్తి పథకం పండుగ వాతావరణంలో మహిళలకు వరంలాగా మారిందని తెలిపారు.ఆర్టీసీ బస్టాండ్ ఆవరణములో ఈ పథకాన్ని ప్రారంభించారు. మహిళలు ప్రయాణించే బస్సులు జెండా ఊపి ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను అందించడంతో పాటు నేడు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణమును ఏర్పాటు చేయడం వరంలాగా మారిందని తెలిపారు. మహిళలు ఇప్పుడు రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించవచ్చునని తెలిపారు.ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఉచిత విద్యుత్ తో పాటు, మగ్గం నేసే ప్రతి చేనేతకు 25వేల రూపాయల ఆర్థిక సహాయం త్వరలో అందుతుందని తెలిపారు.రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నా కూడా ముఖ్యమంత్రి అన్ని పథకాలు అమలు చేయడం గర్వించదగ్గ విషయమని వారు తెలిపారు.అన్ని పథకాలు అమలు చేస్తున్న వైసీపీ నాయకులు బురద జల్లడం మానుకోవాలని హితో పలికారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఓవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమ పథకాలని అమలు చేస్తున్నారని వారు ప్రజలకు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దేశాన్ని సుస్థిర అభివృద్ధి దిశగా నడిపించాలి

నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



దేశాన్ని సుస్థిర అభివృద్ధి సగా నడిపించుకోవాలని ఎన్డీఏ మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.తదుపరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం హరీష్ బాబు మాట్లాడుతూ, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వము లో దేశ అభివృద్ధి కొనసాగుతుందని వారు తెలిపారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, సామాజిక,సంక్షేమ పథకాల ద్వారా సాధారణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని తెలిపారు.రక్షణ రంగంలో ప్రపంచంలోనే భారతదేశం ఎంతో మెరుగుపడిందని తెలిపారు.ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రజల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకుని అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు.రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమం అనే ప్రయోజనాల వైపు ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు.ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ కృషికి,రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. అనంతరం గుడ్డి బావి వీధిలో మున్సిపల్ హైస్కూల్లో వారు జెండా ఆవిష్కరించి ,విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేసు,పట్టణ అధ్యక్షులు చంద్రశేఖ,రూరల్ అధ్యక్షులు చంద్రశేఖర్, బత్తలపల్లి మండల అధ్యక్షులు భాస్కర్ తో పాటు నబి రసూల్,జమీర్, అంబటి సతీష్, బిల్లే శ్రీనివాసులు, పోతుకుంట రాజు, చిన్న లింగమయ్య, గంగాధర్,మహిళా నాయకురాలు రాధమ్మ, నాగరత్నమ్మ, భాను తదితరులు పాల్గొన్నారు.

## వాసవి స్కూల్ నందు స్వాంత్రత్య దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి మార్కాపురం



పట్టణంలో, వాసవి విధ్యానికేతనే నందు, స్వాంత్రిత్వ దినోధ్సవ వేడుకలు సుబరాలు అయిరాన్ని అంటాయి. ఈ కార్యక్రమంలో పెద్దలు, మారారపురం జనవే ఇంచార్జి శ్రీ ఇమ్మడి . కాశినాదే ప్రధానోపాధ్యయులు కె.లింగయ్య ఏవో.రంజిత , మరియు ఉపధ్యాయ బృందం, చిన్నారులు, తల్లితండ్రులు పాల్గోన్నారు. ఈ కాల్య క్రమంలో ముందుగ అమ్మడి కాశీనాడే గారి చేతుల మీటూ జాతీయ కెండాను. ఏగురవేశారు, అలంగా ఈ కార్యక్రమంను ఉద్దేశించి కాశీనార్ మాట్లాడు. స్వాతంత్ర్యం రావాడానికి ఎంతోమంది వీరులు (ప్రాకణం త్యాగం చేసారు అని చెల్చారు. –కె. రంగయ్య కూడా దేశం, మరియు చిన్నాలను ఉద్దేశించి ఎంత మంది వీరులు, వీరనారిమణులు ఫిరోచిత పోరాటం చేసి ప్రాణాలను అర్పించారు. . వారిని 'శ్మరించుకోవార్సిని రాజు అని కాని యాణరు. అలగా చిన్నారులు కాశాసంస్కృతిక రంగంలో పాల్గోని వీరుల ఏకపాత్రాభినయ పాత్రిలో –అలరించారు, మరియు జైన భక్తి గేయాలు చిన్నారులు ద్వావ్యలలో మరియు పాటలతో అలరించారు, "దాదాపు 200 మంది అభ్యర్థు పైగ పూసంస్పృతిక రంగాలల్లో పాల్గోవడం జరిగింది".. ఈ కార్యక్రమం జయప్రదం చేసినందుకు, అందరికీ శుభాకాంక్షలు అభినందనలు, కృతజ్ఞతలు తెలియచేసారు.

## ఎందరోత్యాగమూర్తుల.కష్ట ఫలితమే నేటి స్వేచ్ఛ జీవితం

ప్రజాభూమి మార్కాపురం



పట్టణంలోనీ జవహర్ నగర్ లోని మున్సిపల్ హై స్కూల్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా 33 వ వార్డు కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్ మాట్లాడుతూ ఎందరో త్యాగధనులు దేశం కోసం పోరాడి అశువులు బాపారు. అటువంటివారిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులంతా దేశభక్తిని పెంపొందించుకోవాలని, దేశం పట్ల ప్రజల పట్ల గౌరవంతో మెలగాలని, నేటి విద్యార్థులే రేపటి పౌరులని దేశానికి కావలసిన యువ రక్తం మీలోనే ఉందని దేశ అభివృద్ధి కోసం స్వాతంత్ర సమరయోధుల లాంటి వీర సైనికుల మీరు తయారు కావాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయుల ఉద్దేశించి విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించే విధంగా ఉండాలని అన్నారు.



79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ నుండి ఉత్తమ అవార్డు ను స్వీకరించిన మార్కాపురం సీఐ పందరబోయిన సుబ్బారావు.

# "స్వర్ణ అనంతపురము" సాధనే లక్ష్యం

జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు అంకితభావంతో కృషి చేస్తాం – రాష్ట్ర ఆర్థిక , ప్రణాళిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి

పారదర్శకమైన పరిపాలనను సాగించడంలో జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాను "స్వర్ణ అనంతపురము"గా అగ్రస్థానంలో నిలిపేందుకు అంకితభావంతో కృషి చేద్దామని రాష్ట్ర ఆర్థిక , ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పిలుపునిచ్చారు. అనంతపురం నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో శుక్రవారం ఉదయం 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా మంత్రి పయ్యావుల కేశవ్ జాతీయ పతాకావిష్కరణ చేసి జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం మంత్రి స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో మాట్లాడుతూ, అనేక మంది స్వాతంత్ర్య సమరయోధుల పోరాట ఫలం, అమర వీరులు చేసిన ఎనలేని త్యాగాల ఫలితంగా మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. మన అనంతపురము జిల్లా నుండి పప్పూరు రామాచార్యులు, కైప సుబ్రమణ్య శర్మ, గుత్తి కేశవ పిళ్ళై, ఐదుకల్లు సదాశివన్, గుత్తి రామకృష్ణ, పెద్దగొంది కొండప్ప శ్రేష్టి, జీవరత్నమ్మ, ఆదిశేషయ్య, హంపన్న వంటి ఎందరో మహనీయులు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారని గుర్తు చేశారు. అలాంటి త్యాగమూర్తులకు ఈ సందర్భంగా నమస్సుమాంజలి ఘటిస్తున్నానన్నారు. మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కులం, మతం, పార్టీలకతీతంగా, రాగ ద్వేషాలు లేకుండా, ప్రజల అభివృద్ధే ధ్యేయంగా, విజన్ 2047తో స్వర్ణ అనంతపురము లక్ష్యంగా అర్హులైన ప్రతి కుటుంబానికి సూపర్ 6 పథకాలతో పాటు మరెన్నో సంక్షేమ ఫలాలను అందిస్తూ.. అభివృద్ధి కార్యక్రమాలు వాయువేగంతో చేపడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. గత 2024 ఎన్నికల్లో మన రాష్ట్రంలో ఎన్డీఏ కూటమికి చారిత్రక విజయం అందించి మహోన్నతమైన బాధ్యతలు అప్పగించిన విధంగా అభివృద్ధిలో మనమందరం గౌరవ ముఖ్యమంత్రికి అండగా నిలవాలని సవినయంగా కోరుకుంటున్నానన్నారు. 2047 నాటికి ప్రపంచంలోనే మనం నంబర్ వన్ గా ఉండేలా కార్యాచరణ అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. అలాగే , హంద్రీనీవా సుజల ప్రవంతి (హెచ్ ఎన్ ఎస్ ఎస్) ప్రాజెక్టు నీటితో భైరవానితిప్ప ప్రాజెక్ట్ (బి టి పి), అప్పర్ పెన్నార్, పేరూరు ప్రాజెక్టులకు, ఇతర చెరువులు నింపేందుకు సంబంధించిన పనులు పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నాం. రెండవ దశలో జీడిపల్లి నుంచి శ్రీ సత్యసాయి జిల్లా సరిహద్దు వరకు కాలువ లైనింగ్ పనులను ఇప్పటివరకు 80 శాతం పూర్తి చేశాం. మిగిలిన పనులు త్వరలో పూర్తి చేస్తాం అని తెలిపారు. "తుంగభద్ర ఎగువ కాలువకు ఈ ఏడాది 18.396 టీఎంసీల నీటిని కేటాయించడం జరిగింది. హెచ్.ఎల్.సి కాలువకు సంబంధించి 33 కోట్ల 89 లక్షల రూపాయలతో 11 అత్యవసర పనులను చేపట్టాం. పనులు పురోగతిలో ఉన్నాయని" పేర్కొన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన "ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం" అమలు కోసం "స్త్రీశక్తి పథకం"ను ఈ రోజు (ఆగస్టు 15) నుంచి ప్రారంభిస్తున్నామన్నారు. ఈ నెల 15వ తేదీ నుంచి మనమిత్ర – వాట్సాప్ గవర్నెన్స్ (9552300009) ద్వారా ఇప్పటికే అందిస్తున్న సేవలతో పాటు మొత్తం 700 రకాల ప్రభుత్వ సేవలను ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా పౌరులు వాట్సాప్ ద్వారానే సేవలు పొందవచ్చని మంత్రి వెల్లడించారు. 100 శాతం బిందు సేద్యం వాడుతున్న జిల్లాగా మార్చే దిశగా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నామని మంత్రి కేశవ్ అన్నారు. జిల్లాలో పరిశ్రమలు, రైల్వే ప్రాజెక్టులు, జాతీయ రహదారులు, తదితర ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణను వేగవంతంగా



చేపడుతున్నామన్నారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో అహర్నిశలు కృషి చేస్తున్న పోలీసు యంత్రాంగానికి కృతజ్ఞతలుఅన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ శుభదినాన జిల్లా అభివృద్ధికి శాయశక్తులా కృషిచేస్తున్న పార్లమెంటు సభ్యులు, ప్రభుత్వ విప్, గౌరవ శాసన మండలి సభ్యులు, గౌరవ శాసన సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులకు నా హృదయ పూర్వక ధన్యవాదాలన్నారు. జిల్లా కలెక్టరు, జిల్లా ఎస్పీ, న్యాయకోవిదులు, ప్రభుత్వ అధికారులు, రాజకీయ ప్రతినిధులు, స్వచ్ఛంద సేవాసంస్థలు, బ్యాంకర్లు, మీడియా ప్రతినిధులు, జిల్లా ప్రజలందరికీ నా అభినందనలు అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలను ప్రజలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి పథంలో అనంత జిల్లాను అగ్రస్థానంలో నిలబెట్టడానికి కృషి చేయాలని, మీ అందరికీ విజ్ఞప్తి చేస్తూ..అందరికీ మరోసారి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయా శాఖల ఆధ్వర్యంలో శకటాల ప్రదర్శన నిర్వహించారు. తదనంతరం విద్యార్థిని విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆ తర్వాత విశిష్ట సేవలకు ప్రశంసా పత్రాలను మంత్రి అందజేశారు. అనంతరం స్టాల్స్ ని సందర్శించారు. చివరిగా జాతీయ గీతాలాపనతో కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం, హిందూపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, పార్థసారథి, ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లా ఎస్పీ పి.జగదీష్, ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, బండారు శ్రావణి శ్రీ, నగరపాలక సంస్థ మేయర్ వసీం, జిల్లా జడ్జి భీమారావు, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, ఎఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి, డిఎఫ్ఓ విగ్నేష్ అప్పావు, డిఆర్ఓ ఏ.మలోల, రాజకీయ ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మార్కాపురం పట్టణ ఏ ఎస్ఐ 1736 మునాఫ్, హెడ్ కానిస్టేబుల్ 1597 డి. నాగరాజులకు ఉత్కృష్ట సేవా పతకాలు ప్రదానం చేశారు. ఈ పతకాలను పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు ఎస్ఐ సైదుబాబు చేతుల మీదుగా అందజేశారు.



## ఎందరో త్యాగమూర్తుల ఫలితమే నేటి స్వేచ్ఛ జీవితం

స్ఫూర్తి వెల్ఫేర్ పాఠశాలలో స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న గోల్డ్ స్టార్ గంగిశెట్టి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం వాసవి విజన్ క్లబ్ వారి ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీ మానసిక వికలాంగుల పాఠశాల నందు విజన్ క్లబ్ ఆధ్వర్యంలో జెండాను ఎదిర వేసి అనంతరం పిల్లలకు అల్పాహారము మరియు పిల్లలకు పండ్లు మిఠాయిలు పంచడం జరిగింది కార్యక్రమములకు జిల్లా గవర్నర్ వాసవిన్ గోల్డెన్ స్టార్ కే.సి జి ఎఫ్ గంగిశెట్టి కిరణ్ కుమార్ క్లబ్ ప్రెసిడెంట్: లింగం పూర్ణచంద్రరావు, సెక్రటరి: మోటపోతుల కిషోర్, ట్రెజరర్: దారా సుబ్బారావు,రీజియన్ చైర్ పర్సన్: నారాయణం వెంకటేశ్వర్లు, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్: పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు: వెలుగూరి వెంకటేశ్వర్లు, మాజీ సెక్రటరి: పెసల సుబ్రమణ్యం, వాసవియన్ బైసాని నాగేశ్వరరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొనడము జరిగినది.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న.ఇమ్మడి కాశీనాథ్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం జనసేన పార్టీ నియోజకవర్గ కార్యాలయం నందు 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ గఈ కార్యక్రమంలో పసుపులేటి ప్రసాదు విజయ్ రావు నరసింహారావు. సిరిగిరి శీను మార్కెట్ యార్డ్ శీను మిరియాల వాసుప్రియ రాజ్యలక్ష్మి కృష్ణవేణి పలువురు మహిళలు

జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి, అనకాపల్లి




పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జెండా వందనం కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ బత్తుల తాతయ్యబాబు మాజీ శాసనమండలి సభ్యులు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ బుద్ధ నాగ జగదీశ్వరరావు పాల్గొని జాతీయ జెండాను ఎగరవేసి సెల్యూట్ చేశారు. ఈ సందర్భంగా తాతయ్య బాబు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం రావడానికి ఎంతోమంది నాయకులు కృషి చేసి జననష్టం జరిగి బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నుండి దేశానికి స్వాతంత్రం వచ్చిందని నేటి యువతీ యువకులు సమాజానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదరిక నిర్మూలనకు పి ఫోర్ విధానాన్ని తీసుకువచ్చారని పేదలను దత్తత తీసుకొని వారి అభివృద్ధికి కృషి చేయాలని తాతయ్య బాబు అన్నారు. నాగ జగదీష్ మాట్లాడుతూ 1995లో నారా చంద్రబాబు నాయుడు మొదటిసారిగా ముఖ్యమంత్రి అయిన తర్వాత దేశంలో సంస్కరణ రావడంతో గ్లోబలేషన్, మోడ్రనేషన్ దానికి అనుగుణంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఇంజనీరింగ్ కాలేజీలు ఐటీ రంగాన్ని తీసుకువచ్చి యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు తో పాటు ప్రపంచవ్యాప్తంగా తెలుగువారిని ఐటీ రంగంలో ఆయా దేశాల్లో ప్రముఖ పాత్ర వహించడానికి కారణమైన వ్యక్తి చంద్రబాబు నాయుడని, నాల్గవసారి ముఖ్యమంత్రి అయిన తర్వాత కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని జిల్లాల్లో అభివృద్ధి కార్యక్రమాలు పరిశ్రమలు సాగునీరు ప్రాజెక్టులు ఐటీ సంబంధించి పది లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారని, అలాగే రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా ముందుకు వెళుతుందని, తెలుగుదేశం జనసేన బిజెపి ఐక్యమత్యంతో అన్ని సామాజిక వర్గాలను కలుపుకొని ముందుకు వెళ్తున్నారని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కోట్ని రామకృష్ణ బోడి వెంకటరావు శంకర్ల పద్మలత గుడాల సత్యనారాయణ దాడి అప్పారావు పొలిమేర నాయుడుమల్ల గణేష్ మల్ల శివన్నారాయణపిళ్ళా తారకేసు దూలం ప్రసాదు బర్నికాన శ్రీనివాసరావు కొమ్మోజు రామకృష్ణ పోతున గంగాధర్ విల్లూరి అప్పలనాయుడు పెంటకోట వాసు కైచర్ల లోకేష్ బీశెట్టి అప్పారావు కోరుబిల్లి మహాలక్ష్మి నాయుడ పిన్నింటి కనకారావు బుద్ధ కాశీ గుర్రాల వాసు సూరిశెట్టి శ్రీనివాసరావు కొణతాల సత్యనారాయణ సూరిశెట్టి బల్లమ్మ కాంద్రేగుల వెంకట సూరి రేబాక లోవరాజు కాంద్రేగుల జగదీష్ బుద్ధ విశ్వనాథం బొడ్డేడ మణికంఠ బొడ్డేడ అయ్యప్ప దాడి వేణు చదరం శివ అప్పారావు పెంటకోట వరప్రసాద్ విల్లూరి రమణబాబు కొణతాల గణేష్ పెంటకోట శివరామ పైలా గోపి వేదుల సూర్యప్రభ బొడ్డేడ నూకరాజు కోటేశ్వరరావు పెంటకోట ఆనంద్ కాంద్రేగుల ముకుంద కోరుకొండ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## జీవితాలను త్యాగంచేసిన త్యాగధనులకు శిరస్సువంచి నమస్కరించాలి

కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన మహనీయులందరికీ శిర స్సు వంచి నమస్క రించా లని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. శు క్రవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి డిఆర్ఓ కే మాధవి లు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడు కలను పురస్కరించుకొని జాతీయ పతాకాన్ని ఎగు రవేసి గౌరవ వందనాన్ని స్వీకరించారు తొలుత కలెక్టరేట్ ప్రాంగణంలోని మహాత్మా గాంధీ అంబేద్కర్ కాంక్ష విగ్రహాలకు పూలమాలల లంకరించి శ్రద్ధాంజలి ఘటిం చారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వేడుక మనకు కేవలం ఒక జాతీ య సెలవు దినం కాదనీ, మన గతాన్ని గుర్తు చేసు కుంటూ, వర్తమానాన్ని అంచనా వేసు కుంటూ, భవిష్యత్తు కోసం ప్రణా ళిక లు రూపొందించుకునే ఒక గొప్ప అవకాశం అని అన్నారు.ఎన్నో సవాళ్లను ఎదుర్కొని మనం ఎన్నో విజయాలు సాధిం చామన్నారు వ్యవసాయం, విజ్ఞాన శాస్త్రం, సాంకేతికత, అంతరిక్ష పరిశోధన, వైద్యం వంటి రంగాలలో భారత దేశం ప్రపంచంలోనే ఒక శక్తివంతమైన దేశంగా ఎదిగిందన్నారు. డిజి టల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, స్వచ్ఛ భారత్ వంటి పథకాల ద్వారా దేశం మరింత ముందుకు సాగు తోందన్నారు. అయితే, ఇంకా ఎన్నో సవాళ్లు మన ముందు ఉన్నాయనీ. పేదరికం, నిరుద్యోగం, లింగ వివక్ష, పర్యావరణ సమస్య లు వంటి వాటిని మనం సమష్టిగా ఎదుర్కొనాల్సి ఉందన్నారు. కేవలం ప్రభుత్వం మాత్రమే కాకుండా, ప్రతి ఒక్క పౌరుడు ఈ సవాళ్లను అధిగమించడానికి తన వంతు కృషి చేయాలని సూచించారు.మన చుట్టూ ఉన్న ప్రజలకు సహాయం చేయ డం ద్వారా మానవత్వాన్ని చాటు కోవాలన్నారు భారత దేశం వివిధ సంస్కృతులు, భాషలు, మతాల కలయి కని ఈ వైవిధ్యమే మన బలమని. ఐక్యతతో మనం ఏదైనా సాధించగలమని. ఈ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, దేశ సమగ్ర తను, అభివృద్ధిని కాపాడ టానికి పునరంకెదమవు దామన్నారు. ఈ కార్యక్రమంలో వికాస జిల్లా మేనేజర్ జి రమేష్, ఏవో కాశీ విశ్వేశ్వ రరావు సమగ్ర శిక్ష మొబి లైజేషన్ అధికారి సుబ్రహ్మ ణ్యం రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh.and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR.RNI NO:APTEL/2023/90641, Cell :9110780469/ 9502116677